# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, మార్చి 2, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- II నంబరు -- 6

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 11

## WEDNESDAY, THE 2nd MARCH, 2005

**12 L.A. III S. VOL-- II No. - 6**

**11 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

## ( మూడవ సమావేశపు ః పన్నెండవ రోజు )

## బుధవారము, మార్చి 2, 2005

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**2-3-2005**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

6. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XXX | (30) | – | సహకారం |
| అభ్యర్థన నెం. XXVII | (27) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. XXVIII | (28) | – | పశుసంవర్ధక మరియు మత్స్య పరిశ్రమ |
| అభ్యర్థన నెం. XXXVIII | (38) | – | పౌరసరఫరాల నిర్వహణ |

(ప్రతిపాదించబడినవి)

7. వివరణః

వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి కనీస మద్దతు ధర, అమలుపై వ్యవసాయ శాఖ మంత్రిగారి వివరణ

8. వివరణః

కర్నూలు జిల్లా, ఆత్మకూరు మండలం, వేంపేట గ్రామంలో జరిగిన సంఘటనపై హోంశాఖ మంత్రిగారి వివరణ

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

One given notice of by Sri T. Devender Goud garu and others regarding severe drought condition and the consequent shortage of drinking water and fodder resulting in migration is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding payment of meagre wages and lack of security of service for the Anganwadi workers is also dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy garu and others regarding lack of security of service and payment of meagre wages to Anganwadi workers is also dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding suicide of 240 Handloom Weavers due to indifferent attitude of the Government is dis-allowed.

And the last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding allotment of house sites to the journalists and to extend Indira Gruha Kalpa scheme to Metpalli Municipality is dis-allowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సార్, సార్ ఒక మాట, మహిళా ప్రాంగణాలలో పనిచేస్తున్న వారికి భద్రత లేకుండా ఉంది. అంగన్‌వాడీ టీచర్లో ఎక్కువ మంది బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలే ఉన్నారు....

(తెలుగుదేశం, ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ : అంగన్‌వాడీ టీచర్స్ మీద మీరు 304 నోటీసు ఇవ్వండి, We will take it up under 304. As regards Drinking Water and Drought conditions అది బిఎసిలో నిర్ణయమయింది.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : సార్, కరవు పైన రేపటికి పోస్ట్ చేయండి.

Mr.Speaker : We will take up after MSP. అది అయిన తరువాత I will work out.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ అంగన్‌వాడీ టీచర్ల భద్రత విషయము.....

శ్రీ పి. కేశవ్ : సార్, రేపటికి వచ్చేటట్లు చూడండి.

MR. SPEAKER: It is already decided in the BAC.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) : సార్ మీరు ఇచ్చే హామీలను రోశయ్యగారు తమ నోటీసులో ఉంచుకుంటే బాగుంటుది.

మిస్టర్ స్పీకర్ : 304 కింద నోటీసు ఇవ్వండి, I will take up. We have to take up Short Discussion on the subject of Minimum Support Price. Question Hour we have to close by 10.00 or 10.13.

శ్రీ పి. కేశవ్ : డ్రాట్ మీద రేపటికి పోస్టు చేస్తామనే మాట చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్ :కరవుపైన, చేతి వృత్తుల వారి గురించి చర్చించేందుకు బిఎసిలో నిర్ణయం తీసుకున్నాము.ఎం.ఎస్.పి. సబ్జెక్టు మీద చర్చ అయిన తరువాత, ఒక సూటబుల్ టైమ్, కన్వీనియంట్ టైమ్ చూసుకుని I will post it in a very short period. We will take up on priority.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పులిచింతల ప్రాజెక్టు కోసం భూసేకరణ

ప్రశ్న నెం. 91(2070)

Sri Devineni Uma Maheswara Rao (Nandigama), N. Amaranatha Reddy (Punganur) - Will the Minister for Major Irrigation be pleased to state:

a) the extent of land required for Pulichintala Project and the steps taken to acquire the same; and
b) the time by which the acquisition is proposed to be completed?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI P. LAKSHMAIAH):**

a) The total extent of land required for Pulichintala Project is 21,310.23 acres which includes Government land of 4093.095 Acres. Land acquisition proposals for 17,217.13 Acres of private land including temple land have been prepared for publication of DN&DD. An amount of Rs.70.19 lakhs was deposited with the Special Deputy Collector, Land Acquisition Unit, Vijaywada for processing of Land Acquisition proposals for acquisition of lands of emergency nature.
b) In one year ie., by end of 3/2006.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు కృష్ణా డెల్టా ప్రజల స్వప్నం. నాగార్జునసాగర్‌కు 115 కి.మీ. దిగువున, ప్రకాశం బ్యారేజ్‌కు 85 కి.మీ. ఎగువున నిర్మాణం చేపట్టపడుతున్నది. ఈ ప్రాజెక్టు భూమి పూజ జరిగిన తరువాత కూడా పర్యావరణానికి సంబంధించిన అనుమతి లేని కారణంగా భూసేకరణ కాని, ప్రాజెక్టు పనులు కాని జరగని మాట వాస్తవమేనా? హైకోర్టు ఏమని ఉత్తర్వులు ఇచ్చింది? భూసేకరణ ఎన్ని ఎకరాల్లో జరుగుతుంది. వాస్తవానికి అధ్యక్షా, కృష్ణా డెల్టా కాలువలను ఆధునీకరిస్తే 29 టిఎంసిల నీటిలో 9 టిఎంసిలు పులిచింతలకు, 20 టిఎంసిల నీరు భీమా ప్రాజెక్టుకు కేటాయించడం అవుతుందని ఆ రోజున ముఖ్యమంత్రిగారు క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు అవుతుంది? ఎందుకంటే, డ్యామ్ నిర్మాణాన్ని చేపట్టాలనుకున్న సైట్‌లో అంటే సర్వే నంబరు 51లో మిర్చి తోట వేసి ఉంది. అసలు ఈ ప్రాజెక్టు నిర్మాణం కొరకు ఎంత భూసేకరణ చేయదలచుకున్నారు? పర్యావరణ అనుమతి కోసం పబ్లిక్ హియరింగ్ నిర్వహించారు. నిర్వహించిన తరువాత మళ్లీ ఈరోజు కొత్తగా 2001 సెన్సెస్ ప్రకారం కండక్టు చేస్తామంటున్నారు. గత సంవత్సరం నవంబర్‌లో గుంటూరు, నల్గొండ జిల్లాల్లో జరిగింది. మళ్లీ ఇప్పుడు కండక్టు చేయడానికి కారణం, కేంద్ర ప్రభుత్వం చెప్పడం వల్లనా, లేకపోతే, రాష్ట్ర ప్రభుత్వమే చేయిస్తున్నదా? కేవలం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆలస్యం చేయడానికే తిరిగి మరోసారి పబ్లిక్ హియరింగ్ అంటున్నారా ...

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న వేయండి..

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : ఈ రోజు ప్రాజెక్టు స్థలాన్ని మార్చాలని కొంత మంది అంటున్నారు. దాని మీద ప్రభుత్వం యొక్క స్టాండ్ ఏమిటి?

శ్రీ ఎన్.అమరనాథరెడ్డి : అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు కింద ముంపుకు గురయ్యే ప్రాంతానికి చెందిన నిర్వాసితులు ఎంత మంది? పూర్తిగా మునిగిపోయే గ్రామాలు ఎన్ని? పాక్షికంగా మునిగిపోయే గ్రామాలు ఎన్ని? కేవలం భూములు మాత్రమే మునిగిపోయే గ్రామాలు ఎన్ని? బాధిత కుటుంబాలు ఎన్ని? బాధిత వ్యక్తులు ఎంత మంది? మునిగిపోయే భూముల విస్తీర్ణం ఎంత? వారికి నష్టపరిహారం చెల్లించే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఏమిటి? నిర్వాసితుల్లో ఆర్టిజాన్స్ ఎంత మంది ఉన్నారు? వారికి ఏ సహాయం అందించబోతున్నారు? ప్రాజెక్టు కట్టదలచిన భూమిలో సున్నపురాయి బట్టీలు, గనులు ఏమైనా ఉన్నాయా? వాటి లీజు ఎప్పటిలోగా ముగుస్తుంది? ప్రాజెక్టు స్థలాన్ని మార్చే అవకాశం ఏదైనా ఉందా? ఇప్పటికే బెజవాడ నుండి ల్యాండ్ మాఫియా వాళ్లు వచ్చి భూములను కొనుగోలు చేస్తున్నారు. వీటికి మంత్రిగారు ఏమి సమాధానం చెపుతారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్ లేక దాని అవసరం గురించి అడిగారు. అదే విధంగా గౌ.సభ్యులు ఆర్ అండ్ ఆర్ గురించి, ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ యొక్క అసెస్‌మెంట్ గురించి పబ్లిక్ హియరింగ్ గురించి అడిగారు. 1996లో ఏదయితే ఆర్ అండ్ ఆర్ తీసుకున్నారో, దాని తరువాత 15-10-2004న భూమి పూజ చేసిన తరువాత ఈ కార్యక్రమాలు చేపట్టడం మొదలయింది. 10-11-2004న నల్గొండ, గుంటూరు జిల్లాలోని బెల్లంకొండ మండలంలో 4-12-2004వ తేదీన పబ్లిక్ హియరింగ్స్ జరిగాయి. కాని ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అనేది గతంలో తీసుకున్న రిపోర్టు మేరకు జరిగింది.

ఉ.8.40

కాని ఈ మధ్య 1996 నుంచి 2004 మధ్య వచ్చిన ఛేంజెస్‌ను పరిగణనలోకి తీసుకున్నా మళ్లీ ఎన్వయిరెన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ రిపోర్టు కావాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు అడిగేరు., దానికి సాధారణంగా ఒక సంవత్సర కాలం జరుగుతుంది కాని, ఇది 2 మాసాల కాలంలోనే కంప్లీట్ చేయించి, నిన్ననే ఎన్వయిరెన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ రిపోర్టు తెప్పించాము. ఇది పిసిబి వారికి బహుశా రేపు సబ్మిట్ చేస్తాము. దీని తర్వాత పబ్లిక్ హియరింగ్ ఉంటుంది. ఈ మార్చి చివరిలోగా ఈ పబ్లిక్ హియరింగ్ కంప్లీట్ చ్చేసి, పిసిబి రిపోర్టు తీసుకున్నాక పంపిస్తాము. గౌరవ సభ్యులు అడిగేరు, దాదాపు 11 గ్రామాలు నల్గొండ జిల్లాలోనూ, 12 గ్రామాలు గుంటూరు జిల్లాలోనూ అనగా నల్గొండ జిల్లాలో 11,048 ఎకరాలు, గుంటూరు జిల్లాలో 10,178 ఎకరాలు ముంపుకు గురవుతున్నాయని. కావలసిన కాంపెన్సేషన్ గురించి ఇంతకు ముందే చెప్పాను. రిహేబిలిటేషను ప్రక్రియ కొనసాగడానికి, కాంపెన్సేషను పే చేయడానికి ఇప్పటి వరకూ రూ.70.19 లక్షల మొత్తాన్ని జమ చేయడం జరిగింది. ఇది వెంటనే ఈ సంవత్సరంలోగానే పూర్తి చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అట్లాగే ప్రాజెక్టు కాస్టు గురించి అడిగేరు. రూ.565.87 కోట్లతో అంచనా రూపొందించడం జరిగింది. స్థలం విషయంలో వివాదం ఉందని చెబుతున్నారు. ప్రభుత్వం మాత్రం దానిలో తుది నిర్ణయం తీసుకున్న తర్వాతనే ప్రాజెక్టు పనులు, భూమి పూజ ప్రారంభించిన సంగతి గుర్తు చేసుకోవాలి.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి ప్రశ్న వేస్తున్నాను. గత ప్రభుత్వంలో పులిచింతల ప్రాజెక్టుకు ఎంత ఎలొకేట్ చేశారు? ఈ సంవత్సరం ఎంత ఎలొకేట్ చేశారు? రెండవది, భూ సేకరణలో అప్పటి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? మొన్న ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు శంకుస్థాపన చేశాక అక్కడున్న రైతులు, వ్యవసాయ రంగంలో ఉన్న వారిని పిలిపించి ముఖాముఖి మాట్లాడిన విషయం వాస్తవమా? అలా మాట్లాడి ప్రాబ్లెం సాల్వ్ చేసిన విషయం వాస్తవమా?

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా, నేను మంత్రి గారిని అడిగేది, ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు. దీనిలో మంత్రి గారు సమాధానం చెబుతూ 1996 నుంచి 2004 వరకు అక్కడున్న భూములు గాని, భూములు ఎవరి అధీనంలో ఉన్నదనేది గాని, ఆ వివరాలు మార్పులు చేస్తున్నారు కాబట్టి మళ్లీ పబ్లిక్ హియరింగ్ చేస్తున్నామని చెబుతున్నారు. నేను అడిగేది, రెవెన్యూ యంత్రాంగం ఉంది, సమాచారం ఉంది. ఆ భూములు కొనుక్కున్నా, అమ్మినా ఆ వివరాలుంటాయి. 1996లో మొదలు పెట్టిన పబ్లిక్ హియరింగ్ మొన్న నవంబరు నాటికి గాని పూర్తి కాని పరిస్థితులు ఉన్నాయి. భూమి మీద ఎవరున్నారు? 2004 వరకూ ఆ వివరాలలో మార్పులు ఉన్నాయా? దీనికోసం పబ్లిక్ హియరింగ్ జరపడం సరైనది కాదని చెప్పాము. మన వద్ద ఎడ్మినిస్ట్రేషను ఉంది. వివరాలు ఉంటాయి. ఇప్పటికే కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు రకరకాల వివాదాలలో చిక్కుకుని ఉంది. రైతాంగం ఆశలు పెట్టుకున్నారు. రెవెన్యూ యంత్రాంగం ఉంది. ఏఏ సర్వే నెంబర్సులో రైతులు ఉన్నారో ఆ వివరాలున్నాయి. దానిని పరిగణనలోకి తీసుకోవాలి. కాబట్టి మళ్లీ పబ్లిక్ హియరింగ్‌తో పని లేకుండా మీ వద్ద ఉన్న సమాచారంతో దానిని పంపిస్తారా?

రెండవది, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గురించి ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పారు. ఈ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏ మేరకు ఫైనలైజు చేశారు? ప్రధానమైనది, రైతులు ఎన్నో సంవత్సరాలుగా ఆందోళనలో ఉన్నారు. భూములు అమ్ముకోలేని పరిస్థితి. బ్యాంకులలో పెట్టలేని పరిస్థితి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు ఈ ప్రాజెక్టు విషయంలో గత సంవత్సరం ఎంత ఎలొకేట్ చేశారు, ఈ సంవత్సరం ఎంత చేశారని అడిగేరు. నా వద్ద గత సంవత్సరం ఎలొకేట్ చేసిన ఫిగరుంది. ఈ సంవత్సరం ఫిగరు ఉంది. గతంలో ఏ కార్యక్రమమూ కాలేదు కాబట్టి ఎలొకేట్ చేసినప్పటికీ దానికి అర్థం ఉండదేమో. 2004-05లో రూ.35 కోట్లు, 2005-06లో రూ.150 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రూ.150 కోట్లే కాకుండా పనిని బట్టి రీఎలొకేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికి 2005-06కి రూ.150 కోట్లు కేటాయించాము. రైతులు ఆందోళన చెందుతున్నపుడు గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు వారందరినీ పిలిపించి, మాట్లాడి వెంటనే డబ్బు రిలీజు చేస్తామని చెప్పి, రూ.70 లక్షలు రిలీజు చేయడం జరిగింది.

రిహాబిలిటేషన్ ప్యాకేజీ గురించి, గతంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్సు ప్రకారమే ఇవ్వబోతున్నాం. ఈ సంవత్సరం దానిని మరింత సమర్థవంతంగా వారికి అనుగుణంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అన్ని రాష్ట్రాల కంటే మెరుగుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : రూ.35 కోట్లు బడ్జెటులో పెట్టామని అంటున్నారు. దీనిలో మీరు ఎంత ఖర్చు చేశారు? అదే విధంగా స్థల సేకరణ, ప్రాజక్టు స్థలం మార్చాలని ప్రకటనలు చేస్తున్నారు. అటువంటిది లేకుండా ఆ ప్రాజెక్టుని 5 సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టులలో పెట్టకుండా 2 సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టుగా పెట్టాలని కోరుతున్నాం. వెంటనే ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ, గత సంవత్సరం ఎంత ఖర్చు చేశారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : స్థలం విషయంలో మార్పు ఉండదు. Already site is selected. Works have been started. స్థలం మార్పు విషయంలో సందేహాలు వద్దు. అదే బెస్ట్ ప్లేస్ అని ఈ హౌసులోనే చెప్పడం జరిగింది. అదే విధంగా నెంబర్ ఆఫ్ ఫ్యామిలీస్ 2,745. పాపులేషన్ 9,109 మంది నిర్వాసితులు అవుతున్నారు. అదే విధంగా నిర్వాసితుల కన్సెంట్ అవార్డులతో కార్యక్రమం చేయబోతున్నామని ఇప్పుడే చెప్పాను. అదే విధంగా ఈ సంవత్సరం రూ.150 కోట్లు కేటాయించడం జరిగింది. 2003-04 సంవత్సరంలో రూ.5 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది.

## హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న పిల్లలు

ప్రశ్న నెం . 92(2096)

సర్వశ్రీ టి. గోపాల కృష్ణ (పెద్దాపురం), టి. నర్సింహం (జగ్గంపేట),బి. కృష్ణార్జున చౌదరి (ఆలమూరు),టి. రామరెడ్డి (అనపర్తి) - గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో గుండె జబ్బుల సమస్యలతో బాధ పడుతున్నట్టి పిల్లల ప్రాణాలను కాపాడటానికి ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటున్నదా?

ఆ ) ఆపరేషన్ల నిర్వహణలో జాప్యం వల్ల, కొంత మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) ఈ పిల్లలను కాపాడటానికి కార్పొరేటు ఆసుపత్రులలో చికిత్స చేయించేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రణాళిక ఉందా?

**ఆర్థిక శాఖా మంత్రి (ముఖ్యమవంత్రిగారి తరఫున)( శ్రీ కె. రోశయ్య )ః**

అ) అవునండీ.
ఆ ) లేదండీ.
ఇ) అవునండీ. ఈ విషయాన్ని పరిశీలించి , చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ తోట గోపాలకృష్ణ : అధ్యక్షా, మొట్టమొదటగా ఇంతటి మహా యజ్ఞాన్ని తలపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని ఎంతైనా అభినందిస్తున్నాను. ప్రపంచంలోగాని, దేశంలో గాని, ఏ రాష్ట్రంలో గాని ఇంతటి మహత్కార్యాన్ని తలపెట్టలేదు. మొట్టమొదటగా అందరి కంటే ముందుగా మన ముఖ్యమంత్రి గారు ప్రారంభించేరు.

ఈ సందర్భంగా ఒక విషయం మీ ద్వారా తెలియజేస్తున్నాను. మొన్న ఒక చిన్న పిల్లకి ఆపేరేషను జరిగితే నేను వెళ్లి చూడటం జరిగింది. 'ఏమ్మా ఎలా వుంది?' అని నేను అడిగితే, 'నన్ను దేవుడే రక్షించాడు' అంది. అంటూ తన ఫ్రాక్ జేబులోంచి ముఖ్యమంత్రి గారి ఫోటోని తీసి చూపించింది. ఈయనే నా దేవుడు అంది. చిన్న పిల్లలలో కూడా ఇంత మంచి అభిప్రాయం మన ముఖ్యమంత్రి గారి గురించి ఉందని ఈ విషయం తెలియజేస్తోంది.

కార్పొరేట్ హాస్పిటలు్సు గురించి చెప్పుకొచ్చారు. వాటికి రాయితీలు చాలా ఇచ్చారు. పన్నులు, కరెంటు, సైట్సు ఇస్తున్నాం. ఇంపోర్టు చేసుకునే ఎక్విప్‌మెంటు మీద చాలా రాయితీలు ఇస్తున్నారు. వారు ఒప్పందం కూడా పడ్డారు. 10 శాతం మామూలుగా మేము చేస్తాము.

ఉ 8 . 50

తరువాత 40 పర్సంట్ అవుట్ పేషెంట్‌లకు ఇస్తామని చెప్పారు . అమలుజరగడంలేదు . కారణం తెలియడం లేదు . 28 . 9 . 1996 న హౌస్ కమిటీ ఆన్ కార్పొరేట్ హాస్పిటల్స్‌ని 28 . 9 . 1996 లో డా నాగం జనార్ధన రెడ్డిగారి ఛైర్మన్‌షిప్‌లో వేయడం జరిగింది. ఈ కార్పొరేట్ హాస్పిటల్స్ సరిగా పనిచేయడం లేదు . లైసె న్స్ ఇచ్చేప్పుడు కొన్ని స్టిచెస్ పాస్ చేయాలని చెప్పారు . ఆ ఆలోచన ఆ ంజు నుండి ఈరోజు వరకు అమలు చేయలేదు . ఎందుకనేది తెలియదు . కారణం అడుగుతున్నాను . మిమ్ములను కోరేది బిసి, ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ కమిటీలు ఉన్నాయి. వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఉంది . మెడికల్ సైన్సెస్ వెల్ఫేర్ కమిటీ అని ఎందుకు పెట్టకూడదు ? ఎథిక్స్ కమిటీని యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టి ఒక బిగినింగ్ ఏర్పాటుచేశారు . కాబట్టి దీనిపై కూడా మనం కమిటీలో తీసుకుంటే, కార్పొరేట్ హా స్పిటల్స్ మన పరిధిలోకి వస్తాయి. కాబట్టి మనం మన ఇష్టప్రకారం ఏమి చెప్పినా చేస్తాయి . కాబట్టి దీనిని ఆలోచించాలని కోరుతున్నాను . ఇది నా స్వంత అభిప్రాయం .. మెడికల్ సర్వీసెస్ వెల్ఫేర్ సైన్స్ కమిటీ ప్రవేశ పెడితే గౌరవనీయులైన రోశయ్యగారికి కూడా మంచిపేరు వస్తుంది . అది ప్రవేశపెట్టాలని సభాముఖంగా వారిని కోరుతున్నాను .

శ్రీ టి . నర్సింహం : అధ్యక్షా, రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చిన్నపిల్లల హార్ట్ ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నారు . ఆ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డి గారిదే . చిన్నపిల్లలకు హార్ట్ ఆపరేషన్లు చేయిస్తున్న డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారికి నా ప్రత్యేక ధన్యవాదాలు . రాష్ట్రంలో చాలామంది చిన్నపిల్లలు చాలా రకాల గుండెజబ్బులతో బాధపడుతున్నారు . మన రాష్ట్రంలోని హస్పిటల్స్, ప్రత్యేకించి నిమ్స్‌లో విపరీతమైన జాప్యం జరుగుతున్నది . మూడు నాలుగు నెలల నుండి చిన్నపిల్లలను తీసుకుని తల్లిదండ్రులు జిల్లాల నుండి వచ్చి తమ పిల్లలకు పరీక్షలు చేయించితే వాళ్లు డేట్ ఇవ్వడం, వారు వెళ్లపోవడం జరిగింది . మొత్తం 1500 కేసులు నమోదు చేసుకుని , అందులో 495 కేసులు ఆపరేషన్ చేయవలసినవి ఉండగా, చేసినవి 195.. బెడ్స్ మాత్రం 60 మాత్రమే ఉన్న పరిస్థితి ఉంది . దీని దృష్ట్యా ప్రత్యేకమైన

ఆపరేషన్ థియేటరు, బెడ్స్ సంఖ్య పెంచి జిల్లాల నుండి వచ్చే వారికి వెంటనే చికిత్సలు చేయించవచ్చు . ప్రభుత్వం దీనిని పరిశీలిస్తే బాగుంటుంది . జిల్లాల నుండి వస్తున్న తల్లిదండ్రులకు ఉచితంగా బస్‌పాస్‌లు ఏర్పాటుచేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను .

డా .బి . కృష్ణార్జున చౌదరి ః రకరకాల విధానాలు ముఖ్యంగా వాడుకలో వున్నవి నాలుగు రకాల డిఫరెంట్ విధాలు ఉంటే ఇందులో ఒక్కొక్క ప్రొసీజర్‌కు ఒక కత్తిని వాడడం జరుగుతుంది . దీనికి ప్రొసీజర్ ఖర్చు కూడా డిఫరెంట్‌గా ఉంటుంది . కార్పొరేట్ హాస్పిటల్స్ ఏదైతే ఈజీగా మీట్ అవుతాయో దానికే ఇవ్వడం జరుగుతోంది . ఎ టి పిల్ట్ కు . రు . 80 వేలు అవుతుంది . వి హెచ్ డి రు 65 వేలు అవుతుంది . కార్పొరేట్ హాస్పిటల్స్ నిమ్స్ కంటే 10 శాతం తక్కువ చేయడానికి ఎగ్రిమెంట్ జరిగింది అనేది మనకు తెలిసిన విషయమే . కాబట్టి వారికి ప్రాఫిటబుల్‌గా వున్నది తప్ప ఖర్చు ఎక్కువ అయేది ఎవాయిడ్ చేస్తున్నారు అనేది మీ దృష్టికి రావడం జరిగిందా ? సాధారణంగా డేట్స్ దొరకడం చాలా కష్టంగా ఉంది . అలా కావడం వలన చాలా ప్రాణాంతకమైన పరిస్థితులు వస్తున్నాయి . అందువలన నిమ్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయాలి . రొటీన్ కేసులను డీల్ చేస్తూ, అదనంగా ఈ కార్యక్రమం పెట్టుకున్నందు వలన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తక్కువగా ఉంది . కాబట్టి దీనిని పెంచాల్సిన అవసరం ఉంది . పుట్టపర్తిలో ఇప్పుడు ఉచితంగా ఆపరేషన్లు చేయడం ప్రారంభం అయింది . ఒక ప్రాక్టీసింగ్ డాక్టరుగా చెబుతున్నాను . ఎంతో మంది అక్కడకు వెళ్లడం డేట్లు లేక 5, 6 సంవత్సరాల తరువాత డేటు ఇస్తుంటే ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారు . ఉచితంగా అయినా గానీ చాలామందికి అవకాశం ఉంబుంది దీనికి సరిపడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకోవలసిన అవసరం ఉంది . దీనిమీద దృష్టి పెట్టి నిమ్స్‌ను అప్‌గ్రేడ్ చేసి, ఎయిమ్స్ స్థాయి కల్పిస్తారా అని మీద్వారా అడుగుతున్నాను .

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట)ః అధ్యక్షా, గతంలో ముఖ్యమంత్రిగారు ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి గుండెజబ్బుతో ఇబ్బంది పడుతున్న చిన్నపిల్లలు అందరకీ హార్ట్ ఆపరేషన్లు చేయిస్తాము అంటే చాలా సంతోషించాము . నిన్న కూడా మన ముఖ్యమంత్రిగారు 2 లక్షల మంది పిల్లలకు హార్ట్ ఆపరేషన్లు చేస్తామని హామీ ఇచ్చారు . దీనికి రు 2000 కోట్లు అవసరం అవుతుందని అంచనా వేసినపుడు ఆ డబ్బు ఎక్కడ నుండి తెస్తారనేది చెప్పవలసి ఉంది . కానీ ఈ రోజు పరిస్థితి చూస్తే మా వరంగల్ నుండి నాగిరెడ్డి అనే అతను ఆపరేషన్‌కు హాస్పిటల్స్ చుట్టూ తిరిగి ఆపరేషన్ డేట్ రెండు నెలల తరువాత ఇస్తే నిన్న అతని ప్రాణం పోయింది . దయచేసి దీని విషయమై ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఇప్పుడు ఉన్న ఆపరేషన్ ధియేటర్లు సరిపోవు . జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో కూడా దీనికి సంబంధించి పరికరాలు పెంచాల్సి ఉంది . వరంగల్‌లో అయితే .......

మిస్టర్ స్పీకర్ ః అందరూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచమని అడుగుతున్నారు కదా .

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్)ః అధ్యక్షా, హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న చిన్నారులను కాపాడడానికి గౌరవ ముఖమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు తీసుకున్న నిర్ణయం, దేశ చరిత్రలో ఎక్కడా లేదు . చాలా హర్షించదగిన విషయం . ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి కొంతవరకు మాత్రమే సహాయం చేయగలుగుతారు . ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా హర్షించదగినది . జిల్లాల్లోని హెడ్‌క్వార్టర్ హాస్పిటల్స్‌లో క్యాంపులు నిర్వహించి ఇటువంటి సమస్యలున్న చిన్నారులను నిమ్స్, కేర్‌లకు రిఫర్ చేస్తున్నారు అక్కడకు వచ్చిన పిల్లలను ఆపరేషన్‌కు ఎడ్మిట్ చేసుకుని బెడ్స్ లేక క్రిందనే పరుండబెడుతున్న పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను ఇటువంటి పిల్లలకు వెంటనే ఆపరేషన్ చేయాలని కోరుతున్నాను .

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పెరగాలని అంటున్నారు కదా .

శ్రీ ఎం. ఎ. గఫూర్ (కర్నూలు)ః ఇంతకంటే ముఖ్యమైనది ఏముంది . బయట ప్రజలు చూస్తున్నారు . చిన్నపిల్లల ప్రాణాలు పోతున్నాయి .

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరుగారు చెప్పిన తరువాత ఏమన్నా ఉంటే అడగండి .

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, ఇది చిన్నపిల్లలకు సంబంధించిన ప్రశ్న కాబట్టి గౌరవ సభ్యులు అందరికీ ఆసక్తి ఉంది . వారికి న్యాయం జరగాలి, సత్వరం ఆపరేషన్లు జరిపించే దానికి ప్రభుత్వం పైన వొత్తిడి తెచ్చే ప్రయత్నం చేయాలని చాలా ఆత్రుత ప్రతి సభ్యునిలోను ఉంది . వారందరి ఆలోచన దృష్టిలో పెట్టుకుని మేము వ్యవహరిస్తాము . ఈ విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిన తరువాత ఆగస్టు, 2004 లో 24 సెంటర్లలో పిల్లలను అందరినీ తీసుకుని రమ్మని తల్లిదండ్రులకు ముందుగా సమాచారం ఇచ్చి వచ్చినవారిని స్క్రీనింగ్ చేసే ప్రయత్నం చేశారు .

ఉ.9.00

24 సెంటర్స్‌లో 5,550 మంది మాత్రమే రావడం జరిగింది. ఏ ఊర్లో ఎంత మంది వున్నారో అని కాదు కాని, ఒక రఫ్ ఎస్టిమేట్ ప్రకారం సుమారుగా 4, 5 వేల మంది ఆ రోజు స్క్రీనింగ్‌కు రాలేని వారు వుంటారని ప్రభుత్వం వేసిన అంచనాగా వుంది. వీరికి ఆపరేషన్స్ చేయించడానికి నిమ్స్ మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆధ్వర్యంలో వుండే హాస్పిటల్స్ ఉస్మానియా, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కర్నూలు, వరంగల్ ఎం.జి.ఎం. హాస్పిటల్, గుంటూరు జనరల్ హాస్పిటల్, కె.జి.హెచ్., విశాఖపట్నం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కాకినాడ లలో ఈ గుండె జబ్బుకు సంబంధించిన ఆపరేషన్స్ చేసే సౌకర్యాలున్నాయి. వీటికి తోడుగా కార్పొరేట్ ఆసుపత్రుల వారితో కూడా ముఖ్య మంత్రిగారు మాట్లాడినపుడు 26 మంది ముందుకు వచ్చారు. మేము కూడా నిమ్స్ ఛార్జెస్ కంటే 20 శాతం తక్కువ ఛార్జెస్‌తో ఈ రకమైన ఆపరేషన్స్ చేసి సహకరిస్తామని కూడా చెప్పారు.

అందువల్ల మనకున్న ఫెసిలిటీస్‌ను దృష్టిలో పెట్టుకుని, ఇప్పటి వరకూ స్క్రీన్ అయి వచ్చిన వారికి మెల్లమెల్లగా ఆపరేషన్స్ చేయిస్తున్నాము. ప్రైవేటు హాస్పిటల్స్‌కు సంబంధించి ప్రభుత్వం ఒక మాట చెప్పింది. జి.ఓ. 362, 363 లలో ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ఆపరేషన్స్ జరిగిన 15 రోజులలో హాస్పిటల్స్ వారికి పేమెంట్ జరగాలని చెప్పడం జరిగింది. పేమెంట్స్ చేయకపోతే ఆపరేషన్స్ లేట్ చేస్తారనే భావనతో ఆ విధంగా చెప్పడం జరిగింది. ఇంత వరకూ 590 మంది చిన్న పిల్లలకు ఆపరేషన్స్ జరిగాయి. దీనికైన ఖర్చు రు.97,38,255/-. ఆఖరి రూపాయి వరకూ కూడా రిలీజ్ చేయడం జరిగింది. 2005-06 సంవత్సరపు బడ్జెట్‌లో ఈ అంశంపై రు.8 కోట్లు కేటాయించాము. అది సరిపోతుందని కాదు. టెక్నికల్‌గా కొంత కేటాయింపు వుంటే, అవసరమైతే మరింత ఖర్చు పెట్టడానికి అవకాశం వుంటుంది.

చాలా మంది ఈ విషయంలో మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. జిల్లా స్థాయి ఆసుపత్రులలో కూడా ఈ సౌకర్యాలను ఏర్పాటు చేస్తే మంచిదని చెప్పారు. ఒక్క విషయం ఏమిటంటే, ఇది ఈ రోజుతో అయిపోయేది కాదు. దశల వారీగా ఏ ఆసుపత్రులలో ఇటువంటి సర్జరీలు చేయడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుంటుందో, కాత్‌లాబ్ వంటి క్యాథ్‌ల్యాబ్ సౌకర్యాలు కావాలి కాబట్టి, వాటినన్నిటినీ దృష్టిలో పెట్టుకుని నెమ్మదిగా క్రమేణా డవలప్ చేసుకుంటాము. ఈవాళ అవసరం వచ్చింది కాబట్టి ఈవాళే చేసుకునే పరిస్థితి లేదు. చిన్నారులు ఎదుర్కొంటున్న గుండె జబ్బుల సమస్య చాలా కాలం నుంచీ వున్నా, ఈ మధ్యనే అది

వెలుగులోకి వచ్చింది కాబట్టి దానిపైన శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది. తదనుగుణంగా ముఖ్యమంత్రిగారు వెంటనే చర్య తీసుకున్నారు. ఇంకా కావలసిన సౌకర్యాలను, నిధులను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఇ.దయాకర రావు : సర్, ఇంత కంటే ముఖ్యమైన విషయం మరొకటి వుండదు. సర్, మాకు ఇచ్చినట్లే ఇచ్చి మైక్ తీసేస్తున్నారు. అధ్యక్షా, మంత్రిగారు ఉస్మానియా, వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రి వంటి ఆసుపత్రులలో ఇటువంటి ఆపరేషన్స్ చేస్తున్నారని చెప్పారు. ఎంతమందికి ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్స్ చేసారు ? ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్నారులకు గుండె జబ్బులకు ఆపరేషన్స్ చేసేటందుకు అవసరమైన ఎక్విప్‌మెంట్ కాని, మెషినరీ కాని, ఇతర సౌకర్యాలు కాని లేవు, వాటిని సమకూర్చాలని అడగడం జరిగిందా? అయినట్లయితే వారికి సమకూర్చారా ? ఏ ఆసుపత్రులకు ఎంతెంత ఖర్చు పెట్టారు, ఎక్కడెక్కడ ఎన్నెన్ని ఆపరేషన్లు చేసారు ? మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, నిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసులకు వారు డేట్స్ ఇస్తున్నారు. వారు పేషంట్‌ను ఇన్‌పేషెంట్‌గా అడ్మిట్ చేసుకున్న తరువాత బెడ్స్ ఇవ్వకుండా క్రిందనే పడుకోపెడుతున్నారు. తరువాత ఖాళీ లేదని చెప్పి ఇంటికి పంపించేస్తున్నారు. ఒక్కొక్క పేషంటు రెండు మూడు సార్లు తిరగడం జరుగుతోంది. ఎవరికైతే డేట్ ఇచ్చారో, ఆ డేట్‌నాడు చెప్పిన ప్రకారం ఆపరేషన్లు చేసి చిన్నారుల ప్రాణాలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. బయట శాసన సభ్యుల దగ్గరకు చాలా మంది పేషెంట్స్ వస్తూ వుంటారు చిన్న పిల్లలను తీసుకుని. ఇంతకంటే ముఖ్యమైన అంశం మరొకటి వుండదు. ప్రభుత్వం మంచి పని చేసింది, అన్ని చోట్లా స్క్రీనింగ్ చేయించాము, 5,550 మంది వచ్చారని మంత్రిగారు చెప్పారు. చిన్న పిల్లల ప్రాణాలు చాలా విలువైనవి, ఆపరేషన్లకు రు.32 లక్షల రూపాయలను ఖర్చు పెట్టామని అన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా గుండె జబ్బులకు ఆపరేషన్స్ చేస్తున్నారని మంత్రిగారు చెప్పారు. ఇది చాలా సత్యదూరమైనది. ఎందుకంటే నేను కర్నూలు నుంచి రిప్రజెంట్ చేస్తున్నాను.

నేను ఈ విషయాన్ని ఎందుకింత ఖచ్చితంగా చెబుతున్నానంటే, కర్నూలు ఆసుపత్రిలో గుండె జబ్బులకు ఆపరేషన్ చేసే ఫెసిలిటీ లేదు. అక్కడ స్క్రీనింగ్ చేసారు, ఆపరేషన్లు చేస్తున్నారని చెబుతున్నారు. నేను ప్రభుత్వాన్ని కోరేది, ఇంతకు ముందు అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేసేందుకు కొంత ప్రయత్నం జరిగింది. డిఫరెంట్ కంపెనీస్‌ను పిలిచి తక్కువ ఖర్చుతో ఎక్విప్‌మెంట్ ఇస్తారా అని అడిగారు. రు.25000 లెక్క వేసారు. ఎన్ని కంపెనీలు ముందుకు వచ్చాయి, ఎంత ఖర్చవుతుంది ?

సునామీ బాధితులకు సహాయం చేయడానికి ఒక టి.వి. ఛానెల్ వారు అడ్వర్‌టైజ్‌మెంట్స్ ఇచ్చి డబ్బులు వసూలు చేస్తూ వుంటే, ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవంటే ఎట్లా సర్. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకపోతే మీరు అపీల్ చేయండి. మా శాసన సభ్యులం ఒక నెల జీతం మానుకుంటాము. మానవత్వంతో చిన్న పిల్లలను కాపాడండి. జనరల్ హాస్పిటల్స్‌లో వారికి ఆపరేషన్లను చేయించండి. మనకు కార్డియో థొరాసిక్ సర్జన్లు వున్నారు. కర్నూలులో కూడా వున్నారు. కాని వారికి అక్కడ ఇన్‌స్ట్రుమెంట్స్ లేవు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. దయచేసి వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇప్పించండి. అదనపు ఖర్చు కోసం భయపడకండి. కావాలంటే ఒక ప్రాజెక్ట్‌ను మనం ఒక సంవత్సరం తరువాత కట్టుకోవచ్చును.

మంత్రిగారు ఎవరూ చచ్చిపోలేదని చెబుతున్నారు. వారు చాలా సత్యదూరమైన సమాచారాన్ని ఇచ్చారు. కాని చాలా మంది చనిపోతున్నారు, మీకు కావాలంటే వారి పేర్లతో సహా చెబుదాను, దయచేసి మానవతతో స్పందించండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఈ రకమైన జబ్బుతో వున్న వారు ప్రతి 1000 మందిలో 8 మంది పుడుతున్న మాట వాస్తవమేనా ? గవర్నమెంట్ మాకు ఆల్ పార్టీ మీటింగ్‌లో సర్క్యులేట్ చేసిన సమాచారం ప్రకారం 20,000 మంది పుడుతున్నారని చెప్పారు. మన రాష్ట్రంలో, గవర్నమెంట్ రిపోర్ట్ ప్రకారం ఆ సంఖ్య కొంత తగ్గి వుండవచ్చు. 2 లక్షలు అనుకున్నపుడు అందులో 50 శాతం చొప్పున కనీసం లక్ష మందైనా వుంటారు. స్క్రీనింగ్ క్యాంప్స్ ఫస్ట్ టైమ్ నిర్వహించారు. సెకండ్ టైమ్ స్క్రీనింగ్ క్యాంప్‌లను ఎప్పటిలోగా నిర్వహిస్తారు ? ప్రతి సంవత్సరం ఈ రకమైన క్యాంప్స్ నిర్వహించడం కోసం రు.50 కోట్లు కావాలని డిపార్ట్‌మెంట్ అడిగింది. మనం ఇప్పుడు చాలా తక్కువ ఇచ్చాము. సెంట్రల్ గవర్నమెంట్ ' ఇల్‌నెస్ అసిస్టెన్స్ ఫండ్ ' పేరుతో రు.5 కోట్లు ఇస్తున్నారు. మనం కూడా రు.5 కోట్లు ఇవ్వాలని డిపార్ట్‌మెంట్ వారు అడిగారు. దాని సంగతేమైంది ?

అదే విధంగా నిమ్స్‌లో ఎన్ని ఆపరేషన్స్ జరిగాయి, ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఎన్ని ఆపరేషన్లు జరిగాయి ? మనకున్న 10 మెడికల్ కాలేజీలనూ ఒక్కొక్క కాలేజ్‌కు రు.2 కోట్లు ఇచ్చి అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. ఎప్పటిలోగా చేస్తారు ? గతంలో చేయలేదని అన్నారు. మేము చాలా అభ్యర్థిస్తున్నాము. గతంలో చేయలేదు, ఎందుకంటే వారి దృష్టికి అప్పుడు రాలేదు. ఇప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చింది కాబట్టి మానవతా దృక్పథంతో స్పందించి, అధిక ఖర్చని భావించకుండా, ఈ విషయంలో వెనుకడుగు వేయకుండా మెడికల్ డిపార్ట్‌మెంట్ వారు కోరినట్లుగా చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, చిన్న పిల్లలు గుండె జబ్బుల వల్ల చనిపోతున్నారు. ఈ మధ్యనే వచ్చిన ఈ సమస్య మీద ప్రభుత్వం స్పందించింది. ఆల్ పార్టీ మీటింగ్‌లో రు.20, 25 కోట్లయినా ప్రభుత్వం ఖర్చు చేస్తుంది, చిన్న పిల్లలు చనిపోవడానికి వీలు లేదని ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పారు.
ఉ.9.10

దీనికి సంబంధించి జిల్లాల్లో స్క్రీనింగులు అయిపోయాయి. తరువాత గాంధీ హాస్పిటల్‌కు రిఫెర్ చేశారు. గాంధీ హాస్పిటల్ నుండి నిమ్స్‌కు, నిమ్స్ నుండి మెడిసిటీకి ఇలా రిఫర్ చేసుకుంటూ పోతుండటం వల్ల చిన్న పిల్లలు తిరిగి తిరిగి చనిపోయే పరిస్థితి ఉంది. అందువల్ల ముఖ్యమంత్రిగారికి చెప్పేది ఏమిటంటే, ఫస్ట్ ఫేజ్‌లోనే ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనే ఎక్కడయితే హార్ట్ ఆపరేషన్స్ చేయడానికి అవకాశం ఉందో అక్కడ సౌకర్యాలు కల్పించి, మన ప్రభుత్వం ద్వారానే చిన్న పిల్లలకు హార్ట్ ఆపరేషన్స్ తప్పనిసరిగా చేయిస్తే బాగుంటుంది. అందువల్ల 8 కోట్ల రూ.లు బడ్జెట్‌లో కేటాయించడం అన్యాయంగా ఉంది. దీనిని కనీసం 20 కోట్ల రూ.లకు పెంచి చిన్న పిల్లల ఆరోగ్యాన్ని కాపాడి, హార్ట్ సమస్యలతో చనిపోకుండా చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

డా.కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ఒక్కటే సలహా. గత ప్రభుత్వంలో ఏమిటంటే, ప్రయివేట్ హాస్పిటల్స్‌కు, ప్రయివేట్ డాక్టర్స్‌కు ఇవ్వడం వల్ల కోటానుకోట్ల రూపాయల కుంభకోణాలు జరిగిన విషయం మనం చూశాము. మేము కోరేదేమిటంటే, ఉస్మానియా హాస్పిటల్ గాని, గాంధీ హాస్పిటల్ గాని, వరంగల్ హాస్పిటల్ గాని, స్విమ్స్ కాని, నిమ్స్ కాని, కె.జి. హెచ్. కాని ఇక్కడ ఉన్న టీచింగ్ హాస్పిటల్స్ ఏవం ఏతే ఉన్నాయో అక్కడ నూటికి నూరు శాతం recognised personnel ఉంది. అక్కడ మనం నిధులు పెట్టి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టినట్లయితే 24 గంటలూ హార్ట్ ఆపరేషన్స్ చేయవచ్చు. అంత మంచి స్టాఫ్ మనకు ఉంది. కాబట్టి ప్రయివేట్ వాళ్లకు ఇవ్వకుండా, ప్రభుత్వ హాస్పిటల్లోనే స్టాఫ్‌ను పెంచి, ఆపరేషన్లు చేయించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఇప్పుడు జబ్బుతో బాధపడుతున్న ఈ ఏడెనిమిది సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ గత ప్రభుత్వ హయాంలో పుట్టిన వాళ్లే. అప్పుడు పట్టించుకోలేదు, ఇప్పుడు చెపుతున్నారు. ముఖ్యమంత్రిగారు చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు.

అయితే డిఎంఇ దానిని సూపర్‌వైజ్ చేస్తున్నారు కాబట్టి మెడికల్ కాలేజ్‌కు అటాచ్డ్‌గా ఉన్న హాస్పిటల్లో ఇటువంటి ఛాలెంజ్ కేసులను చూసి, ఆపరేషన్స్ చేయవచ్చు.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Sir, there are some sixteen to eighteen thousand children affected with heart disease and in each district there are about five thousand children with heart problem. A G.O was issued classifying surgery into nine categories. All are not performed in NIMS. How do you calculate the tariff for surgeries not conducted at NIMS? There are a number of cases that need hospitalization but not surgey but such cases are not mentioned in the G.O. What about those cases? The private hospitals feel that NIMS package is grossly inadequate because the packages made are less than 20% of the tariff of NIMS. It is the responsibility and the duty of all teaching hospitals to have this infrastructure and the facilities to do these surgeries. Why are we entertaining the Corporate hospitals? The Central Government day before yesterday in their budget have allocated crores of rupees for medical and health. Why do not you pursue and get some money and equip the Government Hospitals to perform the surgery and not encourge the Corporate Hospitals at all?

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, ముందుగా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్న పిల్లలకు ఆపరేషన్లు చేయించేందుకు నిర్ణయం తీసుకున్నందుకు. అయితే అధ్యక్షా, నిమ్స్ తదితర ప్రభుత్వ ఆసుపత్రుల కంటే 20 పర్సెంట్ తక్కువ ధరకే ఆపరేషన్లు చేస్తామని ముందుకు వచ్చే కార్పోరేట్ హాస్పిటల్స్‌కు ఇవ్వవద్దు. మన ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్ ఇంకా స్ట్రెంథన్ చేస్తే సరిపోతుంది. మనం కార్పోరేట్ హాస్పిటల్స్‌కు రిఫర్ చేసి, లాబీయింగ్‌కు అవకాశం కల్పించినట్లవుతున్నది. ఈరోజే కార్పోరేట్ హాస్పిటల్స్‌కు రిఫర్ చేసే విషయాన్ని క్లోజ్ చేసేందుకు ప్రయత్నం చేయండి. నా మెట్‌పల్లి నియోజకవర్గంకు చెందిన ఫకీర్‌కొండ గ్రామానికి చెందిన మానస అనే అమ్మాయి గుండె జబ్బుతో బాధపడుతుంటే, ఈరోజే ఐ.వి.సుబ్బారావుగారికి లెటర్ ఇచ్చాను. నేను ముఖ్యమంత్రిగారికి అప్పీల్ చేస్తున్నాను--గవర్నమెంట్ హాస్పిటల్స్‌ను దయచేసి స్ట్రెంథన్ చేయండి, కార్పోరేట్ హాస్పిటల్స్‌కు ప్రభుత్వం నుండి డబ్బులు ఇవ్వడం బంద్ చేయండి.

శ్రీ కె. రోశయ్య : నేను సమాధానం చెప్పేటప్పుడు మొట్టమొదటి విజ్ఞాపన ఏమిటంటే, ఇది చాలా తీవ్రమైన సమస్య. అందరికీ ఆదుర్దాగా ఉన్న సమస్య, అందరికీ ట్రీట్‌మెంట్ జరగాలి, చిన్నారి పిల్లలను రక్షించుకోవాలి అనే విషయంలో కోపతాపాలు అక్కర్లేదు. గఫూర్‌గారి ఆవేశం చూస్తుంటే నాకు ఆశ్చర్యం వేస్తున్నది. ఈ చిన్నారి పిల్లలందరూ ఒక ఏడాది, రెండేళ్ల లోపల ఉన్న వాళ్లు కాదు, రమారమి 12 సంవత్సరాల వయస్సు ఉన్న వారు కూడా.......

(అంతరాయం )

కొంచెం మీరు కూడా వినాలి. somehow ఇదివరలో ఇంత తీవ్రంగా ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఇటీవలనే వచ్చింది. ఈ సమస్య ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత ప్రభుత్వం సకల శక్తుల్ని కూడగట్టుకుని చేయగల్గినంత చేద్దాము అనే ఆదుర్దాతో ఉంది. తొందరలోనే గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు, టీచింగ్ హాస్పిటల్స్‌కు ఎక్విప్‌మెంట్ ఇచ్చి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేసి చేయించమని కొందరు మిత్రులు సలహా ఇచ్చారు. మంచి సలహా. నేను కాదనడం లేదు. అధ్యక్షా, వీటిని తొమ్మిది క్యాటగిరిలుగా వర్గీకరించారు. ఈ తొమ్మిదే కాకుండా ఇంకా ఏమైన పదవ క్యాట గిరి ఉంటుందేమో నాకు తెలియదు. ఒకటి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డప్ చేయడం ఒక రోజుతో కాదు. రెండవది, more than that qualified Doctors కావాలి. నార్మల్‌గా వచ్చే తలనొప్పి, జ్వరమో, మరొకటి అయిన రుగ్మత కాదు ఇది. చాలా డెలికేట్ అయిన గుండె ఆపరేషన్. అందులో కూడా చిన్న పిల్లలకు చేయవలసి వస్తే మరీ కేర్‌ఫుల్‌గా చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల వీటన్నింటిని ఓవర్‌నైట్ డెవలప్ చేయగల్గుతామని అనుకోవడం లేదు. గవర్నమెంట్ సీరియస్‌గా తీసుకుంది. ముఖ్యమంత్రిగారే చెప్పారు, దీనికి మనం seed money గా ఒక 8 కోట్ల రూ.లను ఈ

బడ్జెట్‌లో పెడుతున్నాము అని. ఇది చాలదు. అయితే అవసరం వెంట మనం కొంత ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. మూడవది, చిన్న పిల్లలను హాస్పిటల్‌కు రిఫెర్ చేసిన తరువాత కొంత టైమ్ పడుతుంది. కాదనడం లేదు. హాస్పిటల్ యొక్క కెపాసిటీ, అక్కడ ఉండే డాక్టర్ల లభ్యత, అక్కడ ఉండే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొదలైన వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని చేయవలసి ఉంటుంది. అందరి ఆలోచన కూడా గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు ఇంకా ఎక్కువ ఎక్విప్‌మెంట్‌ను ప్రొవైడ్ చేయమని , టీచింగ్ హాస్పిటల్స్‌లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయమని. ............

శ్రీ జి. కిషన్‌రెడ్డి : గవర్నమెంటే చెప్పింది సార్, మేము చెప్పడం లేదు.......

శ్రీ కె.రోశయ్య :అట్లాయితే, ఆయన చెప్పడం లేదంటే, ఆయన మాట విత్‌డ్రా చేసుకుంటున్నాను. ఆయనకు ఆ కోరిక లేదు, మాకే ఉంది, మేమే గవర్నమెంట్ హాస్పిటల్స్ స్ట్రెంథన్ చేయాలనుకుంటున్నాము, కిషన్‌రెడ్డిగారు అనుకోవడం లేదంట....ఒ..కే....ఆన్ రికార్డ్....కిషన్‌రెడ్డిగారికి ప్రభుత్వ హాస్పిటల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడం ఇష్టం లేదు. ...

(శ్రీ జి. కిషన్‌రెడ్డి నుండి తీవ్ర అంతరాయం )

హౌజ్ అంటే మీరు ఒక్కరేనా? ఇంకొకరు కాదా? మీరు వినలేదా నగేష్‌గారు ఏమి చెప్పారు, కొమిరెడ్డి రాములు ఏమి చెప్పాడో. ప్రభుత్వ హాస్పిటల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలని వారు చెప్పారా లేదా? ప్రయివేట్ హాస్పిటల్స్ కు బిల్లులు పే చేయవద్దని కూడా చెప్పారా లేదా? మీరు ఒక్కరే హౌజ్ అనుకుంటే ఎట్లా కిషన్‌రెడ్డిగారూ. ఇది పద్ధతి కాదు.

(శ్రీ జి. కిషన్‌రెడ్డి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారూ మీరు కూర్చోండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : ఆగస్టులోనే మేము అడిగాము. మీరు అర్థం చేసుకోండి. ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించారు. అదే సార్ నేను చెపుతున్నది.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మైక్ ఇచ్చినపుడు మాట్లాడితే ఎవరేమి మాట్లాడింది మాకు అర్థమవుతుంది. మేము జవాబు చెప్పడానికి అవకాశం ఉంటుంది. మరి ఎందుకో నాకు అర్థం కావడం లేదు. గఫూర్ అంత ఆవేశంగా మాట్లాడుతున్నారు. ఏమయిందని అంత కోపం? నిన్న అక్బరుద్దీన్ ఆవేశం చూసి నేనే భయపడ్డాను. అంత కోపం ఎందుకో అర్థం కావడం లేదు. ఇంకొకటి incidentalగా చెప్పాలి...ఉదయం ఎనిమిదన్నరకు మొదలై మధ్యాహ్నం ఒకటిన్నర కల్లా పూర్తి చేస్తేనే కొంచెం ఏదైనా ఓపికగా ఉంటుంది. అయితే నిన్న రాత్రి తొమ్మిదన్నర వరకు సభ జరగడం వల్ల అక్బరుద్దీన్‌కు అనవసరంగా కోపం వచ్చింది, అక్బర్‌కు కోపం వచ్చింది కాబట్టి రోశయ్యగారికి కోపం వచ్చింది. కాబట్టి కోపతాపాలు లేకుండా కొంచెం సంయమనం పాటిస్తూ అడగమనండి, చెప్పమనండి, వాటన్నింటికి ఈ సభ ద్వారా ప్రజలకు జవాబు చెప్పేదానికి అవకాశం ఉంటుంది. మేము కూడా జవాబు చెప్పవలసిందే. కాని కొంచెం కోపతాపాలు తగ్గించుకుంటే బాగుంటుంది. మైక్ లేకుండానే ఊరికే అరవడం వల్ల ప్రయోజనం ఉండదు. కొంచెం హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టుకుంటూ నడుపుకుందాము.

ఈ రోజున చిన్న పిల్లల గుండె జబ్బుల సమస్య వచ్చింది. వచ్చినపుడు మేము వెంటనే స్పందించాము, in a phased manner గా చేస్తున్నాము. రాష్ట్రమంతటా క్యాంపులు పెట్టాము. క్యాంపుల్లో 5500 మంది వచ్చారు. ఇంకా ఏమైనా ఉంటే ప్రతి ఆరు మాసాలకు ఒకసారి లేదా సంవత్సరానికి ఒకసారి క్యాంపులు నిర్వహిస్తాము. ఈ మధ్యలో ఏదైనా అత్యవసరం వచ్చినపుడు గాంధీ హాస్పిటల్ గాని, ఉస్మానియా హాస్పిటల్ గాని will look into the cases. ఏవైనా అర్జంటుగా ఆపరేషన్లు చేయవలసి వస్తే,

వెంటనే చేయించే ప్రయత్నాలు చేస్తున్నాము. The Government seized the matter. ఇంతకుముందు ఎప్పుడూ లేని విధంగా ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది.

నిమ్స్ హాస్పిటల్‌లో 125 ఆపరేషన్లు, గాంధీలో 27, ఉస్మానియాలో 27, కర్నూలు హాస్పిటల్‌లో 6, వరంగల్ హాస్పిటల్‌లో 18, గుంటూరులో 2, కాకినాడలో 6, వైజాగ్‌లో 20 ఆపరేషన్లు చేయడమయింది. చిన్నపిల్లలకు సంబంధించి గుండె ఆపరేషన్లు గవర్నమెంట్ హాస్పిటల్లోనూ, మెడికల్ కాలేజీలకు అటాచ్డ్‌గా ఉన్న హాస్పిటల్లోనూ జరగాలి. ఏదో చేస్తున్నామని కాదు. దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేస్తున్నాము. అది ఒక్కటి చేస్తే చాలదు. అదేదో మార్కెట్‌కి పోయి కొనుక్కొనే వస్తువు కాదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో the most important component is Doctor.

ఉ.9.20

గుంటూరు, వరంగల్ వంటి, ప్రభుత్వ ఆసుపత్రుల్లోకి డాక్టర్లు వచ్చి, ఇటువంటి పని చేయాలంటే చాలా కష్టం. రెగ్యులర్ డాక్టర్లు దొరకడమే కష్టమౌతోంది. నైపుణ్యం స్పెషలైజేషన్ ఉండి పెద్దలకు హార్ట్ ఆపరేషన్ చేసిన వారు కూడా, చిన్న పిల్లలకు హార్ట్ ఆపరేషన్ మామూలుగా నిర్వహించరు. ఇది ఓవర్‌నైట్ షాపులో బట్టలు కొనుక్కోవడం లాగా కాదు. గడచిన పది సంవత్సరాల్లో ఎప్పుడూ ఇది జరగలేదు. ఈ రోజు ఇంతమంది పిల్లలను కనుగొని ఆపరేషన్ చేయించడానికి ఒక సిస్టం మొదలు పెట్టాము. దానికి మమ్మల్ని అభినందించాలి. కిషన్ రెడ్డిగారు, కనీసం చిన్న అప్రీసియేషన్ అయినా ఇవ్వండి. గఫూర్ గారు కొంచెం కోపం తగ్గించుకోండి.

## నీటి పారుదల ప్రాజెక్టులకు డి.పి.ఆర్.లు రూపొందించుట

ప్రశ్న నెం. 93(2476)

Sri Y.Rama Krishnudu (Tuni), Sri S.Maruthi (Choppadandi), Sri K.Atchannaidu(Harichandrapuram), Sri D.Narendra Kumar (Ponnuru), Sri .Balarama Krishna Murthy(Addanki) - Will the minister for major irrigation b pleased to state:

a) Whether it is a fact hat the Governement has entrusted preparation of D.P.Rs. etc, of irrigation Projects and obtainingvarious clearances from Government of India and its agencies to a third party; and

b) If so, the details thereof ?

**MINISTER FOR MAJOR IRRIGATION(SRI PONNALA LAKSHMAIAH):**

a) Yes Sir,

b) In respect of two projects viz.,

a) J.Chokka Rao Godavari Lift Irrigation Project entrusted to M/s. WAPCO Private Ltd. and
b) Sripada Sagar project (Yellampalli ) entrusted to M/s. Arvee Associates.

- - -

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, అన్ని ప్రాజెక్టులకు, ప్లానింగ్ కమీషన్, సి.డబ్ల్యు.సి. ఇతర ఏజన్సీల నుండి క్లియరెన్స్ తీసుకోవాలంటే వాటన్నిటికీ డీటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డి.పి.ఆర్) అవసరం. వారు క్లియరెన్స్ ఇచ్చిన తరువాత, మనం ఫైనాన్షియల్ అసిస్టెన్స్ తెచ్చుకోడానికి అవకాశం ఉంటుంది. రెండు మూడు ప్రాజక్టులకు సంబంధించిన విషయాలు సమాధానంలో చెప్పారు. నిన్న సమాధానం చెపుతూ 5 ప్రాజెక్టులకు క్లియరెన్స్ వచ్చింది అన్నారు. 15 ప్రాజెక్టులకు క్లియరెన్స్ అక్కరలేదని చెప్పారు. ఇంకా

5 ప్రాజెక్టులు ప్రాసెస్‌లో ఉన్నాయని చెప్పారు. మిగతా క్లియరెన్సులు సి.డబ్ల్యు.సి.లో, అధర్ క్లియరెన్సులు అవసరం. అవి చేయాల్సిన అవసరం ఉంది. అటువంటి ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయి. టోటల్ 26 ప్రాజెక్టులు. 18 ప్రాజెక్టులను బడ్జెట్‌లో చూపిస్తున్నారు. వీటన్నిటికీ డి.పి.ఆర్.లు అవసరం ఉందా? మిగతా వాటికి అక్కరలేదా. ఎన్ని ప్రాజక్టులకు వివిధ క్లియరెన్సులు కావాలి? ఆ వివరాలు సభకి తెలియజేస్తారా?

శ్రీ ఎస్. మారుతి :- అధ్యక్షా, డీటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టులు మనం చేపట్టబోయే మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ కి కంపల్సరీగా ఉంటుంది. సెంట్రల్ గవర్నమెంట్‌కి పంపించాల్సి ఉంటుంది. సి.డబ్ల్యు.సి. నుండి, కేంద్ర ప్రభుత్వం నుండి క్లియరెన్స్‌లు తీసుకోడానికి డి.పి.ఆర్‌లు కంపల్సరీగా తీసుకోవాలి. దీంట్లో సర్వే, ప్లాన్ డిజైన్, ఎస్టిమేట్స్ చేసి ఈ ప్రాజక్టుల వల్ల లాభమేమిటి, నష్టమేమిటి మొదలైన వివరాలు సమకూర్చి పంపిస్తారు. దీంట్లో మూడు క్లియరెన్సుల అవసరం ఉంటుంది. టెక్నో ఎకనామిక్ క్లియరెన్స్ కావాలి. అది హైడ్రాలజీ, ఇంటర్ స్టేట్ వారు చూస్తారు. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్‌ని ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ వారు చూస్తారు. థర్డ్ క్యాటగిరి ఆర్ అండ్ ఆర్ ఉంది. దీన్ని మినిస్ట్రీ ఆఫ్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ వారు చూస్తారు. అయితే, మీరు చేపట్టబోయే 26కానీ, 30 కానీ number is not important. వాటికి డి.పి.ఆర్. ఫైనల్ చేసి, సెంట్రల్ గవర్నమెంట్‌కి పంపించడం జరిగింది. ఏ ఏ క్లియరెన్సులు వచ్చాయి. ఢిల్లీలో ఒక సెల్ ఏర్పాటు చేశారు. ఒక ఎం.పి. గార్కి, క్యాబినెట్ హోదా కల్పించి అక్కడ నియమించారు. కాబట్టి, ఎన్ని ప్రాజెక్టుల క్లియరెన్స్ మనం తెచ్చుకోగలిగాము. ఈ మధ్య ప్రెస్‌లో ఈ డీటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు అవసరం లేదని వచ్చింది. మీరు ఫీజిబిలిటీ రిపోర్టు పంపిచారు. వారు in principle clearance ఇవ్వడానికి, ప్రిలిమినరి రిపోర్టు మనం పంపిస్తున్నాము. Before doing any survey or anything on paper అది సరిపోతుందా? దీనిపైన క్లియరెన్స్ తీసుకోవాలని ఒక రిపోర్టు వచ్చింది. అది ఎంత వరకు నిజమో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ కె.అచ్చన్నాయుడు :- అధ్యక్షా, ఈ డి.పి.ర్. క్లియరెన్స్ లేకపోతే ఏ సంస్థ కుడా డబ్బు ఇచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులకు ఇంతవరకు క్లియరెన్స్ రాలేదు. శ్రీకాకుళం జిల్లాకి సంబంధించి, ఈ మధ్య కాలంలో వంశధార ప్రాజెక్టుకి రూ.800కోట్లతో ఒక జి.ఓ జారీ చేశారు. ఈ వంశధార ప్రాజెక్టుకు ఒరిస్సా రాష్ట్రం తో ఇంటర్ స్టేట్ సమస్య ఉంది. ఒరిస్సాలో 106 ఎకరాలు ముంపుకి గురౌతాయని వారు చెపుతున్నారు. క్రొత్తగా ఇచ్చిన జి.ఓ. ప్రకారంగా ఒరిస్సాతో సంబంధం లేకుండా, ఆంధ్రాలో ఈ ప్రాజెక్టు కట్టుకోవచ్చని చెపుతున్నారు. ఈ ప్రాజెక్టుకి మా ప్రభుత్వ హయాంలో అన్ని క్లియరెన్సులు వచ్చాయి. ఒక్క ఇంటర్ స్టేట్ సమస్యే మాత్రమే ఉండేది. ఇప్పుడు ఒరిస్సా వారు ఆందోళన చేస్తున్నారు. మీరు ఒరిస్సా మంత్రి తో సమావేశం ఏర్పాటు చేసుకొన్నట్లు తెలిసింది. గతంలో చేసిన డిజైన్ కాకుండా కొత్తగా డిజైన్ చేశారు. దీనికి డి.పి.ఆర్. క్లియరెన్స్ వచ్చిందా? లేకపోతే, ఎప్పుడు వస్తుంది. అన్ని క్లియరెన్సుల గురించి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, డిపిఆర్ విషయంలో అడిగారు. 26 ప్రెయారిటైజ్డ్ ప్రాజెక్టులు. నాలుగు ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులు. వీటికి డి.పిఆర్. లు ఉన్నాయి. DPRs submitted to Government of India are 15. దీంట్లో ఆరింటిలో పి.ఎ.సి. క్లియరెన్స్ ఇచ్చింది. 9 Under examination by CWC. DPRs to be upgraded and revised are 5. DPRs not required are 2. మొత్తం 26. ఈ డి.పి.ఆర్‌ల తోబాటు దాదాపు 17 ప్రాజెక్టులకు EIA, EMP and RR Reports గురించి మూడు ఏజన్సీలకు ఇచ్చాము. దీంట్లో EPTRI, Agricultural Finance Corporation, Centre for Economic and Social Service (CESS) ఈ మూడు ఆర్గనైజెషన్స్‌కి 15 ప్రాజెక్టులు ఇచ్చాము.

(అంతరాయం)

మిగతా డి.పి.ఆర్స్‌కి సమాధానం చెపుతాను. ప్రియారిటీ ప్రాజెక్టుల గురించి కూడా చెపుతాను. ఈ మధ్య ప్రభుత్వం multi disciplined private organisations గురించి DPRs తోబాటు అన్ని క్లియరెన్సులు తీసుకురావడానికి, కెపాసిటీని బట్టి

కోట్ చేసి తీసుకురావడానికి బిడ్స్ ఆహ్వానించడం that process is going on. పోలవరం, దుమ్ముగూడెం, అలీసాగర్, గుప్తా, వీటికి క్లియరెన్స్ ఆబ్టేన్ చేయడానికి ప్రయివేటు ఆర్గనైజేషన్స్ వారి ఎఫర్ట్స్‌తో, త్వరలో తీసుకురావడానికి బిడ్స్ ఆహ్వానించాము.

(అంతరాయం)

డి.పి.ఆర్స్ ఉన్న వాటికీ చె ప్పాను. డి.పి.ఆర్స్, సి.డబ్ల్యు.సి. కి సబ్మిట్ చేసిన వివరాలు చెప్పాను. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఇ.పి.సి. సిస్టంతోనే, ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతోంది. డి.పి.ఆర్. గైడ్‌లైన్స్ ఉన్నాయి. సి.డబ్ల్యు.సి. సవరించాలి. ఎందుకంటే, ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ బేసిస్‌లో డి.పి.ఆర్. ఫైనలైజ్ చేసేది కాంట్రాక్ట్‌బేసిస్ సంస్థలే. కాబట్టి, ఆ నిబంధనలు సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి సి.డబ్ల్యు.సి. మంత్రిత్వ శాఖకు లెటర్ వ్రాశాము. ఇప్పుడున్న పరిస్థితుల్లో అలాంటి అనుమతులకు ఆలస్యం జరుగుతోంది. కన్వెన్షనల్ మెథడ్స్‌లో గతంలో నిర్ణయించుకొన్న నిబంధనలు, ఈనాటి కార్యక్రమాలకు అనుగుణంగా లేవని ఈ లేఖ వ్రాయడం జరిగింది. దానికి అనుగుణంగా మార్చుకోవాలని చెప్పాము.

వంశధార ఫేజ్ 2 గురించి అడిగారు. ఒరిస్సా రాష్ట్రంతో సంబంధం లేకుండా, నిర్ణయించిన పద్ధతుల్లో ఫ్లడ్ వాటర్ తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టడానికి అడ్మినిస్ట్రేటీవ్ సాంక్షన్ ఇచ్చాము. ఒరిస్సా రాష్ట్రం అబ్జక్షన్ చేస్తుంటే ఈ మధ్యనే మాట్లాడడం , ఈ మూడు మాసాల్లో ఇరు రాష్ట్రాల ఇంజనీరింగ్ అధికారులు కూర్చొని ఈ సమస్య పరిష్కారం చేయాలి. ఈ మూడు మాసాల్లో తప్పకుండా చేయాలి. ఆ కార్యక్రమాలు చేస్తున్నామని మనవి చేస్తున్నాను.
ఉ.9.30

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ, 17 ప్రాజెక్టులు ప్రైవేటు ఆర్గనైజేషన్సుకి మేము డిపిఆర్‌లు తయారు చేయడానికి, మిగతా క్లియరెన్సులు తేవడానికి ఇచ్చినట్లు చెప్పారు. అలాగే పోలవరం వంటివి అన్ని దీనిలో ఉన్నాయని చెప్పారు. దాదాపు రూ.21 వేల కోట్ల వరకూ టెండర్సు పిలిచారు. ఈ డిపిఆర్ డీటెయిల్డు ప్రాజెక్టు రిపోర్టులు మీ వద్ద ఉన్నప్పటికీ ఇపిసి కింద టెండర్సు పిలిచారు. కొన్నిటికి ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చామన్నారు. డిపిఆర్ లేకుండా ఏ విధంగా టెండర్సు పిలిచారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : అధ్యక్షా, ఇంతవరకూ చేపట్టిన ప్రాజెక్టులకు ఎన్నిటికి డిపిఆర్‌లు ప్రిపేర్ చేసి పంపించారు? 2 ప్రాజెక్టులను మాత్రమే ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చామని చెబుతున్నారు. మిగతా వాటికి చెప్పే ప్రయత్నం చేయడం లేదు. నేను అడిగేది, ఎల్లంపల్లి ప్రాజెక్టుని ఆర్‌వి అసోసియేట్స్ అనే ఒక సంస్థకి ఇచ్చామని మంత్రి గారు చెబుతున్నారు. ఇప్పుడు తీసుకున్న ప్రాజెక్టులకు ఈ ప్రభుత్వం వచ్చేక డిపిఆర్ ప్రిపరేషన్ మొత్తం ఇపిసిలో పెట్టేసి చేయడానికి లెటర్ రాశామని, నిబంధనలు మార్చుకుని ప్రిపరేషన్ వాటికి అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి గారు చెబుతున్నారు. మేము మొదటి నుంచీ ఒకటే విషయం చెబుతున్నాం. టోటల్‌గా ఇపిసిలో అవసరం లేని ప్రాజెక్టులను పెట్టడం మూలంగా కాస్టు విపరీతంగా పెరిగిపోతుందని, కరప్షను జరుగుతుందని మా ఆర్గ్యుమెంటు. అయినా వినకుండా ఇపిసిలోనే డిపిఆర్‌తో సహా అన్నీ దానికి అప్పజెప్పే ప్రయత్నం వీళ్లు చేస్తున్నారు. ఎల్లంపల్లి విషయం వచ్చేసరికి ఎందుకు ఈ విధంగా వేరే ఆర్గనైజేషనుకు ఇచ్చారు? ఎం దుకు ఈ ఇపిసిలో పిలుస్తున్నారు? మీ వద్ద సరైన సిబ్బంది లేరని, సిబ్బంది అన్నిటికీ ప్రిపేర్ చేయలేరు కాబట్టి ప్రైవేటు ఏజెన్సీలకు ఇస్తున్నామని అంటున్నారు. మరి ఎల్లంపల్లికి వచ్చేసరికి వేరే ఆర్గనైజేషనుకు ఇవ్వడం కేవలం డిలే చేసే టాక్టిక్స్. నిజంగా గోదావరి వెనుకబడిన ప్రాంతంలో ఎల్లంపల్లి వద్దనే అంతో ఇంతో నీళ్లు మిగిలి ఉన్నాయి. ఇప్పుడు చెబుతున్న వరదకాల్వలలో ఎప్పుడు వరద వస్తుందో తెలియదు. అక్కడ ఫాస్టుగా పనులు చేయిస్తున్నారు. చేయించండి, కాదనడం లేదు. కింద ఎస్‌ఆర్‌ఎస్‌పి స్టేజి 2లో వాటర్ లేదు. ఎల్లంపల్లిలో అక్కడకు వచ్చేసరికి మెలిక పెట్టి డిలే చేయడానికి ఇది కుట్ర కాదా? అధికారులు చేసే పనులు అర్థం

అవుతోందా? చిత్తశుద్ధి ఉంటే దీనిని కూడా ఫాస్టుగా చేపట్టాలి. ఎల్లంపల్లిని కూడా ఫుల్‌ఫ్లెడ్జెడ్ ప్రాజెక్టుగా చేపట్టాలనేది మా డిమాండు. దీని పైన మీరు ఏం చర్య తీసుకున్నారు? అధికారులు డెలిబరేట్‌గా డిలే చేయడానికి చేసే టాక్టిక్స్‌లో ఇది భాగం అని ఖచ్చితంగా తెలియజేస్తున్నాను. కనుక ఫాస్టుగా చేయించాలి. ఒకవేళ ఏజెన్సీకి ఇస్తే by what time డిపిఆర్ ప్రిపేర్ చేస్తారు? దానికి డెడ్ లైను పెట్టారా? ప్రాజెక్టు కట్టుకున్నారు కాలవలు లేవు. పోలవరానికి కాలవలు తవ్వుతున్నారు అక్కడ ప్రాజెక్టు లేదు. అక్కడ మాత్రం పిల్ల కాలవలు తవ్వుతున్నారు. 8th wonder క్రియేట్ చేస్తున్నారు. ప్రాజెక్టు లేదు గాని, మెయిన్ కాలవకు డిస్ట్రిబ్యూటరీస్ తవ్వుతున్నారు. ఇక్కడ ఎల్లంపల్లి వద్ద మెయిన్ ప్రాజెక్టు తీసుకుంటే దానికి కాలవలకు పిలవడం లేదు. మినిస్టరు గారు క్లారిఫై చేయాలి.

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం ) : అధ్యక్షా, మంత్రి గారు సమాధానంలో ప్రాజెక్టుల క్లియరెన్సు కోసం డిపిఆర్ రిపోర్టులు పంపినవి కొన్ని, పంపాల్సినవి కొన్ని, డిపిఆర్‌లు అసలు అవసరం లేనివి కొన్ని అని చెప్పారు. పంపించిన వాటిలో పోలవరం, దుమ్ముగూడెం ఉన్నాయని చెప్పారు. నేను సూటిగా అడుగుతున్నాను. ఈ డిపిఆర్ పంపడానికి, పర్మిషన్లు రావడానికి, టెండర్లు పిలవడానికి, పని చేయించడానికి సంబంధం ఉందా? ఏ ప్రాతిపదికన టెండర్సు పిలిచి పనులు ప్రారంభిస్తారు? అన్ని ప్రాజెక్టులకు ఒకటే ప్రాతిపదికా? లేక కొన్ని ప్రాజెక్టులకు వేరే ప్రాతిపదికా? ఇష్టం అయితే ఇంకో ప్రాతిపదిక ఏదైనా ఉందా? వారు చెప్పిన క్లియరెన్సు కోసం ఢిల్లీ పంపించిన 3 పేర్లలో పోలవరం, దుమ్ముగూడెం ఉన్నాయి. కాని పోలవరానికి టెండర్లు పిలిచారు. అడ్వాన్సులు ఇచ్చారు. పనులు స్టార్టయ్యాయి. దేవేందర్ గౌడ్ గారు చెప్పినట్లు, కాలవలు తవ్వుతున్నారు. దుమ్ముగూడెం దుమ్ము కొట్టుకుపోతోంది. ఎందువల్ల? నేను అడిగేది, శాంక్షను లేదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి గారు క్లియరెన్సు కోసం పంపించిన లిస్టులో దుమ్ముగూడెం ఉందని చెబుతున్నారు. స్పష్టంగా ప్రాతిపదికలు ఏమిటో, అమలు చేస్తున్నవి ఏమిటో చెప్పాలని కోరుతున్నాను.

SRI PONNALA LAKSHMAIAH: Sir, "Whether it is a fact that the Government has entrusted preparation of D.P.Rs. etc., of Irrigation Projects and obtaining various clearances from Government of India and its agencies to a third party" అని ఉంది. డిపిఆర్‌లో అన్నిటికీ ఉన్నాయి. కొన్ని రివిజన్‌లో ఉన్నాయి. కొన్ని సబ్మిట్ చేశాము. కొన్ని క్లియెరెన్సులు వచ్చాయి అని స్పష్టంగా చెప్పాను. ప్రశ్న మాత్రం 3వ పార్టీకి ఎంట్రస్టు చేసినవి ఏమిటంటే, 2 ప్రాజెక్టుల పేర్లు చెప్పాను. దేవేందర్ గౌడ్ గారు ఇదేదో ప్రైవేటు వాళ్లకు ఇస్తే ఆలస్యం, కాలయాపన అయిపోతుందని అన్నారు. ఏదో ఆలస్యం అవుతుందన్నట్టుగా చెప్పి, ప్రభుత్వం ద్వారా చేయించాలని తీసుకు వచ్చి ఈ సభను వాడుకున్నారు. చాలా సంతోషం. ఏమైనప్పటికీ గతంలో వ్యాప్‌కోస్ట్ వంటి ప్రభుత్వ సంస్థకు ఇచ్చినందువల్ల చాలా కాలయాపన జరిగింది కాబట్టి కొత్త పద్ధతిలో ప్రైవేటు ఏజెన్సీ వారికి ఇస్తే త్వరిత గతిన పూర్తి చేస్తారని, అందువల్ల మీరు అనుకునే దాని కంటే త్వరగానే ఇవ్వడానికి మాత్రమే ఇట్లా ప్రైవేటు వారికి ఇవ్వడం జరిగింది. వాళ్లకుండే అన్ని హంగులూ డిపిఆర్‌లు తయారు చేస్తారు.

క్లియెరెన్సుల కొరకు టైము లిమిట్ పెట్టాము. ఈ నెలాఖరు వరకూ పెట్టాము. ఆర్ అండ్ ఆర్ 25 ఏప్రిల్ వరకూ పెట్టాము. డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు 15 మార్చి వరకూ టార్గెట్ పెట్టాము. మానిటర్ చేస్తున్నాము. కావాలంటే సభ్యులకు ఇన్ఫర్మేషను అందిస్తాను. Along with many other problems this problem also is a conservative problem for this Government. ఎందుకంటే, ఇంతకు ముందు చిన్న పిల్లకి వైద్యం గురించి ప్రస్తావించినపుడు నాకు జ్ఞాపకం వచ్చింది. ఈ మాదిరిగా 17 ప్రాజెక్టులకు ఇఐఎ, ఇఎంపి రిపోర్టులు, మరీ చెప్పాలంటే ఆర్ అండ్ ఆర్ వెలిగొండ ప్రాజెక్టులకు ఏప్రిల్ 25 వరకూ డెడ్‌లైన్ ఇచ్చాము. పోలవరానికి 3 నెలల లోపు పెట్టాము. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిన్ననే రిపోర్టు వచ్చింది. పులిచింతలకు కూడా నిన్ననే వచ్చింది. వంశధార రిపోర్టు రెడీగా ఉంది. దుమ్ముగూడెం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టుకు మొన్న 27వ తేదీన ఇపిటిఆర్ఐ సబ్మిట్ చేయడం జరిగింది. బీమా లిఫ్ట్ ఇరిగేషన్ 26 నాడు సబ్మిట్ చేశాము. It is already with us. మిగతా వాటికి మార్చి 9వ తేదీకి డెడ్‌లైన్ పెట్టాము. కోవాడ, పెద్ద గడ్డ, జిఎన్ఎస్ లకు 25 ఏప్రిల్ వరకూ డెడ్‌లైన్ పెట్టాము.

హెచ్ఎన్ఎస్ఎస్ నెట్టెంపాడుకు 25 ఏప్రిల్ వరకూ పెట్టాము. కల్వకుర్తి ఏప్రిల్ 25. తోటపల్లి బ్యారేజీ డ్రాఫ్ట్ ఆల్‌రెడీ మా వద్ద ఉంది. తారకరామ ఫిబ్రవరి 28న వచ్చింది. పోలవరం 3 నెలలు డెడ్‌లైన్ పెట్టాము. ముసురుమల్లి మార్చి 9 వరకూ డెడ్‌లైన్ పెట్టాము. దుమ్ముగూడెం విషయంలో ప్రాజెక్టు రిపోర్టు విషయం ఇప్పుడే చెప్పాను. ప్రాజెక్టు త్వరితగతిన చేసే ప్రక్రియలో భాగంగా చేస్తున్నాము.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం తప్పించుకునే విధంగా ఉంది. దయచేసి, సూటిగా అడుగుతున్నాను. సమాధానం రావాలి. పోలవరం క్లియరెన్సులు, పర్మిషన్లు కోణంలో ప్రారంభం చేశారు. పోలవరం వర్కు స్టార్టు చేస్తున్నారు. దుమ్ముగూడెం స్టార్టు చేయలేదు. ఏ రకంగా అని నేను సూటిగా అడుగుతున్నాను. దుమ్ముగూడెం క్లియరెన్సు లేకపోవడం వల్ల బడ్జెటులో పెట్టలేదా? పని స్టార్టు చేయలేదా? కాంట్రాక్టర్లకు టెండర్సు ఇవ్వలేదా? క్లియరెన్సు లేకపోయినట్లయితే ఆ ప్రాతిపదికన పోలవరం ఎలా స్టార్టు అయింది?
ఉ.9.40

పోలవరం మీద వ్యతిరేకతతోటి లేక ఇంకో ప్రాంతం మీద ప్రేమతోనో ఈ మాట చెప్పడం లేదు. మీరు టెక్నికల్ మాట చెబుతున్నారు, పర్మిషన్ లేదు కాబట్టి టెండరు పిలవలేదని, అయినప్పటికి పోలవరం ఎలా పిల్చారు, ఎలా వర్కు స్టార్టు అయినది క్లారిఫై చేయమని నేను కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, దుమ్ముగూడెం విషయంలో డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు ఇవ్వమని మార్చి 15వ తేదీ నిర్ణయించాము. అలాగే ఆర్ ఎన్ ఆర్ ప్లాన్‌కి ఏప్రియల్ 25 డెడ్‌లైన్ పెట్టాము. దీని గురించి కార్యక్రమాలు జరుగుతున్నాయి, టెంటర్లు పిలుస్తున్నాము.

శ్రీ తమ్మినేని వీరభద్రం: అధ్యక్షా, నేను అడుగుతున్నాను పర్మిషన్ల కోణంలో, పర్మిషన్లు కేంద్ర ప్రభుత్వంయొక్క ఆమోదంలో దీనికి సంబంధించినంతవరకు పోలవరం, దుమ్ముగూడెం పోలికచేసి నేను సూటిగా అడుగుతున్నాను. పోలవరం స్టార్టు అయినది ఏ ప్రాతిపదికన? దుమ్ముగూడెం స్టార్టు కాలేదు ఎందువల్ల? పర్మిషన్లు లేకనా, పర్మిషన్లు లేకనే అయితే పోలవరంకు కూడా పర్మిషన్ లేదు.

శ్రీ దేవేందర్‌గౌడ్:అధ్యక్షా, గౌరవ సభ్యుడు చెప్పినట్టు ఈ ప్రాంతాల లోపల గోదావరి పైన రెండు ప్రాజెక్టులకు అస్యూర్డు వాటర్ కొంత వస్తుంది దుమ్ముగూడెడానికి డైవర్షన్ స్కీమ్ పెట్టవద్దని చెపితే దానికి డైవర్షన్ స్కీమ్ పెట్టి వేశారు. మెయిన్ దుమ్ముగూడెం ప్రాజెక్టు మాత్రం తీసుకెళ్లి మూలలో పడివేశారు. ఆ ప్రాంతం లోపల వాటర్ ఉన్నది, అక్కడ చేసుకోడానికి అవకాశం ఉన్నది. ఇన్ని ప్రాజెక్టులకు దేనికి క్లియరెన్సు లేకుండా వాటికి మాత్రం తవ్వుతున్నారు. ఎందుకు దుమ్ముగూడెం తీసుకోరండి. అదే విధంగా ఎల్లంపల్లి ఎందుకు మీరు తీసుకోరండి. ఈ ప్రాంతంపైన మీకు ఉన్న ప్రేమ నేను అడగదల్చుకున్నాను. రాష్ట్రంలో ఉన్న జాగాలో నీళ్లు ప్రాజెక్టులకు కోసం తీయవద్దు. వాటర్ లేని దగ్గర మాత్రం మేము ఏదో చేస్తున్నాము. దీనికి కూడా ఖర్చు పెడుతున్నాము అని చెప్పి చేస్తున్నారు. ఎప్పుడు లోపల మీరు దుమ్ముగూడెం చేస్తారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు క్లియరెన్సుతో సంబంధం లేకుండా క్లియరెన్సును సైమల్‌టేనియస్‌గా తీసుకొచ్చే విధంగా టెండర్లు పిలవడం కార్యక్రమం చేయడం మొదలైంది. దుమ్ముగూడెం విషయంలో టెండర్సు ప్రాసెస్ అయిపోయిన తరువాత వర్క్సు త్వరలోనే మొదలవుతాయి. దీంట్లో ఏ మాత్రం అనుమానాలకు తావులేదు. దుమ్ముగూడెం మొదటి ఫేజ్‌లో 4 లక్షల ఎకరాలకు నీరు అందించే లిఫ్టు స్కీమ్ టెండర్సు ప్రక్రియలో వుంది. అదే విధంగా

ఎల్లంపల్లి గురించి అడుగుతున్నారు. ఎల్లంపల్లికి సుమారు 50 వేల ఎకరాలకు గాను వెంటనే టెండర్లు పిలివడం జరిగింది. ప్రాణహిత నుంచి కూడా నీరు తీసుకొని ఎల్లంపల్లి ద్వారా మొత్తం అప్‌ల్యాండ్ ఏరియాకు తెలంగాణాకు సప్లయి చేయడానికి ఒక ప్రాథమిక సర్వే మేము ఆర్డర్ చేశాము. ఇది వచ్చిన తరువాత మెదక్, కరీంమ్‌నగర్, ఈ ప్రాంతాలతోబాటు రంగారెడ్డి జిల్లాకు కూడా నీరు వచ్చే విధంగా మాస్టర్ ప్లాన్ తయారు చేయమని చెప్పాము. అది వచ్చిన తరువాత మిగతా ప్రాంతాలకు కూడా నీరు అందించే కార్యక్రమాలు చేస్తాము. ఇందులో ఏమాత్రం అనుమానాలకు ఆస్కారం లేదు. ఇది ఏదో కేవలం మేము అడిగితే వచ్చింది. మేము చెబితేనే అనేది కాకుండా ఈ ఊహలు మీలో రాకముందే గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు గోదావరి జలాలను వాడుకొనేందుకు సస్యశ్యామలం చేయడానికి తరతరాలుగా నీటి కొరవ ఉన్న ఎత్తు ప్రాంతాలకు సాగు నీరు సరఫరా చేయడానికి తీసుకొని కార్యక్రమాలు ఈ సూత్రప్రాయంతోబాటు ఊహలతోబాటు మేము టెండర్లు పిలిచే కార్యక్రమాలు చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:క్వొశ్చన్ అవర్‌లో లిస్టులో మెంబర్సు ఉన్నారో వారితోబాటు క్వొశ్చన్ ప్రాధాన్యత బట్టి అక్కడక్కడ అవకాశాలు ఇవ్వడం జరుగుతుంది. వీరభద్రం గారు ఒకసారి అడిగారు, రెండు సార్లు అడిగారు. మీ నిరసినకు సంబంధించి అవకాశాలు వుంటాయి, మళ్లీ ఇమీడియట్‌గా డిమాండ్సు ఉన్నాయి, మీరు డిమాండ్సు టేకప్ చేయడానికి అది లేకుండా మీరు ప్రొటస్టు తెల్పడానికి అవకాశం వుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు 40 శాతం నిధులు తెలంగాణా ప్రాంతానికి కేటాయించారు. మేము అనేది ఏమంటే దుమ్ముగూడెంలో నీరు ఎవైల్‌బుల్టి వున్నది దానివల్ల తెలంగాణా ఏ మాత్రం అణగారి ఆకలితోవుండి నీరు లేనటుంటి తెలంగాణాకు నీరు ఉంటాయి. పోలవరం కు ఏమో పనులు స్టార్టు చేసి ఇది ఏమో టెండర్సు ప్రక్రియలోనే వున్నది అందుకని ఇక్కడ వివక్షత వున్నది. మాకు వేరే ఉద్దేశ్యం ప్రక్రియతో ఉన్న బాధాకరం . నీరు ఉన్నటువంటి దుమ్ముగూడెం సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తి చేసి పని మొదలు పెట్టకుండా పోలవరం కు మాత్రం పని అనడాన్ని, ఈ వివక్షతకు మేము సిపిఐ (ఎం) పార్టీ పక్షాన ప్రొటస్టు చేస్తున్నాము.

## ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలలో సదుపాయాలు

ప్రశ్న నెం .94(2319 )

శ్రీ జి.బాబ్జి (పరవాడ) – గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ప్రయివేటు ఇంజనీరింగు కళాశాలల సంఖ్య ఎంత:

ఆ) ఈ ఇంజనీరింగు కళాశాలలు నిబంధనలు ప్రకారంగా సదుపాయాలను కల్పించేటట్లు చూడడానికై ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి:

ఇ) నిబంధనల ప్రకారంగా సదుపాయాలను కల్పించనట్టి ఇంజనీరింగు కళాశాలలపై తీసుకున్న చర్యలు ఏమిటి?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ నాయని నరసింహారెడ్డి):**

అ) 228.

ఆ) 1987, ఎ.ఐ.సి.టి.ఇ. చట్టం ప్రకారం, ఎ.ఐ.సిటి.ఇ. అనేది, సాంకేతిక విద్య కోసం సరైన ప్రణాళికను రూపొందించి సమన్వయంతో అభివృద్ధి పరచే ఏజన్సీగా వుంటుంది. ఇది, దేశమంతటలో సాంకేతిక విద్యతో సూత్రాలు, ప్రమాణాలను

సక్రమంగా నిర్వహించడం కోసం బాధ్యత కలిగి ఉంటుంది. 1982, ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టంలోని 31 (1), (2) విభాగం, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల చట్టంలోని 5(14) విభాగం ప్రకారం, రాష్ట్రం ప్రభుత్వం, సంబంధిత విశ్వవిద్యాలయం, ఈ ప్రయివేటు ఇంజనీరింగు కళాశాలను సక్రమంగా తనిఖీ చేయించి, ఈ సంస్థలు తగు ప్రమాణాలు, నిర్వహణ కలిగి ఉండేటట్లు చూడటానికై అవసరమయిన చర్యలను తీసుకొనే అధికారాలను కలిగి వుంటాయి. ఏదైనా లోపాలను కనుగొన్నప్పుడు, పొరపాటు చేసిన అట్టి సంస్థలపై చర్య తీసుకొనేందుకు ఈ విషయాన్ని ఎఐసిటిఇ కి నివేదించడమవుతుంది. ఎఐసిటిఇ క్రమశిక్షణ చర్య తీసుకొనే సంస్థగా వుంటుంది కాబట్టి ఆ విధంగా నివేదించడమవుతుంది.

ఇ) సదుపాయాలను కల్పించకుండా కర్తవ్య ఉపేక్షకు పాల్పడే ఇంజనీరింగు కళాశాలల విషయంలో, పరిశీలన శాఖ, విశ్వ విద్యాలయం నిర్వహించే మామూలు తనిఖీలతోపాటుగా, నిర్దిష్టంగా గుర్తించడం జరిగి, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినట్టి సదరు కళాశాలలను తనిఖీ చేయించాలనే ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రమాణాలను ఉల్లంఘించినట్లుగా నిరూపణ అయిన కేసులలో, సంబంధిత ఇంజనీరింగు బ్రాంచిలో విద్యార్థులను చేర్చుకొనే సంఖ్యను తగ్గించడం ద్వారా ఏఐసిటిఇ అట్టి కళాశాలలకు శిక్ష విధించింది.

శ్రీ జి. బాబ్జి: అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎన్ని ఇంజనీరింగ్ కాలేజిలలో ఉన్నత ప్రమాణాలతో నడుస్తున్నాయి. ఎన్ని కాలేజిలలో ప్రమాణాలు లేవు. ఎన్ని కాలేజిలపైన ఎఐసిటిఇ వారికి ప్రభుత్వం వారు చర్య తీసుకొని నివేదించడమైనది.

ఉ.9.50

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటుచేయటం జరిగింది. ఆయా ప్రాంతాల్లో విద్యాప్రమాణాలు పెరగాలనే ఉద్దేశ్యంతో ఆనాడు ఈ కాలేజెస్ పెట్టటానికి వారికి అనుమతి ఇవ్వటం జరిగింది. దరిమలా అక్కడ కాలేజెస్ నడపకుండా, వారికి అవకాశాలు లేవనిచెప్పి జిల్లా ప్రాంతాల్లో ఎక్కడికైనా మార్చుకోవటానికి ప్రభుత్వంవారు అవకాశం ఇస్తున్నారు. ఆరోజు ఆయా ప్రాంతాలలో విద్యాప్రమాణాలు పెరగాలనే ఉద్దేశ్యంతో అనుమతి ఇచ్చి తరువాత ఈరోజు అక్కడనుండి జిల్లాలోని ఇతర ప్రాంతాలకుగాని, ఇంకో ప్రాంతానికిగాని మార్చటానికి ఎందుకు అనుమతి ఇస్తున్నారని మీద్వారా అడుగుతున్నాను. ఎ.ఐ.సి.టి.ఇ. వారికి మాత్రమే అధికారం ఉన్నప్పుడు ఏవైనా కాలేజెస్ ఈ ప్రమాణాలను పాటించకుండా తప్పుచేస్తే ప్రభుత్వం తరపున ఏవిధంగా చర్య తీసుకుంటారు? ప్రభుత్వంవారి ఎన్.ఓ.సి. లేకుండా ఎ.ఐ.సి.టి.ఇ. వారు కాలేజెస్‌కు పర్మిషన్ ఇవ్వరు కాబట్టి ఈ ప్రమాణాలు పాటించని కళాశాలలకు ఎందుకు ఎన్.ఓ.సి. ఇస్తున్నారని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఈ కాలేజెస్ గత ప్రభుత్వంలో ఇవ్వటం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత క్రొత్తగా కాలేజెస్ ఇచ్చిన సంఘటనలు ఎక్కువగా లేవు. ఎ.ఐ.సి.టి.ఇ. రూపొందించిన నాణ్యతలను విద్యాసంస్థలు అనుసరించని యెడల పూర్తిగాగాని, కొంతగాని అటువంటి సంస్థల ఆమోదాన్ని తొలగించడాన్ని లేదా అట్టి సంవత్సరానికి ప్రవేశంలేని కేటగిరీగా భావించబడును. విద్యార్థులను తక్కువగా తీసుకొనబడును. తగుచర్యలు తీసుకోవటానికి కేవలం ఎ.ఐ.సి.టి.ఇ.కే అధికారం కలదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఇంజనీరింగ్ కాలేజెస్ విషయంలో ఎ.ఐ.సి.టి.ఇ. రూపొందించిన కార్యక్రమాన్నే నిర్వహిస్తున్నది. ఇంజనీరింగ్ కళాశాలలకు అనుబంధం ఇచ్చే విశ్వవిద్యాలయాలకు ఆ కళాశాలలను తనిఖీచేసే అధికారం కలదు. ఒకవేళ ఏదైనా కళాశాల నిబంధనలమేరకు సదుపాయాలుగాని, సౌకర్యాలుగాని సమకూర్చని యెడల విశ్వవిద్యాలయాలు అటువంటి కళాశాలల అనుబంధాన్ని నిరాకరించవచ్చును. పైన తెలియచేసిన కారణాలవలన రాష్ట్రప్రభుత్వం కళాశాలలపై చర్యలు తీసుకోవటానికి అవకాశంలేకున్నా ఏదైనా ఇంజనీరింగ్ కళాశాల నిబంధనలమేరకు లేకున్న యెడల తగుచర్యలు తీసుకోవటానికి విశ్వవిద్యాలయానికి మరియు ఎ.ఐ.సి.టి.ఇ.కి సిఫారసు చేయవచ్చును.

శ్రీ జి. బాబ్జీ: మీద్వారా అడుగుతున్నది ఏమంటే ఎన్ని కాలేజెస్‌మీద మీరు ఎంక్వైరీచేసి ప్రమాణాలు లేవని నిర్ధారించారు? ఎన్ని కాలేజెస్ మీద మీరు ఎ.ఐ.సి.టి.ఇ.కి రిపోర్ట్ ఇచ్చారు? ఈ రాష్ట్రంలో ఒక యూనివర్సిటీక్రింద సుమారు 190 కాలేజెస్‌కు మీరు ఎఫ్లియేషన్ ఇచ్చారు కాబట్టి నిర్వహణ ఏవిధంగా సాధ్యమని మీద్వారా అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో చాలా యూనివర్సిటీలు ఉన్నప్పటికీ ఎందుకు ఈ కళాశాలలను కేటాయించలేదని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: శాసనసభ్యులైన గౌరవ బాబ్జీగారికి నేను తెలియచేసేదేమంటే అన్ని కాలేజెస్‌కు ఎ.ఐ.సి.టి.ఇ. వారు 2004-05 సంవత్సరానికిగాను అనుమతి పునరుద్దరించారు. ప్రమాణాలు పూర్తిగాకాకున్నా చాలావరకు ఉన్నాయి. అక్కడ ప్రమాణాలు లేవనేది వాస్తవం కాదు. Within the districtలో కళాశాలలను మార్చుకునే అవకాశం ఉన్నది. ఒక జిల్లానుండి మరొక జిల్లాకు మార్చుకునే అవకాశం లేదు. ఎ.ఐ.సి.టి.ఇ. పర్మిషన్ ఇవ్వాలి. మేము మాత్రం రాష్ట్రప్రభుత్వం తరపునుండి ఎటువంటి ఎన్.ఓ.సి. ఇవ్వలేదు. ఇప్పుడు క్రొత్త కాలేజెస్‌కు కూడా ఇవ్వలేదు. ఈ మధ్యకాలంలో ఎ.ఐ.సి.టి.ఇ. కొన్నింటికి ఇచ్చినప్పటికీ హైకోర్ట్ స్టే ఇచ్చినది. గత సంవత్సరం కొన్ని కాలేజెస్‌లో సీట్లు కూడా ఫిలప్ కాలేదు కాబట్టి ఫర్‌దర్‌గా క్రొత్త కాలేజెస్ ఇవ్వరాదని సెంట్రల్ గవర్నమెంట్‌కు రాష్ట్రప్రభుత్వం చెప్పటం జరిగింది.

## పాఠశాలలలో కంప్యూటర్లను ఉపయోగించుట

ప్రశ్న సంఖ్య.95 (1971)

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట), శ్రీ పి. శశిధర్‌రెడ్డి (మెదక్) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) విద్యుత్ కనెక్షన్లులేనట్టి అనేక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో కలర్ టెలివిజన్లు, కంప్యూటర్లను సమకూర్చిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అట్టి కలర్ టిలివిజన్‌లను, కంప్యూటర్‌లను ఉపయోగించేందుకు తీసుకున్న చర్యలేవి?

**పాఠశాల విద్యాశాఖామంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి):**

అ) రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలేని 2816 పాఠశాలలకు కలర్ టెలివిజన్స్ సమకూర్చిన విషయం వాస్తవమే. అయితే కంప్యూటర్స్‌ను మాత్రం విద్యుత్ సరఫరా ఉన్న పాఠశాలలకే సమకూర్చటం జరిగింది. 1023 ఉన్నత పాఠశాలలకు సమకూర్చిన 12,221 కంప్యూటర్లన్నీ సక్రమంగానే పనిచేస్తున్నాయి.

ఆ) కలర్ టెలివిజన్స్‌ను వినియోగంలోకి తీసుకురావటానికి వీలుగా యుద్ధప్రాతిపదికపై పాఠశాలలో విద్యుత్ కనెక్షన్స్ సమకూర్చాలని, సాంకేతికంగా వీలుకాని పాఠశాలలోని టి.వి.లను విద్యుత్ సౌకర్యం ఉన్నటువంటి ఇతర పాఠశాలలకు మార్చాలని సంబంధిత అధికారులందరికీ ఆదేశాలు జారీచేయటం జరిగినది.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు కరెంట్ కనెక్షన్స్‌లేని పాఠశాలలకు టి.వి.లు ఇచ్చిన విషయం వాస్తవమని చెప్పటం హర్షణీయం. అయినప్పటికీ గత చంద్రబాబుగారి ప్రభుత్వం చేసిన తప్పిదాలకు మంత్రిగారు సమాధానం చెప్పవలసి రావటం బాధాకరం. ముఖ్యంగా 2816 కరెంట్ కనెక్షన్స్‌లేని పాఠశాలలకు కలర్ టి.వి.లు ఇచ్చామనే నిజాన్ని ఒప్పుకున్నప్పటికీ ఇంతకంటే అశాస్త్రీయమైన పని, ఇంతకంటే అశాస్త్రీయమైన చర్య ఇంకొకటి ఉందా అనేది మీరు ఆలోచించాలి. ఈనాడు ఆక్సిజన్ అందించవలసిన పేషెంట్ ముక్కుకు ట్యూబ్ బిగించి ఆక్సిజన్‌లేని ఖాళీ సిలిండర్‌కు కనెక్షన్ ఇచ్చినటువంటి అశాస్త్రీయమైన చర్య మన రాష్ట్రంలో జరిగింది. టి.వి.లు సరఫరాచేసిన 2816 పాఠశాలలు కరెంట్ సౌకర్యం నోచుకోలేదని

అంగీకరించిన మంత్రిగారు కరెంట్‌లేని పాఠశాలలకు ఇచ్చిన టి.వి.లను వేరే పాఠశాలలకు తరలిస్తామని సమాధానం ఇచ్చారు. ఇది కరెక్ట్ సమాధానం కాదు. మేమనేది ఏమంటే చంద్రమండలంలో ఇళ్లు కట్టమని అడగటంలేదు, సముద్రగర్భంలో ఒక భవనం కట్టించమని అడగటంలేదు. కరెంట్ కనెక్షన్ ఇవ్వటం కొన్ని పాఠశాలలకు సాధ్యంకాదని మంత్రిగారు అంటున్నారు. కరెంట్ కనెక్షన్ ఇవ్వటం సాధ్యంకాని పాఠశాలలు కూడా ఉంటాయా? అన్ని పాఠశాలలకు కరెంట్ కనెక్షన్స్ ఇచ్చి టి.విలను వాడుకునేట్లు చూడాలని కోరుతున్నాను. దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి పీరియడ్‌లో దృశ్య శ్రవణ విద్యావిధానం పేరుతో కొన్ని కోట్ల రూపాయలు విలువచేసే టి.వి.లను పాఠశాలలకు సరఫరాచేశారు. ఆ టి.వి.లు ఇప్పటికీ చాలా గ్రామాల్లో గతంలో అధికారం వెలగబెట్టిన తెలుగుదేశం నాయకుల ఇళ్లల్లో ఉన్నాయి. ఆ టి.వి.లు ఎక్కడెక్కడ ఇచ్చారు, ఎవరెవరిదగ్గర అవి ఉన్నాయి తెలుసుకుని వాటిని రికవర్‌చేసి పాఠశాలలకు సరఫరాచేయాలని నేను డిమాండ్‌చేస్తున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్య. రాష్ట్రవ్యాప్తంగా సమాధానం చెప్పమన్నా చెబుతాను, లేక మెదక్ జిల్లాకు సంబంధించి సమాధానం చెప్పమన్నా చెబుతాను. కరెంట్ లేనందువల్ల వీటిని ఉపయోగంలోకి తీసుకురాకుండా ఉండటం సమంజసమా అని అడగటం జరిగింది. ఒక్క మెదక్ జిల్లా విషయానికొస్తే జిల్లాలో ఉండే పాఠశాలలో మొత్తం 362 టి.వి.లను ఏర్పాటుచేయటం జరిగింది. అయితే 26 పాఠశాలలో మాత్రమే విద్యుత్ సరఫరా ఉండటంవల్ల 26 టి.వి.లనే వినియోగించుకోవటం జరుగుతోంది. మిగిలిన 336 పాఠశాలలకు విద్యుత్ సరఫరాలేని కారణంగా టి.వి.లు ప్రస్తుతం అయితే వినియోగంలో లేవు. అందువల్ల ఈ పాఠశాలలకు విద్యుత్ సరఫరాచేసి టి.వి.లు వినియోగంలోకి తీసుకురావటానికి మేము చర్యలు తీసుకుంటున్నాము. 198 పాఠశాలలకు మరొక్క వారం రోజులలో విద్యుత్ సరఫరాచేస్తున్నాము. దీనికోసం ఒక్కొక్క పాఠశాలకు రూ.7,500 చొప్పున మంజూరుచేయటం జరిగింది. అలాగే మిగిలిన 138 పాఠశాలలకు మార్చ్, ఏప్రెల్ నెలల్లో విద్యుత్ సరఫరాచేయటానికి తగిన చర్యలు తీసుకుంటున్నాము. ఒకవే ళ ఎక్కడైనా విద్యుత్ సరఫరా అందించలేని పరిస్థితుల్లో వాటిని విద్యుత్ ఉండే పాఠశాలలకు మార్చి ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: మీద్వారా నేను గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. విద్యుత్ సౌకర్యం కల్పించలేని పరిస్థితి అంటూ ఏమీ ఉండదు. చాలా గ్రామాలలో కరెంట్ ఉన్నది. దాదాపు పాఠశాలలు ఉన్న అన్ని గ్రామాల్లో కరెంట్ ఉన్నది. ఒక రెండు స్తంభాలు వేసినా మనం కరెంట్ కనెక్షన్ ఇవ్వవచ్చు. విద్యుత్ సౌకర్యం కల్పించలేని పరిస్థితి అంటూ ఏమీలేదు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, నేను స్పష్టంగా చెప్పటం జరిగింది. పాఠశాలలకు విద్యుత్ ఉందా, లేదా అనేది చూడకుండా కంప్యూటర్లు, టి.వి.లు సప్లైచేయటం జరిగింది. ఆ విషయాన్ని గమనించిన తరువాత ఇప్పుడు మేము డిపెప్‌ద్వారా రూ.7,500 చొప్పున చెల్లిస్తూ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నాము. తప్పకుండా ఇవన్నీ వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాము.

## శ్రీశైలం దేవస్థానం ఫిక్సెడు డిపాజిట్ల దురుపయోగం

ప్రశ్న నెం. 96(2018)

సర్వశ్రీ/శ్రీమతి ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు), ఆనం రామనారాయణరెడ్డి(రాపూరు), వి. సునీతాలక్ష్మారెడ్డి (నర్సాపూర్), పి. శ్రీనివాసులురెడ్డి (కోవూరు), ఎ. ప్రభాకరరెడ్డి (సర్వేపల్లి) – గౌరవనీయులైన దేవాదాయశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ఇప్పటికీ శ్రీశైలం దేవస్థానంలోని దేవతామూర్తులపేరిట ఎట్టి ఆస్తులులేని విషయం వాస్తవమేనా?

ఆ) ఫిక్స్‌డ్ డిపాజిట్లను కూడా దుర్వినియోగపరుస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**దేవాదాయశాఖామంత్రి (శ్రీ ఎమ్. సత్యనారాయణరావు):**

అ) లేదండి.
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఉ.10.00

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః నమస్కారం సార్. అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడిగేదేమంటే అక్కడున్న గంగా గౌరి సదన్ బ్లాక్స్ రెండింటిని ఎ ఫ్ డీ ల ద్వారా వచ్చిన డబ్బులతో కన్‌స్ట్రక్షన్ చేశారన్నది మా అభిప్రాయం. మా అభిప్రాయం తప్పయితే చెప్పండి దానిని రీప్లేస్ చేసుకుంటాను. అదేవిధంగా గంగా గౌరి సదన్‌కు సంబంధించిన అగ్రిమెంట్ అయిపోయిందన్నది వాస్తవమేనా? అదేవిధంగా లీజ్ పేమెంట్స్ కూడా ఇవ్వడం లేదన్నది నిజమేనా? స్వామి వారికి ఎంత మేరకు ఎఫ్ డీ లున్నాయంటే తెలియదని మంత్రి గారన్నారు. శ్రీశైల దేవస్థానానికి ఏమేరకు భూములు కాని, ఎఫ్ డీస్ కాని వున్నాయో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావుః అధ్యక్షా, గంగా బ్లాక్‌కు లీజ్ రేట్ నెలకు రు. 1.25 లక్షలు. లీజ్ పీరియడ్ మూడు సంవత్సరాలు. ఇది 12.1.2002న మొదలై 11.1.2005 నాటికి ఎక్స్‌పైర్ అవుతుంది. ఇక గౌరి బ్లాక్. దీనికి లీజ్ రేట్ నెలకు రు.1.50 లక్షలు. లీజ్ పీరియడ్ మూడు సంవత్సరాలు. లీజ్ స్టార్ట్ అయ్యింది 6.7.2002న. ఇది 5.7.2005 న ఎక్స్‌పైర్ అవుతుంది. తరువాత దీని మీద 99 వేల రూపాయలు లీజ్‌గా వస్తుంది. ఇకపోతే వారు దేవుని పేరిట వున్న ఎఫ్ డీస్ గురించి అడిగారు. అది రు. 16 కోట్ల వరకు వుంది. దీనికి నో సర్ అన్నాను కాని ల్యాండ్ లేదని కాదు. రెండు ఎకరాల భూమి వుంది. అది కూడా వెట్ ల్యాండ్. ఇంకా నాలుగు ఎకరాల 56 సెంట్ల భూమి కూడా వుంది. అదంతా ఫారెస్ట్. తరువాత తొమ్మిది ఎకరాల భూమి కూడా వుంది. అది కూడా ఫారెస్టే. ఇంకా ఐదు వేల ఎకరాలు కూడా వుంది. including the area occupied by the township. కాని ఇవన్నీ ఎలాంటి ఇన్‌కం వచ్చేవి కాదు. అదేవిధంగా దేవాలయ భూములు లేక కాదు. భూములున్నాయి. కాని అంతా ఫారెస్ట్ ఏరియా. ఏదో మిస్‌యూజ్ అయిందనే అనుమానం వారికి వుంది. బహుశా అటువంటిది వుంది కాబట్టే విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతున్నది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత గౌ. సభ్యులకు తెలుపుతాను. అందుకే వారిని శివరాత్రి సందర్భంగా ఏడవ తేదీన శ్రీశైలం తీసికెళ్లి చూపిస్తాను. దేవస్థానాన్ని రక్షించవలసిన బాధ్యత మాది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారిని కలియుగ కైలాసం గురించి అడిగితే బొందితోనే కైలాసం తీసుకెళ్లి చూపిస్తానంటున్నారు. అంతకంటే భాగ్యమేముంటుంది మాకు. అధ్యక్షా, నేను స్వామి వారికి స్పెసిఫిక్ ఎన్‌డోమెంట్ ఎఫ్.డిస్ ఏమైనా ఉన్నాయా అని అడిగాను.

శ్రీ యం.సత్యనారాయణ రావు: అధ్యక్షా, దాని గురించి చెప్పాను కదా! 16 కోట్ల వరకు ఉందని.

## విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో ఉన్నత విద్యకు సదుపాయాలు

ప్రశ్న నెం.97(2426)

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు)– గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రి గారు ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో ఉన్నత విద్యకు సౌకర్యాలు ఏమి లేవన్న విషయం ప్రభుత్వానికి తెలుసా:

ఆ) అయితే, పాడేరులో పి.జి. సెంటర్, మహిళా డిగ్రీ కళాశాలను, పేద బాయలులో బాలుర నైవాసిక డిగ్రీ కళాశాలను, అరకు లోయలో బి.ఇ.డి కళాశాలను ప్రభుత్వం నెలకొల్పుతుందా?

ఇ) అయితే, వాటిని ఎప్పటిలోగా నెలకొల్పుతారు?

**ఉన్నత విద్యాశాఖామాత్యులు (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు)**

అ) విశాఖపట్నం జిల్లాలో గిరిజన ప్రాంతాలలో, ఉన్నత విద్యా సౌకర్యాలు లేవన్న విషయం వాస్తవం కాదు. విశాఖపట్నం జిల్లా గిరిజన ప్రాంతాలలో పాడేరులో 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకులం నిర్వహణలో 5 నైవాసిక జూనియర్ కళాశాలలు, ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలు, ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయి.

ఆ మరియు ఇ) పాడేరు వద్ద పి.జి సెంటర్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను పెదబాయలులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నెలకొల్పాలనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి ఏవి అందలేదు.

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, ఎ ప్రశ్నకు మంత్రి గారిచ్చిన జవాబుకు నేను ఏకీభవించడం లేదు. జూనియర్ కాలేజీలున్న మాట వాస్తవం. తరువాత ఒక డిగ్రీ కాలేజి, ఒక పాలిటెక్నిక్ కాలేజీ కూడా ఉంది. మొత్తం విశాఖ జిల్లాలోని గిరిజన ప్రాంతంలో మూడు నియోజక వర్గాలున్నాయి. ఈ మూడు నియోజకవర్గాలలోను పది జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అందులో కూడా ఒక డిగ్రీ కాలేజి ఉంది. డిగ్రీ కాలేజీలో ఓవర్ క్రౌడ్ ఉంది. అందులో టీచింగ్ స్టాఫ్ కూడా సరిగ్గా లేరు. పైగా 500 మంది విద్యార్థులు కూడా ఉన్నారు. ఈ పరిస్థితులలో పది జూనియర్ కళాశాలల నుండి పై చదువులు చదువుకోవాలనుకునే విద్యార్థులు ఒక డిగ్రీ కళాశాల సరిపోతుందా? అందుకే, పాడేరులో రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ ఉంది. దానిని డిగ్రీ స్థాయికి పెంచమని కోరుతున్నాను. తరువాత పెదబాయలులో ఒక రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయమని కోరుతున్నాను. ఈ విధంగా చేసినట్లయితే ఉన్నత విద్యావకాశాలు కల్పించడానికి అవకాశాలుంటాయి. తరువాత, ఎంటైర్ ట్రైబల్ ఏరియాలలో ఒక పి.జి కళాశాల లేదు. కాబట్టి దానిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇక్కడ పేద వారు ఎక్కువగా ఉంటారు కాబట్టి ఉన్నత విద్య సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇంటర్మీడియేట్ తోనే ఆపేస్తున్నారు. డిగ్రీ కళాశాలలు కావాలని కోరుతున్నారు. ఆ తరువాత పి.జి సెంటర్ కూడా ఉన్నట్లయితే ఉన్నత విద్యావకాశాలు ఏర్పడుతాయి. కాబట్టి పాడేరులో పి.జి. సెంటర్ ఏర్పాటు చేయడానికి పంపినప్పటికీ ఈ ప్రతిపాదనలు అందలేదని జవాబు చెప్పారు.

అధ్యక్షా, ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి ఎవరు పంపించాలి? శాసనసభ్యులు పంపించాలా, లేక అధికారులు పంపిస్తే సరిపోతుందా! ఇంతకు ముందు పంపిన ప్రతిపాదనల మేరకు, పాడేరులో పి.జి సెంటరు మరియు డిగ్రీ కళాశాల మరియు అరకు బి.ఇ.డి కళాశాల ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలన మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలను పి.జి కళాశాలలను 2005-06 నుండి ప్రారంభించడానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ప్రిన్సిపాళ్లకు కాలేజియేట్ ఎడ్యుకేషన్ సంచాలకులు తమ ఉత్తర్వులు ఆర్.సి.నెం.15/అడ్మిన్/2005, డేటెడ్. 3.2.2005 ద్వారా ఆదేశించడం జరిగింది. సంబంధిత ప్రిన్సిపాళ్ల నుంచి ప్రతిపాదనలు అందిన తరువాత ప్రాంతీయ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పరిశీలించి తగు నిర్ణయం తీసుకోడం జరుగుతుంది. అయినా పాడేరు కళాశాలల ఏర్పాటుకు సంబంధించి ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసరు మరియు షెడ్యుల్డ్ తెగల కమీషనర్ కార్యదర్శి ద్వారా

ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించవలసి ఉంటుంది. ఈ విధంగా పంపిన ప్రతిపాదనలు తప్పకుండా పరిశీలిస్తామని ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాలలోని కాలేజ్ అవసరాలను గుర్తించి అవసరమైన నిర్ణయానికి రావడానికి తగిన పరిశీలన జరపడం జరుగుతుంది.

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ఉన్నత విద్యావకాశాలు కల్పించడానికి మా పాడేరులో కళాశాలల ఏర్పాటు గురించి డిడిఆర్సి సమావేశంలో కూడా మా జిల్లా మంత్రి గారు, జిల్లా ఇంఛార్జ్ మంత్రి గారు మరియు ఐటిడిఎ ప్రత్యేక డిడిఆర్సి కూడా జరిపి ఒక తీర్మానం చెయ్యడం జరిగింది. వాస్తవంగా అరకులో బిఇడి కళాశాల పాడేరులో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ప్రతిపాదనలు పంపించామని చెబుతున్నారు, కాని అవి మాదగ్గరకు రాలేదు, వస్తే తప్పకుండా పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం . బిఇడి కాలేజీ ఏర్పాటు చేసే విషయం మాకు సంబంధం లేదు. అది స్కూల్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌గారికి సంబంధించిన విషయం . బిఇడి కాలేజీ కాకపోతే డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్‌కోసం డిఇడి కాలేజీ ఏర్పాటు చేయడానికి ఎంసిడిఇ , బెంగుళూరు వారికి ప్రతిపాదనలు సమర్పించడం కూడా జరిగింది. అక్కడి నుంచి వచ్చిన తర్వాత దాని మీద కూడా నిర్ణయం తీసుకుంటాం . సభ్యులు కోరినట్లుగా మహిళా కళాశాల ఏర్పాటు చేయడానికి కూడా పరిస్థితులను పరిశీలించి దాని మీద నిర్ణయం తీసుకుంటామని చెప్పాను. వారు చెబుతున్నట్లుగా ప్రతిపాదనలు అందిన మీదట తప్పకుండా వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ఈ సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## చెంచుల జీవన స్థితిగతులు

ప్రశ్న నెం .98(2359)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) చెంచుల సంక్షేమం కోసం ఐటిడిఏ ద్వారా ప్రభుత్వం ఈ ఏడాదిలో ఖర్చు చేస్తున్న మొత్తం ఎంత?

ఆ) చెంచులు అడవులలో దుర్భర జీవితాన్ని గడుపుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, చెంచుల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేపట్టాలని ప్రతిపాదించిన చర్యలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (ముఖ్యమంత్రి తరపున)(శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్):**

అ) అవునండీ . శ్రీశైలం ఐటిడిఏ (పిటిజి-చెంచు) ద్వారా చెంచుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏడాదికి సగటున రూ. 4.00 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది.

ఆ) లేదండీ

ఇ) శ్రీశైలం ఐటిడిఏ (పిటిజి-చెంచు) ద్వారా చెంచుల అభివృద్ధి కోసం వివిధ ఆర్థిక సహాయ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుంది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి ః థ్యాంక్యూ సార్. గౌరవ మంత్రిగారు చాలా రొటీన్ సమాధానం చెప్పారు. ఈ సభకు నమస్కరించి, రాజకీయాలకు అతీతంగా , మానవతా దృక్పథంతో మనందరి దృష్టికి నోచుకోని ఒక నిర్భాగ్య జాతి గురించి మాట్లాడడానికి లేచి నిలబడ్డాను సార్. చెంచు వారికి తక్కిన సమాజానికి ఒక సాంస్కృతిక దూరం వుంది. Except this, there is no other problems to Chenchus .. నాగరిక సమాజంలో వున్న మనం ఆహారం, వ్యవసాయం, పశుపోషణ, పారిశ్రామికీకరణ దశలు దాటి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ దశకు చేరుకున్నాం . కాని ఇప్పటి వరకు కూడా చెంచులు ఆహారాన్ని సమీకరించుకునే దశలోనే వున్నారు. మనం ఇంత ఎత్తుకు ఎదిగినా వాళ్లు ఇంకా తొలి దశలోనే వున్నారు. రాతి యుగానికి, నవ సమాజానికి ఎంత దూరం వుందో, అంత దూరం వాళ్లకు మనకు వుంది. దీన్నే నేను సాంస్కృతిక దూరం అని అంటున్నాను. మన రాష్ట్రంలో ఎక్కువగా చెంచులు ఐదు జిల్లాలలో – కర్నూలు, ప్రకాశం, గుంటూరు, నల్గొండ, మహబూబ్‌నగర్ లలో విస్తరించిన నల్లమల అటవీ ప్రాంతంలో, అదే విధంగా a little part of Ranga Reddy district లో వున్నారు. ఈ ఆరు జిల్లాలలో పది వేల కుటుంబాలు,ఒక్కొక్క కుటుంబానికి నలుగురు అనుకున్నా మొత్తం 40వేల జనాభా మాత్రమే ఉంటుంది. మిగతా వాళ్లు scattered గా రాష్ట్రమంతా నివాస ప్రాంతాలకు దగ్గరగా వున్నారు. గౌరవ మంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. వందల వేల కోట్లతో మనం ప్రాజెక్టులు కట్టాం, రైట్, ఓ.కె. మన రాష్ట్రాన్ని భారతదేశంలో అత్యున్నత స్థాయికి చేర్చాలని అనుకున్నాం . కాని మనం కేవలం పది వేల కుటుంబాలకు చెందిన 40 వేల జనాభాను అభివృద్ధి పరచడం అంత కష్టసాధ్యమా? అని అడుగుతున్నాను. చిట్టచివరి చెంచు కుటుంబాలకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వానికి ఏమైనా కష్టసాధ్యమా? అని అడుగుతున్నాను. రెండు – చెంచుల స్థితిగతులను పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ వాళ్లు చెంచుల స్థితిగతులను పరిశీలించడానికి ఎన్నిసార్లు సమావేశమై ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు? దయచేసి తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మూడవది – వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించినటువంటి అధిపతులు కనీసం ఒక్కసారైన చెంచుగూడలను సందర్శించారా? especially, Director of Health, Commissioner of Family Welfare, Commissioner of School Education, Commissioner of Rural Development and Commissioner of Agriculture. ఒకవేళ వెళితే ఆయా జిల్లా కలెక్టర్లు వెళతారు, వారి వెంట జిల్లా యంత్రాంగం వెళుతుంది, కనీసం అప్పుడైనా చెంచుల సమస్యలు తెలుసుకోవడానికి అవకాశం వుంటుంది కాబట్టి వీళ్లు వెళ్లారా? చెంచు కుటుంబాలలో సర్వసాధారణంగా టి.బి., మలేరియా, శిశుమరణాలు జరుగుతుంటాయి . వీటిని మనం ఎంతవరకు అరికట్టగలిగాం? తెలియజేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. చివరగా, అతి చిన్న ఈ చెంచు సమాజాన్ని మన సొంత సమాజంగా భావించి, చెంచుల జీవితాన్ని, వాళ్ల స్థితిగతులను ఇంతగా మనం మార్చలేని పరిస్థితులున్నాయంటే ............

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ః అధ్యక్షా, రాష్ట్రంలో గిరిజనులను మొత్తం 33 తెగలుగా గుర్తించడం జరిగింది. అందులో బాగా వెనుకబడ్డ ఆదిమ జాతి గిరిజనులను 12 తెగలుగా గుర్తించడం జరిగింది. ఈ 12 ఆదిమ గిరిజన జాతులు ఆరు జిల్లాలలో విస్తరించి వున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో పది మండలాలలో 123 గ్రామాలలో వీళ్లు వున్నారు. ప్రకాశం జిల్లాలోని ఏడు మండలాలలోని 81 గ్రామాల్లో, గుంటూరు జిల్లాలోని ఆరు మండలాలలోని 48 గ్రామాల్లో, కర్నూలు జిల్లాలోని 13 మండలాలలోని 40 గ్రామాలలో వీళ్లున్నారు. అదే విధంగా నల్గొండ జిల్లాలోని ఒక మండలంలోని 9 గ్రామాలలో, రంగారెడ్డి జిల్లా లోని ఏడు మండలాలలో ని 33 గ్రామాలలో వీళ్లున్నారు. మొత్తం రాష్ట్రంలోని ఆరు జిల్లాలలోని 44 మండలాలలో 338 గ్రామాలలో 1992 లెక్కల ప్రకారం 42వేల జనాభా వున్న చెంచులను ఆదిమ జాతిగా గుర్తించడం జరిగింది. 1975లో హైదరాబాదు కేంద్రంగా ఈ ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్ యొక్క సమగ్రాభివృద్ధి కొరకు అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అయితే ఈ చెంచులకు దగ్గరగా ఐటిడిఏను ఏర్పాటు చేస్తే వారి సత్వర అభివద్ధికి అవకాశం వుంటుందని, వారి స్థితి గతులను చూడడానికి అవకాశం వుంటుందని, ఆ గ్రామాలకు వెళ్లి వారి బాగోగులను తెలుసుకోవడానికి అవకాశం వుంటుందనే ఆలోచనతో 1988 లో కర్నూలు జిల్లా, శ్రీశైలం దగ్గరలో వున్న సుండిపెంట గ్రామంలో ఈ ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్‌కు సంబంధించి ఒక ఐటిడిఏను ఏర్పాటు చేయడం జరిగింది. వీళ్ల అభివృద్ధి కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం . ఎప్పటికపుడు సుండిపెంటలో వున్న ఐటిడిఏ ప్రాజెక్టు

ఆఫీసర్ వాళ్ల గ్రామాలకు వెళ్లి, వారి స్థితిగతులను ఎప్పటికపుడు చూస్తూ వారి అభివృద్ధి కొరకు కార్యక్రమాలు చేపడుతున్నారు. అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ గారు కూడా అక్కడికి వెళ్లి ఆ కార్యక్రమాలను సమీక్ష చేస్తున్నారు. గవర్నింగ్ బాడీ మీటింగులు జరుగుతున్నాయి. 6.10.2003 నాడు గవర్నింగ్ బాడీ మీటింగు జరిగింది, అందులో పిటిజి ల గురించి చర్చించడం జరిగింది. అలాగే 29.1.2005 నాడు ఈ గవర్నింగ్ బాడీ మీటింగ్ జరిగింది. అందులో చెంచుల స్థితిగతుల గురించి మాట్లాడడం జరిగింది. దానికి అనుగుణంగా కార్యక్రమాలు చేస్తున్నాం .

ఉ.10.20

ఇప్పటి వరకు43467 యూనిట్సుకు సమారురు.46 కోట్లు ఖర్చు పెడుతున్నాము. వారి యొక్క అభివృద్ధి కొరకు ల్యాండ్ కన్‌జర్వేషన్ అభివృద్ధి కాని మైనర్ ఇరిగేషన్‌కు, అగ్రికల్చర్‌కు, పండ్ల తోటల పెంపకం, ఎడ్యుకేషన్, వైద్యం, ఎకానామిక్ సపోర్ట్ స్కీమ్, పాఠశాల భవనాల నిర్మాణం, ఎన్ఎస్‌టిడి క్రింద బ్రతుకుదెరువు కార్యక్రమాలు , విద్యుత్ష కనెక్షన్సు, హౌసింగ్ ఈ విధంగా ల్యాండ్ పర్చేజింగ్ కార్యక్రమాలకు ఖర్చు పెట్టి ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుంది. ఈ సంవత్సరం 2005-06 సంవత్సరంలో రు.30 .3 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం రు.8.08 కోట్లు ఉంది. టిబి, మసూచి, మలేరియా లాంటి జబ్బులు వస్తున్నాయని అన్నారు. మన ప్రభుత్వం డా.రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో డిసెంబర్‌లో ఒక జిఒ ఇష్యూ చేసి 9 పిహెచ్‌సిలు వారికి ట్రీట్‌మెంట్ చేయడానికి మంజూరు చేశాము. ఇప్పటికి ఐదు పిహెచ్‌సిలు ప్రారంభించడం జరిగింది. మిగిలినవి ఒకటి, రెండు నెలల్లో ప్రారంభిస్తాము. చెంచుల కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ఎడ్యుకేషన్ కొరకు ప్రభుత్వం ఒక ఆలోచన చేస్తుంది. ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ ద్వారా వారికి ల్యాండ్ ఇవ్వాలని పక్కా గృహాలు ఐఎవై హౌసెస్ తీసుకోవాలని ఆలోచన ప్రభుత్వానికి ఉంది. వారి అభివృద్ధి కొరకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారు సమగ్రాభివృద్ధి సాధించి దారిద్ర్య రేఖ పైకి తీసుకురావడానికి, నాగరిక ప్రపంచంతో సమానంగా తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః మంత్రిగారు ట్రైబల్సు గురించి చెప్పారా, చెంచుల గురించి చెప్పారా? రు.40 కోట్లు కేవలం చెంచులకు ఖర్చు చేశారా? ట్రైబల్సులో ఎరుకల, సుగాలి, లంబాడా వారు బాగానే ఉన్నారు. రు.40 కోట్లు ఎవరికి ఖర్చు పెట్టారు?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః యానాది , ఎరుకల, లంబాడాలకు సెపరేట్ ఐటిడిఎ లేదని సభ్యులు తెలుసుకోవాలి. వారి కోసం ఇప్పటి వరకు రు.46 కోట్లు ఖర్చు పెట్టాము. 2005-06లో రు.30.3 కోట్లు ట్రైబల్సు అభివృద్ధి కొరకు ఒక సంవత్సరం ఖర్చు పెట్టడానికి నిర్ణయం తీసుకుంది. బడ్జెట్‌లో పెట్టింది. దానిలో డీటెయిల్డ్‌గా ఇచ్చాము. వారికి జబ్బులు వస్తున్నాయి. అడవులలో ఉంటున్నారు. గ్రామాలకు సుదూరంగా ఉంటున్నారనే ఉద్దేశ్యంతో పిటిజి ట్రైబ్స్‌కు 9 పిహెచ్‌సిలు మంజూరు చేశాము. దానికి సంబంధించి డిసెంబర్ , 2004లో ఉత్త్వర్వులు ఇచ్చి 5 పిహెచ్‌సిలు ప్రారంభించాము. మిగిలినవి త్వరలో ప్రారంభించడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం వారి యొక్క అభివృద్ధికి పాటుపడుతుందని తెలియ చేస్తున్నాను.

## సినిమా పరిశ్రమలో పైరసీని అరికట్టుట

ప్రశ్న నెం .99(1884)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) - గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ. రాష్ట్రంలోని సినీ పరిశ్రమ పైరసీ కారణంగా భారీ నష్టాలకు గురవుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. ఈ పైరసీ నివారణకు పరిశ్రమ ఆందోలన చేస్తు న్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ.  అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలు ఏమిటి?

ఈ. తెలుగు సినీ పిరిశ్రమకు సబ్సిడీలను ప్రకటించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**ముఖ్యమంత్రిగారి తరపున టూరిజమ్ శాఖామాత్యులు (శ్రీమతి జె. గీతారెడ్డి)ః**

అ. అవునండీ, హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ విషయమై ప్రభుత్వానికి విజ్ఞాపన సమర్పించింది. వీడియో పైరసీని అరికట్టడానికి ప్రభుత్వం అవసరమైన చర్య తీసుకున్నది.

ఆ. అవునండీ.

ఇ. వీడియో పైరసీని అరికట్ట డానికి 1993, వీడియో క్యాసెట్ రికార్డర్ల /క్రమబద్ధీకరణ/ చట్టం ద్వారా టెలివిజన్ స్క్రీన్‌పై ఆంధ్ర ప్రదేశ్ చలన చిత్రాల ప్రదర్శనకు సవరణను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వ సమ్మతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను వారికి పంపించింది.

ఈ. సబ్సిడి పథకం ఇప్పటికే ఉన్నది.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ)ః అధ్యక్షా,  ఇదే ప్రశ్న టిడిపి తరపున కూడా ఇవ్వడం జరిగింది.  రాష్ట్రంలో వీడియో పైరసీ ఎక్కువగా ఉంది.  దాని వల్ల సినిమా రంగానికి నష్టం జరుగుతుంది.  ఈ ప్రశ్నలో కిషన్ రెడ్డిగారి పేరు మాత్రమే ఉంది.  ఫస్టు టైమ్ కూడా  మీ దృష్టికి తెచ్చాము.  ఇది రెండవసారి .  లాస్ట్‌టైమ్ ఇచ్చినవి ఈ సెషన్‌కు వచ్చాయి.

మిస్టర్ స్పీకర్ః ఐ విల్ వెరిఫై.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు తెలుగు సినీ పరిశ్రమ పూర్తిగా అభద్రతా భావంతో ఉంది.  లక్షలాది మంది కార్మికులు ఈ పరిశ్రమలో ఉన్నారు.  సినిమా షూటింగులో, సినిమా థియేటర్సులో , పబ్లిసిటీ సాధనాల ద్వారా లక్షలాది మంది కార్మికులు  ఈ ఇండస్ట్రీ మీద ఆధారపడి జీవిస్తున్నారు.  సుమారు రు.200 కోట్లు ప్రతి సంవత్సరం  ఈ పరిశ్రమ మీద పెట్టుబడి పెడుతున్నారు. ప్రతి సంవత్సరం సినిమా పరిశ్రమ ద్వారా  ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్, సర్వీస్ టాక్స్, సేల్స్ టాక్స్ రకరకాలుగా కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి వస్తున్నాయి.  ఈ పైరసీ వల్ల సినిమాలు ఎక్కువ రోజులు ఆడడం లేదు.  దాని వల్ల వారు ఎక్కువగా నష్టపోతున్నారు.  ప్రభుత్వం కూడా నష్టపోతుంది.  దీనికి సంబంధించి  ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు.  అవసరమైతే ఈ చట్టంలో  మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రిగారికి చెబితే  ముగ్గురు ఆఫీసర్లతో, సినిమా పరిశ్రమ వారితో ఒక కమిటీ వేస్తామన్నారు.  ఆ కమిటీ వేశారా?  ఇటీవల తమిళనాడు ప్రభుత్వం చిన్న బడ్జెట్  సినిమాలను ప్రోత్సహించడం కోసం  నాలుగు వారాలు ట్యాక్సు హాలిడే ప్రకటించింది. మన ప్రభుత్వం కూడా అలాగే ఇవ్వాలని ఫిల్మ్ ఛాంబర్సుకు రెక్వెస్ట్ చేశారు.  దాని గురించి ఆలోచన చేశారా?  సినిమా షూటింగ్సుకు సంబంధించి  అనేక డిపార్ట్‌మెంట్సు వారితో ఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుంది.  దీనికి సింగిల్ విండో సిస్టమ్, టూరిజమ్ స్పాట్సు తీయాలంటే వాళ్ల పర్మిషన్, పోలీసుల పర్మిషన్, ట్రాఫిక్ వారి పర్మిషన్ తీసుకోవలసి వస్తుంది.  దానిని సింగిల్ విండో సిస్టమ్ చేయాలని ముఖ్యమంత్రిగారిని  అడిగారు.  దాని గురించి ఆలోచన చేశారా?  టూరిజమ్ స్పాట్సుకు విపరీతంగా రేట్లు పెంచుతున్నారు.  ఈ రోజు వాటికి రు.5 వేలుంటే, రేపు వాటి ధర రు.20 వేలు ఎల్లుండి రు.30 వేలుంటుంది.  సినిమాలను ప్రోత్సహించాలి.  మనకు డబ్బులు అనేక రకాలుగా  వస్తున్నాయి. కాబట్టి ఆ రేట్సు తగ్గించే ప్రతిపాదన ఉందా?  పైరసీకి పాల్పడుతున్న వ్యక్తుల మీద, సంస్థల మీద చర్య తీసుకోవాలని

ముఖ్యమంత్రిగారికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. చట్టంలో మార్పులు తీసుకువస్తామన్నారు. ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నారు? వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఏరకమైన చర్యలు తీసుకుంటుంది?

డా. జె. గీతారెడ్డిః నా సమాధానంలో ఉంది. ఏమి చర్యలు తీసుకుంటున్నామంటే ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని ఛీఫ్ సెక్రటరి ఆధ్వర్యంలో కమిటీ వేశారు. దానిలో ప్రిన్సిపల్ సెక్రటరి హోమ్, సెక్రటరి – ఇన్ఫర్మేషన్ సభ్యులు . ఆ ప్రతిపాదనలు వచ్చిన తరువాత దాని గురించి కూలంకషంగా చర్చలు జరపబోతున్నారు. 9వ తేదిన సి.ఎస్. ఆధ్వర్యంలో మీటింగు జరిగింది. మేము పంపించిన డ్రాఫ్ట్ బిల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఆమోదం పొంది రావాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి కాంకరెన్సు వస్తే ఈ సెషన్‌లో బిల్ ప్రవేశ పెట్టి పాస్ చేయించాలని చిత్తశుద్ధితో ఉన్నాము.
ఉ.10.30

అధ్యక్షా, సినిమా ఇండస్ట్రీని ఆదుకోవాలని ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యలు ఇవి. టూరిజం షూటింగ్స్‌కు గాని, స్పాట్స్‌కు గాని అని మీరంటున్నారు. అవన్నీ మీరు ఇచ్చిన సమస్యలన్నింటినీ సమగ్రంగా చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో కమిటీ వేశారు. కాబట్టి వారు ఇవన్నీ చర్చిస్తున్నారు. తొందరలోనే రిపోర్టు వస్తుంది. మాకు నివేదిక వస్తుంది. వచ్చిన తరువాత ఏమి యాక్షన్ తీసుకోవాలనేది ఆలోచిస్తాము. ఈ విషయంగా చాలా సానుకూలంగా, బై సింపతీగా ప్రభుత్వం స్పందించినది. సబ్సిడీ గురించి మీరు చెప్పారు. సబ్సిడీ గురించి చెబుతూ తమిళనాడులో సబ్సిడీ ఇస్తున్నారని చెప్పారు. మన దగ్గర ఆల్‌రెడీ సబ్సిడీ వుంది. తెలుగు ఫిల్మ్ సబ్సిడీలో గుడ్ ఫిల్మ్స్ కమిటీ వుంది. ఆ గుడ్ ఫిల్మ్స్ కమిటీ వారు చర్చించి, మనకు నివేదిక ఇచ్చిన తరువాత రెండు తెలుగు చలన చిత్రాలకు మేము పది లక్షల రూపాయల చొప్పున అవార్డ్ ఇస్తున్నాము. మేము చేసేది చెబుతున్నాము. ఆల్‌రెడీ చేస్తున్నాము. చిల్డ్రన్స్ ఫిల్మ్స్ గురించి సబ్సిడీ వుంది. చిల్డ్రన్స్ ఫిల్మ్స్‌లో కూడా ఫిల్మ్ ప్రొడక్షన్‌కి సంబందించి ఎవరైనా చిల్డ్రన్స్ ఫిల్మ్స్ తీస్తామంటే ప్రొడక్షన్‌కు ఇరవై లక్షల రూపాయలు ఇస్తున్నాము. అందులో గుడ్ ఫిల్మ్స్ కమిటీ వారు ఈ ఫిల్మ్స్ బాగున్నాయంటే దాదాపు ఆరు ఫిల్మ్స్‌కి ఇంకొక పదిహేను లక్షలు అవార్డ్‌గా ఇస్తున్నాము. ఒక్క చిల్డ్రన్స్ ఫిల్మ్స్ వారికే ముప్పయి అయిదు లక్షల రూపాయల వస్తుంది. అలాగే తెలుగు ఫిల్మ్స్, చలనచిత్ర ఫీచర్ ఫిల్మ్స్‌కి పది లక్షల రూపాయలు ఇస్తున్నాము. ఈ చిల్డ్రన్స్ ఫిల్మ్స్‌కి సబ్సిడీ మన దేశం మొత్తం మీద మన రాష్ట్రంలోనే ఇస్తున్నామనే ఒక మంచి వార్త కూడా చెబుతున్నాను. We have initiated it తరువాత కర్నాటక వస్తుంది. మొట్టమొదట్లో చిల్డ్రన్స్ ఫిల్మ్స్‌కి సబ్సిడీ ఇచ్చింది మన రాష్ట్రమే అని మీకు గుర్తు చేస్తున్నాను. మేము అనేక కార్యక్రమాలు చేపట్టేటప్పుడు ఫిల్మ్ ఇండస్ట్రీ పట్ల మాకు ఎంతో సానుభూతి వుందని, వారిని ఆదుకోవాలని మాకు వుందని చెప్పి గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఏదైతే కమిటీని వేశారో, అది ఈ యొక్క పైరసీకి సంబంధించినటువంటి ప్రధానమైన విషయం. ఇప్పుడు షూటింగ్స్‌కు సంబంధించి సింగిల్ విండో సిస్టం గాని లేక కార్మికులకు సంబందించి గాని అన్నీ కమిటీ పరిధిలో చర్చిస్తున్నారా? అనేది మాకు కావాలి. చీఫ్ సెక్రటరీ గారి నాయకత్వంలోని కమిటీలో ఈ విషయాలన్నీ చర్చిస్తున్నారా? లేక పైరసీకి సంబంధించిన ఒక్క విషయమునే చర్చిస్తున్నారా? అనే విషయమునకు సంబంధించి క్లారిఫికేషన్ కావాలి.

డా.జె. గీతారెడ్డి : అధ్యక్షా, నేను చెప్పేటప్పుడు గౌరవ సభ్యులు సరిగా వినలేదేమో. ఒక్క పైరసీకి మాత్రమే సంబందించి కాకుండా ఎంటర్‌టెయిన్‌మెంట్ ట్యాక్స్, స్లాబ్ సిస్టం, మెయింటెనెన్స్ ఆఫ్ ఫిల్మ్ థియేటర్స్, సినిమా హాల్స్ అన్నీ కూడా వారు చర్చించారు. దీనిలో ఇండస్ట్రీ మెంబర్స్ కూడా వున్నారు. ప్రెసిడెంట్ ఆఫ్ ఏ.పి.ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్, ఎక్స్‌పర్ట్స్ అండ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మొదలైన వారు సభ్యులుగా వున్నారు. దాదాపు పదిహేను సమస్యల పైన వీరు చర్చించారు. అందులో ఇవన్నీ కూడా భాగంగా వున్నాయని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

## వరంగల్‌లో ప్రభుత్వ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం. 100 (2272)

సర్వశ్రీ టి. వెంకట రావు (గుంటూరు 2), కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వరంగల్లులోని సర్వే నెం. 54/1, 54/2 లోని రూ.10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రయివేటు వ్యక్తులు ఆక్రమించుకున్న విషయం వాస్తవమేనా:

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు ):**

అ) డ్రైవర్ల అసోసియేషన్‌కు చెందిన ఇండ్ల స్థలాల ప్రతిపాదన పెండింగులో వుంది. పూర్వానుమతి లేకుండా ఈ భూమిని డ్రైవర్లు స్వాధీనం చేసుకోవడం అయింది.

(ఆ) కలెక్టరు ఈ విషయమై సమగ్ర విచారణను నిర్వహిస్తున్నారు.

శ్రీ టి. వెంకట రావు : అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు వారి సహజ ధోరణిలో అవును, కాదని క్లుప్తముగా సమాధానం చెప్పడం జరిగింది. ఈ శాసనసభలో ఎన్నో ప్రశ్నలు అడగడం జరుగుతుంది. అధికారులు వస్తున్నారు, ఏదో కంటితుడుపు చర్యగా సమాధానం చెబుతున్నారు. అధికారుల పైన మంత్రుల మంచితనమో, ప్రభుత్వం యొక్క మంచితనమో ఎవరైతే అవినీతికి పాల్పడుతున్నారో, గ్రేట్ క్రైంకి పాల్పడుతున్నారో వారి పైన చర్యలు తీసుకోవడం లేదు. పేపర్ల మీద కార్యక్రమాలు జరుగుతున్నాయి గాని ప్రాక్టికల్‌గా వారి మీద చర్య తీసుకోవడం లేదు. మేము ఇంత శ్రమను, సమయాన్ని వెచ్చించి ప్రశ్నలు అడుగుతున్నాము. వారిమీద ఏ విధమైన చర్యలూ తీసుకోవడం లేదు. వరంగల్‌లో కెయుసి, ఆర్ఏసి.,లను కలిపే వడ్డేపల్లి 100 అడుగుల రోడ్డులో ఇరువైపులా కబ్జాదారులు పది కోట్ల రూపాయల విలువైన భూమిని అన్యాక్రాంతము చేశారు. అలాగే హనుమకొండలో వడ్డేపల్లి సర్వే నెం. 54/1, 54/2 పరిధిలో ఐదున్నర ఎకరాలకు ఏలాంటి అనుమతులు లేకుండా ఆక్రమణలకు గురయ్యాయి. దీని విలువ కూడా దాదాపు పది కోట్ల రూపాయలు వుంటుంది. అక్కడ స్థానికంగా వున్న రెవిన్యూ అధికారుల ప్రమేయం లేకుండా, రెవిన్యూ అధికారుల ప్రోద్బలం లేకుండా, వారి నుండి ఎటువంటి అనుమతులూ మంజూరు కాకుండా, కాగితాలు లేకుండా, ప్రయివేటు వ్యక్తులు చాలా స్పష్టముగా రిజిస్ట్రేషను చేయించుకున్నారు. మరి వారి పైన ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? గౌరవ మంత్రివర్యులు డ్రైవర్స్ అసోసియేషన్‌కి ఇచ్చారని చెప్పారు. డ్రైవర్స్‌కి ఇచ్చింది కూడా ఇప్పుడు వారిని ఖాళీ చేయించడం జరిగింది. ప్రెజెంట్ మార్కెట్ ధరలతో ఇవ్వమని వారికి చెప్పారు. 1984లో అక్కడి డ్రైవర్స్ అసోసియేషన్‌కి అక్కడి ల్యాండ్ కేటాయించడం జరిగింది. ఆ రోజు వున్న ధర అయితే వారు కట్టగలరు గాని, పేదలైన వారు ప్రస్తుతమున్న మార్కెట్ ధర ఎలా కడతారు? ఈ రెండు ప్రాంతాలలో మొదటి నుండీ కూడా భూములు అన్యాక్రాంతము అయినవి. ఇల్లీగల్‌గా రిజిస్ట్రేషన్ అధికారులే రిజిస్టర్ చేస్తున్నారు. ఎటువంటి పట్టాలు, డాక్యుమెంటేషన్ లేకుండా ఈ విధంగా రిజిస్ట్రేషన్ అధికారులే రిజిస్టర్ చేస్తున్నారు. రిజిస్టర్ చేస్తున్న సంబంధిత రెవిన్యూ అధికారుల పైన ఏ విధమైన చర్యలు తీసుకుంటారని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సభ్యుల ఆవేదన అర్థం అయింది. మొదటిది తప్పు చేసిన అధికారుల మీద చర్య తీసుకోమని. రెండవది ఈ సంఘములో సభ్యత్వం లేది డ్రైవర్లు కూడా ఈ స్థలాలు కలిగివున్నారని, దీని మీద ఎటువంటి యాక్షన్ ఇనీషియేట్ కాలేదని. తామందరికీ స్థలాలు కేటాయించమని 1984లో డ్రైవర్ల సంఘం ఇచ్చిన విజ్ఞాపన ప్రభుత్వం వద్ద వున్నది. దీని మీద ప్రజాభ్యజోష ప్రాసెస్ కంప్లీట్ కాకుండానే సదరు సంఘం ఆక్రమించుకోవడం జరిగింది. ఈ సంఘములో వున్న ఇరవై మూడు మంది డ్రైవర్లు ఇళ్లు కట్టుకున్నారు. డ్రైవర్లు కానటువంటి వారు, సంఘములో సభ్యత్వం లేని వారు కొన్ని ప్లాట్లు తీసుకున్నట్లుగా సమాచారం వుంది. ఈ సమాచారం మేరకు జిల్లా యంత్రాంగము చేసిన పని ఏమిటంటే మొట్టమొదట సంఘములో సభ్యత్వం లేని సభ్యుల తాలూకా స్థలాన్నంతా తిరిగి వాపసు తీసుకోవడం జరిగింది. ఇరవై మూడు మంది డ్రైవర్లు ఇప్పటికి ఇళ్ల నిర్మాణాలు చేసి వున్నారు. దీనిలో బాధ్యులైన సంబంధిత సీనియర్ అసిస్టెంట్, విలేజ్ సెక్రటరీ, యంఆర్ఓ., మీద చర్యలు ఇప్పుడే మొదలయ్యాయి. కలెక్టరు గారు ఎంక్వయిరీ ఆర్డర్ చేశారు. డిశెంబరు 31వ తేదీన ఎంక్వయిరీ ఆర్డర్ చేశారు. సంబంధిత జాయింట్ కలెక్టర్ దీనికి ఎంక్వయిరీ అధికారిగా వున్నారు. ఎవరైతే బాధ్యులుగా వున్నారో వీరందరి మీదా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రెండవదేమిటంటే ఫర్దర్‌గా రిజిస్ట్రేషన్ జరుగకుండా వుండేదానికి కలెక్టర్, వరంగల్ ఇప్పటికే రిజిస్ట్రేషన్ అధికారులకు ఒక ఇంటిమేషన్ ఇచ్చారు. ఇది కాకుండా తెలంగాణాలో వున్న తెలంగాణా యాక్ట్ 166-బి ప్రకారం ఏవైనా ఇటువంటి నమోదు జరిగినప్పుడు గవర్నమెంట్ alienation ఇవ్వకుండా నమోదు జరిగితే అది రెస్యూమ్ చేసుకొనేటటువంటి అవకాశం చట్టాలలో వుంది. ఆ ప్రతిపాదనను ఇప్పుడు వున్న యంఆర్ఓకు, కలెక్టరుకు పంపించడం జరిగింది. అందుచేత ప్రభుత్వ భూమి కనుక వుంటే మరలా రికార్డులలో నమోదు చేసే కార్యక్రమం జరుగుతుంది. ఇంకొక విజ్ఞాపన కూడా వుంది. డ్రైవర్లకు తక్కువ రేటుకు కన్సిడర్ చేస్తారా,లేదా అన్నదే విజ్ఞాపన అనుకుంటాను. తప్పనిసరిగా అట్లాంటి విజ్ఞాపన వుంటే జిల్లా స్థాయిలో కలెక్టరుకు, ఇక్కడైతే రెవిన్యూ అధికారులకు అందజేస్తే దానిని పరిశీలిద్దాము. వారు కూడా స్వల్ప ఆదాయం కలిగిన ఉద్యోగులు కనుక గవర్నమెంట్‌లో వున్న పాలసీ ప్రకారం వారికి ఇచ్చేది పరిశీలన చేద్దాము. ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్లు నిర్మించాలన్న దానిలో ప్రభుత్వం చాలా లిబరల్‌గా వుంది. చాలా సంఘాలకు చేశాము. ఈ జిల్లాకు కూడా కన్సిడర్ చేద్దాము.

శ్రీ టి. వెంకట రావు : అధ్యక్షా, ప్రభుత్వ భూములను మైనరు బాలురు, మైనర్ల పేరుతో కూడా రెవిన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ అధికారులు రిజిస్టర్ చేయడం జరిగింది. దీని పైన మంత్రిగారు ఎందుకు వివరించలేదు. నా దగ్గర దీని గురించి స్పష్టమైన ఆధారాలు వున్నాయి. దీని గురించి ప్రకటన చేయాలి. కేవలం చిన్న అధికారుల పైన, విలేజ్ సెక్రటరీ పైన, యంఆర్వో., పైన చర్య తీసుకుంటామని అన్నారు గాని దీనికి బాధ్యులైన ఉన్నతాధికారుల పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. దీనికి స్పష్టమైన సమాధానం, సూటిగా సమాధానం కావాలి. సభను తప్పుదోవ పట్టించగూడదు. సభకు స్పష్టమైన సమాధానం, ఎస్యూరెన్స్ ఇవ్వాలి. ఇరవై కోట్ల రూపాయల విలువ కలిగిన భూమి ఇది. డ్రైవర్లకు ఇచ్చేందుకు మేము అనుకూలంగానే వున్నాము. కాని ప్రైవేటు వ్యక్తులు ఈ భూమిలో అపార్ట్‌మెంట్స్ కడుతున్నారు. ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ భూములు ఎలా రిజిస్టర్ చేస్తారు? ఈ విషయాలకు సంబంధించి సూటిగా సమాధానం చెప్పమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : సూటిగా జవాబు మీకు చెప్పరు, నా ద్వారా మీకు చెబుతారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఒక ప్రభుత్వ భూమి ఎలీనియేట్ అయిన తరువాత రికార్డులలో యంఆర్ఓ., నమోదు చేస్తారు. అంటే ప్రభుత్వ భూమి ప్రజాభ్యజు కాకుండానే రికార్డులలో నమోదు చేసి యంఆర్ఓ., తప్పు చేశాడు. అందుచేత ఉన్నతాధికారులకు దీనిలో సంబంధము వుండదు. నమోదు చేసిన తరువాత ఫిర్యాదు వచ్చింది. అది రెక్టిఫై చేసుకొనే అవకాశం కూడా ఉన్నతాధికారులకు జిల్లా స్థాయిలోనే వుంది. ఆ ప్రతిపాదనను యంఆర్ఓ.,కు కూడా ఇప్పుడు పంపించారు. అందుచేత ఆ భూమిని ప్రభుత్వ భూమి అని మరలా నమోదు చేయడం జరుగుతుంది. రెండవది ఈ సంఘములో సభ్యత్వం లేని వారు

ఇతరులు ఎవరైనా వుంటే ఇప్పటికే వారిని తొలగించి రెస్యూమ్ చేసుకోవడం జరిగింది. ఈ సభ ద్వారా ఇస్తున్న ఎస్యూరెన్స్ ఏమిటంటే ఈ సంఘములో సభ్యులు కాని వారు ఎవరైనా వుంటే వారిని తీసుకోవడం జరుగుతుంది. డ్రైవర్ల సంఘం ద్వారా మరలా విజ్ఞాపన ఇవ్వమనండి. అది రాష్ట్ర వ్యాప్తముగా వుండేటటువంటి విధానపరమైన నిర్ణయం కనుక అన్ని జిల్లాలలో ఎలా చేస్తామో, వీరిని కూడా కన్సిడర్ చేయడానికి పరిశీలించడం జరుగుతుంది.

ఉ.10.40

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## కార్మిక సంక్షేమ నిధితో కార్మిక సంక్షేమ కార్యాలయ నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.100-ఎ(2732-డి)

Sarvasri P. Janardhana Reddy (Khairtabad), P.Sambasiva Raju (Sathivada), S. Chandrasekhar (Palair), Ch. Ramachandar Reddy (Adilabad) -Will the Minister for Labour and Employment be pleased to state:

a) whether it is a fact that the Labour Welfare Office/Guest House has been constructed from the funds of Labour Welfare;
b) whether the rent is being paid by the Labour Welfare Office; and
c) whether there are any proposals to construct office buildings for the Director of Factories, Director of Boilers, Director of Courts, Director of ESI etc., in the same premises?

**MINISTER FOR LABOUR AND EMPLOYMENT (SRI G. VINOD):**

a) Yes. Sir.
b) No. Sir, and
c) No. Sir.

శ్రీ పి. జనార్థన రెడ్డి: అధ్యక్షా, లేబర్ వెల్ఫేర్ ఫండ్ అనేది కార్మికుల చేత, యజమానుల చేత డబ్బు కాంట్రిబ్యూట్ చేయబడినది. ఆ డబ్బు వల్ల కార్మికుల పిల్లలకు గాని కార్మికులు అనారోగ్యానికి గురైనప్పుడు వారికి స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది లేదా, వారి వెల్ఫేర్ యాక్టివిటీస్‌కి ఖర్చుపెట్టాలని నిర్ణయించడం జరిగింది. 1991లో ఈ బోర్డ్ మొట్టమొదటి సారిగా కాన్స్‌టిట్యూట్ చేయబడింది. లేబర్ డిపార్ట్‌మెంట్‌లో కార్మికులు వివిధ జిల్లాలు నుండి హైదరాబాద్ సిటీకి వచ్చినప్పుడు వారు ఉండడానికి స్థలం లేకపోయింది. హోటల్స్‌కి వెళ్లి వారు ఉండాలంటే ఎక్కువ రెంట్ చెల్లించవలసి వస్తోంది. ఆ రోజులలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అంజయ్య గారి పేరు మీద వెల్ఫేర్ గెస్ట్ హౌస్ కట్టించడం జరిగింది. అక్కడ నామినల్‌గా ఛార్జెస్ వేసేవారు. లేబర్ వెల్ఫేర్ కమీషనర్ ఆఫీసు, అన్ని బిల్డింగ్స్ రెంటెడ్ బిల్డింగ్స్‌లో ఉండేవి. అటువంటిది ... అద్దె చెల్లించాలి లేబర్ వెల్ఫేర్ బోర్డుకు అని చెప్పడం జరిగింది., చెల్లించినట్లయితే కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్స్ కాని, కార్మికుల వెల్ఫేర్ యాక్టివిటీస్‌కు డబ్బు ఖర్చు పెట్టాలని నిర్ణయం తీసుకోడం జరిగింది. కార్మికుల కోసం టి.అంజయ్య భవన్ కట్టించారో దానిని కూల గొట్టిన విషయం వాస్తవమేనా? అంతేకాకుండా ఈ డబ్బుతో కొన్ని బ్యాంకులలో డిపాజిట్ చేయడం కాని, కొద్ది మంది ఆ రోజులలో ఉన్న మంత్రులు ఫర్నీచర్ కొనడం కాని, కార్లు కొనడం కాని ఇలా వారి వెల్ఫేర్ యాక్టివిటీస్ కోసం ఖర్చుబెట్టిన విషయం వాస్తమా, కాదా? ఈ లేబర్ వెల్ఫేర్ ఫండ్ మిస్ యూస్ చేయడం జరిగింది. ఎంత డబ్బు లేబర్ వెల్ఫేర్ ఫండ్‌లో ఉంది, ఏ బిల్డింగులు కట్టించారు. అసలు ఉద్దేశ్యమేమిటంటే, అన్ని బిల్డింగ్స్ ఒక దగ్గరే ఉండి, ఎవరైనా లేబర్ వచ్చినప్పుడు ఏ పని ఉన్నా, ఇ.ఎస్.ఐ పని ఉన్నా, డైరక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్‌తో పని ఉన్నా, పి.ఎఫ్ పని ఉన్నా, లేబర్ కోర్టు కూడా అక్కడ ఉండాలని భవన నిర్మాణం చెయ్యాలని ఒక నిర్ణయం తీసుకోడం జరిగింది. అది ఆగిపోయింది. తెలుగుదేశం

వచ్చిన తరువాత ఫర్ధర్‌గా ఏమి చెయ్యలేదు. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఈ బిల్డింగ్‌ని కూలగొట్టిన విషయం వాస్తవమేనా? ఎందుకు కూలగొట్టవలసి వచ్చింది?

శ్రీ జి. వినోద్: అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని ప్రశ్నలు వేసారు. ప్రత్యేకంగా ఈ గెస్ట్‌హౌస్ .. 1990లో ఈ వెల్ఫేర్ బోర్డ్ కాన్‌స్టిట్యూట్ అయ్యింది. ఈ బిల్డింగ్‌ని, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ వాళ్ల డబ్బుతో కట్టారు, కట్టిన తరువాత వాళ్లు రెంట్‌కి ఇచ్చారు. టు డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ అండ్ డెప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్, రంగారెడ్డి అండ్ హైదరాబాద్ అండ్ రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్. వాళ్ల కోసం కట్టిన తరువాత ఒక ప్లాన్ రెడీ అయ్యింది. 3,4 portions they were supposed to take up. ఇదొక పోర్షన్ ప్రిపేర్ చెసి, కమీషనర్ ఆఫ్ లేబర్ హౌస్ ఇన్ అంజయ్య భవన్, గెస్ట్ హౌస్ కూడా ప్రిపేర్ చేసి, కార్మికుల కోసం ఏమేమి ఫెసిలిటీస్ అవసరమున్నాయో, we are still providing that service. కార్మికుల కోసం, వారి పిల్లల కోసం ఏమేమి అవసరమున్నాయో అవి కూడా మేము ప్రొవైడ్ చేస్తున్నాము ఈ వెల్ఫేర్ బోర్డు ద్వారా. As of now, ఇప్పుడు మా దగ్గర 12 కోట్ల రూపాయలు కమర్షియల్ బ్యాంక్స్‌లో డిపాజిట్స్ ఉన్నాయి ..వెల్ఫేర్ బోర్డ్‌లో. ఈ పోర్టికో డిమాలిష్ అయ్యిందని సభ్యులు చెప్పారు, అది కన్‌స్ట్రక్షన్ సరిగ్గా కాలేదు. ఆ పోర్టికో has some problem. అది ఒక డేంజరెస్ సిచ్యుయేషన్‌లో ఉంది. అందుకోసం దానిని we got it broken and it is now being repaired. ఇది ఆల్‌రెడీ మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లకి ఇచ్చేసాము. They are taking appropriate steps to re-construct the portico as early as possible.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : ఆ పోర్టికో మున్సిపల్ కార్పొరేషన్ వారు చెబితే కూలగొట్టారా? అది కొత్త బిల్డింగ్. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించడం జరిగింది. అక్కడ ఫౌంటెయిన్ కూడా తీసేసారు, ఇంత పెద్ద బిల్డింగ్ కట్టినప్పుడు కూలనిది, పోర్టికో ఏ విధంగా కూలుతుంది? అసలు కూలగొట్టడానికి ఉద్దేశ్యం ఏమిటి? కార్మి కుల కోసం వదిలేసి... ఈనాడు బిల్డింగ్ కట్టిన తరువాత బిల్డింగ్ కూలగొటి మళ్లీ అదే డబ్బుతో కట్టడం అంటే ఎంత వరకు న్యాయం? 12 కోట్ల రూపాయలు కమర్షియల్ బ్యాంక్స్‌లో డిపాజిట్ చేసేదాని కన్నా వర్కర్స్ ఫెసిలిటీస్ కోసం ఈ బిల్డింగ్ ఎందుకు కట్టకుండా వదిలేసారు? వర్కర్స్ అందరూ ఒక దగ్గరే ఉండేవారు కదా ! గత ప్రభుత్వంలో డబ్బు మిస్‌యూజ్ అయ్యింది, విజిలెన్స్ ఎంక్వయిరీ వేస్తారా?

శ్రీ జి. వినోద్ : అధ్యక్షా, గత ప్రభుత్వంలో there were certain decisions relating to Hall which was supposed to be set up in Sithaphal Mandi. లేబర్ వెల్ఫేర్ బోర్డు వాళ్లు కళ్యాణమండపం కట్టిద్దామనుకున్నారు. కాని for the reasons best known వాళ్లు ఆర్ అండ్ బి వాళ్లకు డిపాజిట్ చేశారు. They are supposed to construct. ఈ బిల్డింగ్ కన్‌స్ట్రక్ట్ అయిన తరువాత they found loop-holes in the portico. Since it was not standing well, they wanted to remove it. The Municipal Authorities have also confirmed that the quality of construction was not good and therefore, it was demolished. As regards expenditure, it has been spent according to the Board's approval. The Board had a meeting in January and the Board resolved to take steps and all the steps were meant for the welfare activities only.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : లేబర్ వెల్ఫేర్ యాక్టివిటీస్‌కి చేస్తే 12 కోట్ల రూపాయలు ఎట్లా డిపాజిట్ అయి ఉంటాయి? బిల్డింగ్స్ కట్టాలని నిర్ణయం తీసుకున్నారు. పోర్టికో కూలగొట్టారు. మున్సిపల్ వాళ్లు కూలగొట్టమని నోటీస్ ఇచ్చారా?

శ్రీ జి. వినోద్ : ఈ పోర్టికో ఎందుకు డెమాలిష్ చేశారంటే, quality of construction was not good. There was a leakage in the portico. In the interest of safety of the people entering into the building, steps have been taken to demolish it.

## ఎస్.టి.నివాసాలను, తండాలను గ్రామ పంచాయితీలుగా ప్రకటించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.100–బి(2730-ఐ)

శ్రీ గోవింద్ నాయక్ – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో సాధారణ ప్రాంతాలలో 500 జనాభా కంటే ఎక్కువగా ఉన్న ప్రాంతాలను, షెడ్యూలు ప్రాంతాలలో జనాభా 250 కంటే ఎక్కువగా జనాభా ఉన్న అన్ని ఎస్.టి జనావాసాలు, తాండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ. లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు (ముఖ్యమంత్రి తరపున)(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్)**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. షెడ్యూలు ప్రాంతాలు మినహా, గ్రామ పంచాయతీల తదుపరి విభజనపై పూర్తి నిషేధాన్ని విధిస్తూ 12.10.2001 తేదీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి (పంచాయతీలు .4) శాఖ, ఆర్.టి.నెం. 1634 జి.ఓలో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

శ్రీ ఎ. గోవింద్ నాయక్: అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు గిరిజనులకు 6 నుండి 7 శాతం ఉద్యోగాలలో గాని విద్యలో గాని ఫండ్స్ కేటాయించింది. అదే విధంగా తెలంగాణా కూడా వస్తే 7 నుండి 13 శాతానికి పెరిగే గొప్ప అవకాశం కలుగుతుంది. ఈనాడు 7 శాతం మాకు హక్కు ఉంది. నేను ఇప్పుడు స్పెసిఫిక్‌గా రెండు ప్రశ్నలు అడుగుతాను. మంత్రి గారు జవాబు చెబుతూ గ్రామ పంచాయతీల తదుపరి విభజనపై పూర్తి నిషేధాన్ని విధిస్తూ 12.10.2001 తేదీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి (పంచాయతీలు .4) శాఖ, ఆర్.టి.నెం. 1634 జి.ఓలో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని అన్నారు.
ఉ. 10.50

అది విరమించుకునే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా? రెండోది. ఏజెన్సీ ఏరియాలలో రెండు రకాల ఏరియాస్ ఉంటాయి. అవి ఏవయితే ఉన్నాయో, వాటికి పాప్యులేషన్ బేసిస్ మీద డెవలప్‌మెంట్ కోసం ఫండ్స్ రిలీజ్ చేయడం జరుగుతూ ఉంటుంది. దురదృష్టవశాత్తు ప్లెయిన్ ఏరియాలలో, నాన్ ఏజెన్సీ ఏరియాలలో ఒక్కొక్క గ్రామంలో 10, 15 గిరిజన హామ్లెట్స్ ఉంటాయి. ఫండ్స్ వచ్చే వాటిని మెయిన్ విలేజెస్‌కే వాడుకుంటూ ఉంటారు. 10 నుంచి 15గా ఉండే ఈ హ్యామ్లెట్స్‌లో 500, 300, 200 ఈ రకంగా జనాభా ఉంటుంది. వీటికి ఒక్క రూపాయి కూడా యుటిలైజ్ కావడం లేదు. రోడ్డు, డ్రెయిన్స్, ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ ట్యాంక్స్, స్కూల్స్, డి.ఆర్.డి.ఎ ద్వారా బిల్డింగ్స్, ఫెయిర్ ప్రైస్ షాప్స్, హౌసింగ్ ఏ ఒక్కటీ కూడా ఈ హ్యామ్లెట్స్‌లో డెవలప్ కాకుండా ఉన్నాయి. స్వయంగా గిరిజన శాఖ మంత్రిగారి ఏరియాలోనే ఎన్నో గిరిజన గ్రామాలలో తండాలు ఉన్నాయి. అవి అభివృద్ధికి నోచుకోని పరిస్థితి ఉంది కనుక వాటిని గ్రామపంచాయతీల హోదా కల్పిస్తే తప్ప డెవలప్ అయ్యే అవకాశం లేదు కనుక దయచేసి ప్రభుత్వం స్పందించి తప్పకుండా అందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. గిరిజన శాసన సభ్యులకు వారి ఉద్దేశం క్లియర్‌గా చెప్పే అవకాశం ఉంది కనుక మరొకరికి తమరు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఆ రకంగా అవకాశమిచ్చి, మా సమస్యలు తీర్చేందుకు సహకరించాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన తండాలుగా ఉన్నటువంటి ప్రాంతాలు అభివృద్ధికి ఆమడదూరంగా ఉన్నాయి. నాన్ షెడ్యూల్ ఏరియాలలో తండాలున్నాయి. వాటిలో 500 ఆ రకంగా జనాభా గల చోట తప్పకుండా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చెయ్యాలి. విద్య, వైద్యం ఈ రకంగా అన్ని రంగాలలో అభివృద్ధికి దూరమయిన

తండాలున్నాయి. 5, 10, 20 కుటుంబాల వారు ఉంటారు. వాటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, 500 జనాభా ఉంటే తప్పకుండా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తేనే అవి అభివృద్ధి అవుతాయి. లేకపోతే కావు. నిత్యావసర వస్తువులకు కూడా దూరమయ్యే పరిస్థితి వల్ల చాలా ఇబ్బందిగా ఉంది.

శ్రీ జి. దేముడుః అధ్యక్షా, తమ ద్వారా అడుగుతున్నాను. ఏజెన్సీల వరకూ ఐ..టి.డి.ఎలు చూస్తున్నాయి. '' మాడా'' ప్రాంతాలలో, మైదాన ప్రాంతాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అభివృద్ధి చేస్తున్నారు. మైదాన ప్రాంతాలలో ఇంకా కొన్ని గిరిజన ప్రాంతాలు మిగిలి ఉన్నాయి. వాటికి సంబంధించి కలెక్టర్ కానీ, ఐ.టి.డి.ఎ కానీ తమకు సంబంధం లేదంటున్నారు. వాటికి గాను ప్రత్యేకమైన గ్రాంటులు విడుదల చేసి, మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం జిల్లాకు ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణః అధ్యక్షా, సబ్ ప్లాన్ ఏరియాలలో ఉండే గిరిజనులకు ఐ.టి.డి.ఎల ద్వారా ఫండ్స్ కానీ, లోన్స్ కానీ రావడం లేదు. ట్రైబల్స్‌కు 7 శాతం రిజర్వేషన్ ఇస్తున్నాం తప్ప మిగతావి ఇవ్వడానికి వీలు లేదని అధికారులు వెనుక్కి పంపే పరిస్థితులు ఉన్నాయి. మా ప్రాంతంలో గిరిజన ప్రాంతాలున్నాయి. పార్వతీపురంలో కనీసం ఇన్ఫర్మేషన్ కూడా లేదు. ఎక్కువ పాప్యులేషన్ గంట్యాడలో ఉంది. ఈ ప్రాంతాలను గుర్తించి, సబ్ ప్లాన్ ఏరియాలలో ఉండే వాటిని గుర్తించి, వాటిని కూడా గిరిజన గ్రామాలుగా గుర్తించి ఐ.టి.డి.ఎ ద్వారా వాటిని అభివృద్ధి పరచాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట రెడ్డిః అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో నాలుగు ఏజెన్సీ ప్రాంతాలున్నాయి. మూడిటిలో ఒక్క గ్రామం ఉండి 10, 12 తండాలు ఉంటాయి. ఈ నాటికీ వీటికి సౌకర్యాలు లేవు. రెడ్యానాయక్‌గారి ప్రాంతంలో కూడా తండాలున్నాయి. వారికి బాగా తెలుసు. వాస్తవానికి నా నియోజక వర్గంలో గాదె మండలంలో, తుళ్లూరు గ్రామంలో 14 తండాలున్నాయి. గ్రామానికి దూరంగా ఉంటాయి. 500లకు పైగా గల జనాభా ఉంటే గ్రామపంచాయతీలుగా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కొండా సురేఖః అధ్యక్షా, ఈ తండాలు చాలా చిన్న చిన్నగా ఉండి, గ్రామ పంచాయతీలలో కలపక పోతే డెవలప్‌మెంట్ ఉండదు. వాటిని గ్రామపంచాయతీలలో చేర్చాలి. వాటి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వీలయినంత త్వరగా గ్రామ పంచాయతీలుగా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు గోవింద నాయక్‌గారు, రాజయ్య గారు, దేముడుగారు, అరుణ గారు, సురేఖ గారు, వెంకట రెడ్డిగారు అంతా కూడా ఒకే అభిప్రాయం వ్యక్తం చేశారు. వాస్తవంగా వారు చెప్పిన విషయాలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. గ్రామ పంచాయతీలను ఏర్పాటు చెయ్యాలంటే పాలసీ నిర్ణయం తీసుకోవాలి. జనరల్‌గా గ్రామపంచాయతీల ఎన్నికలు జరిగే సందర్భంలోనే పంచాయతీరాజ్ శాఖ వారు దీని మీద ఆలోచిస్తారు. ఏజెన్సీ ఏరియాలలో గల హ్యామ్లెట్స్‌ను ఎప్పుడయినా కానీ పంచాయతీగా మార్చుకునే అవకాశముంది. అక్కడుండే గిరిజనులు అడిగినా, వయబిలిటీ చూసి, ట్రైబల్ వెల్‌ఫేర్ వారు పంచాయతీరాజ్‌కు పంపితే గ్రామ పంచాయతీలు ఏర్పడే అవకాశముంది. మైదాన ప్రాంతాలలో ఉండే వారికి ఈ అవకాశం లేదు. కేంద్రం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ ఏవయినా నిధులు ఇస్తే, జనాభా ప్రాతిపదిక మీద ఇస్తారు. ఎస్.జి.ఆర్.వై, పెర్‌క్యాపిటా ఇన్‌కం, జాతీయ పని పథకం, ఏదయినా కానీ జనాభా ప్రాతిపదిక మీద ఇస్తారు. అయితే గిరిజనులకు ఒక అభిప్రాయం ఉంది. నిధులను గ్రామాలలోనే ఖర్చు చేస్తున్నారు కానీ దూరంగా ఉండే తండాలకు – ఎరకలు, యానాది గుడాలకు ఖర్చు చెయ్యడం లేదనేది ప్రతి చోటా ఉంది. వివక్షత చూపుతున్నారనే అభిప్రాయం ఉంది. సెపరేట్‌గా గ్రామ పంచాయతీ అయితేనే తప్ప న్యాయం జరగదు అనే భావన గిరిజనులకు ఉంది. ఎప్పటి నుంచో డిమాండ్ కూడా ఉంది. ఎంతో మంది గిరిజనులు గ్రామాలలో తిరిగి ప్రచారం చేస్తున్నారు. ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తప్పకుండా గ్రామపంచాయతీలు చెయ్యాలనే ఆలోచన

ఉంది. విలేజెస్‌కూ మాత్రమే రోడ్లు, స్కూలు వంటి సదుపాయాలు వచ్చాయి. డ్రింకింగ్ వాటర్ వచ్చింది. తండాలకు రోడ్డు లేదు, స్కూలు వస్తే భవనం రాలేదు, కరెంటు రాలేదనే భావన ఉంది. దానికి గాను డిమాండ్ ఉంది. ప్రభుత్వం కూడా ఒక ఆలోచనలో ఉంది. లేదని కాదు. కానీ ఇప్పుడు చేసే అవకాశం లేదు. గ్రామ పంచాయతీల ఎన్నికలకు ముందు ప్రభుత్వం పరిశీలించే ఆలోచనలో ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. దేముడుః నిధులు సక్రమంగా ఖర్చు కావడానికి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్‌ను వెయ్యాలి.

మిస్టర్ స్పీకర్ః ట్రైబల్స్ కోసం ఎస్.జి.ఆర్.పై క్రింద నిధులు కేటాయించి, వారి కోసం ఖర్చు చెయ్యడం లేదని, నిర్లక్ష్యం జరుగుతోందని అంటున్నారు. దానిని సరిచెయ్యడానికి ఏం యాక్షన్ తీసుకుంటున్నారు?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలలో డెవలప్‌మెంట్ చెయ్యడానికి ప్రత్యేకంగా ఐ.టి.డి.ఎలు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో లేవు. గిరిజనులకు గాను జిల్లాకు ఒక అధికారిని పెట్టాలని దేముడు గారు అంటున్నారు. అది అంత సబబుగా ఉండదు. ఎఫెక్టివ్‌గా ఉండదు. కాకపోతే సెపరేట్ ప్రాజెక్ట్స్ మైదాన ప్రాంత గిరిజనుల కోసం ఏర్పాటు చెయ్యాలంటే ప్రభుత్వం ఆలోచించాలి. పరిశీలిస్తాము.

శ్రీ జి. దేముడుః మేనిఫెస్టోలోచెప్పారు. ఆలోచిస్తామంటే ఎట్లా?

## జీరో అవర్

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఇది ఇరిగేషన్ శాఖకు సంబంధించినది. మంత్రి గారు మాట్లాడుతున్నారు. వారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః నోట్ చేసుకుంటారు. వారికి పంపడం జరుగుతుంది.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః నెట్టెంపాడు ప్రాజెక్టుకి ఎస్టిమేట్స్ తయారులో జరిగిన గోల్‌మాల్‌పై ప్రభుత్వం ఒక అడిషినల్ సెక్రెటరీ శివకుమార్‌తో విచారణకు వేసింది. ఈ 12 ప్యాకేజీలకు రు. 170 కోట్లు అధికంగా ఎస్టిమేషన్స్ వేశారని అన్నారు.
ఉ. 11.00

ఈ ఎత్తిపోతల అంచనాలను శాస్త్రీయంగా తయారు చేయలేదని ఊహించుకుని వేసినట్లుగా ఉందని చెప్పి ఆ యొక్క విచారణ అధికారులు చెప్పినట్లుగా తెలుస్తున్నది. అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి ఈ రోజు నెట్టంపాడు టెండర్లను 14 వ తేదీకి వాయిదా వేయించి ఏదో విజిలెన్స్‌కు ఇవ్వాలని ఈ టెండర్లలో ఇంజనీర్లు, కంట్రాక్టర్లు, ఎమ్.ఎల్.ఏలు, ఎమ్.పి లు దీనిలో ఇన్వాల్వ్ అయ్యి దాని యొక్క అంచనాలను అశాస్త్రీయంగా ఊహించుకుని, కెనాల్స్, స్ట్రక్చర్స్ ఊహించుకుని టెండర్స్ వేస్తే, ఈ ఒక్క నెట్టంపాడు విషయంలోనే ఈ విధంగా ఈ రాష్ట్రంలో జరిగిందా, లేక అన్ని ప్రాజెక్టులకు ఈ విధంగా ఉందా? పూర్తి నివేదికను సభ ముందు ఉంచుతారా? సభ ముందు ఉంచాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

డా. పొన్నాల లక్ష్మయ్య:- అధ్యక్షా, ఈ ఆరోపణలు పత్రికలలో వచ్చినంత మాత్రాన మేము ఎంక్వయిరీ వేశాము. ఇది వారు చెబితే ఎంక్వయిరీ వేసింది కాదు. ఎంక్వయిరి రిపోర్టు రాలేదు. నిన్న ప్రస్తావించారు. జీరో అవర్‌లో మళ్లీ ప్రస్తావించి జరిగిందీ అన్నట్లుగా ప్రచారం చేసి వాడుకుంటున్నారు తప్ప ఇంకోటి కాదు. వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా చూస్తాము.

శ్రీ కె. లక్ష్మణ మూర్తి:-అధ్యక్షా, విశాఖ పట్నం జిల్లా గంగవరం గ్రామంలో మత్స్య కార్మికులు ఎక్కువగా నివసిస్తున్నారు. ఈ గ్రామంలో చాలా కాలం నుంచీ తిప్పల నాగిరెడ్డి ముఠా అనేక దౌర్జన్యాలు చేసి భూకబ్జాలు చేసి, భూక బ్జాలు చేయడమే కాకుండా అక్రమంగా ఇళ్లు నిర్మించి ఆ ఇళ్లు ఎవరైనా కొంటే ఆరెకార్లు ఇప్పిస్తామని చెప్పి అరాచకాలు సృష్టిస్తున్నారు. అమాయకులను మోసం చేస్తున్నారు. ఈ అక్రమాలను అడ్డుకున్న వారిపైన పాశవికంగా దాడులు చేస్తున్నారు. నిన్న సోమవారం అక్రమ దాడి జరిగింది. ఇదంతా అడ్డుకోవలసిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. ఇది చూస్తుంటే రౌడీలు రాజ్యం ఏలుతున్నారు అని అనుమానం రాక తప్పదు. ఈ పేపర్ చూస్తే మీకే అర్థం అవుతుంది. ఇటువంటి దౌర్జన్యాలు చేసిన వారిని కఠినంగా శిక్షించి బాలమత్స్య కారులకు రక్షణ ఇస్తారా, లేదా అని మినిస్టరు గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. తగిన రీతిలో యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఇది ట్రాన్స్‌పోర్ట్ శాఖకు సంబంధించినది. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి 19 వేల బస్సులతో ప్రపంచంలోనే అతి పెద్ద రవాణా సంస్థ. 1.20 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి కలిగిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ. దీనికి సంబంధించి గత టిడిపి హయాములో ప్రపంచబ్యాంకు వత్తిడులతో కొన్ని విధానాలు అవలంభించారు. ఒక పక్క కార్మికులు తమ సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని పెంచుకుని ఉత్పాదకతను పెంచుతున్నారు. లోపభూయిష్టమైన మోటారు వాహనాల పన్నులు, సంస్థ మోయలేని రాయితీలు, అక్రమ రవాణా మూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణమైన ఆర్.టి.సి తీవ్రంగా ఆర్థిక చిక్కులలో చిక్కుకుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికి 9 మాసాలు గడుస్తున్నా ఈ రోజుకీ ఆర్.టి.సి రు.12 కోట్ల అప్పు కు సాలీనా రు.120 కోట్ల వడ్డీ చెల్లించవలసిన క్లిష్ట స్థాయికి చేరుకుంది. దీనికి సంబంధించి కొన్ని డిమాండ్ల పైన ఉద్యోగులు సమ్మెలోకి పోతున్నారు. అందుకని మోటారు వాహనాల పన్ను తగ్గించవలసిన అవసరం ఉంది. పక్కరాష్ట్రాలలో ఉన్న విధంగా ఇది ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి పన్ను తగ్గించమని దీనిని కూడా పరిశీలించమని కోరుతునానను. డీజిల్ పైన రైల్వేస్‌కు 4 శాతం టాక్స్ వేస్తున్నారు. 19.5 శాతం ఆర్‌టిసి కి వేస్తున్నారు. దీనిని కూడా తగ్గించమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

డా. కె. నగేష్:- అధ్యక్షా, ఇది మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన అంశం. మన రాష్ట్రంలో మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ డిపార్టుమెంట్ 21 సంవత్సరాల క్రితం ప్రారంభం అయింది. భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ స్టార్ట్ అయ్యి సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ లేకుండా ఉన్న ఏకైక రాష్ట్రం మనదే. కాబట్టి దీనిని సర్జికల్ డిపార్ట్‌మెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ డిపార్టుమెంట్‌గా స్టార్ట్ చేయాలని 1997 లో డిక్లేర్ చేసింది. ఫైనాన్షియల్ శాంక్షన్ కూడా ఇచ్చింది. ఇప్పటికి కూడా ప్రారంభం కాలేదు. దానికి 30 బెడ్స్ ఉంటే ఒక యూనిట్‌గా పెట్టవచ్చు. 43 బెడ్స్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో ఉన్నాయి. కాబట్టి దీనిని తక్షణమే ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇది పెట్టినట్లయితే రెండు ఎమ్.సి.హెచ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్టార్ట్ చేసుకోవచ్చు. మనకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వచ్చిన తరువాత బ్రెయిన్ డెత్ అయిన తరువాత ఆర్గాన్స్, లివర్ క్యారోసిస్ లివర్ డిసీజెస్ ఎక్కువ అవుతున్నాయి. మొన్న మీరే చూశారు. లివర్ తీసుకుని మళ్లీ లివర్

ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడానికి మంచి అవకాశం వస్తుంది. కాబట్టి సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ స్టార్ట్ చేయాలని కోరుతున్నాను. ఉస్మానియా, గాంధీ, వరంగల్‌లో ఎమ్.ఆర్.ఐ కూడా పెట్టినట్లయితే తప్పకుండా లాభం జరుగుతుంది.

శ్రీ కె. రోశయ్య:- నోట్ చేసుకున్నాను. ఎక్జామిన్ చేసి తగిన చర్యలు తీసుకుంటాను.

جناب سید احمد پاشاہ قادری ۔ اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ آندھرا پردیش میں قبرستانوں کی بے حرمتی اور ناجائز قبضوں کا لا متناہی سلسلہ جاری ہے ۔ شہر حیدرآباد میں رام کرشنا تھیٹر کے قریب فرمان واڑی' جیا گوڑہ ' پھسل بنڈہ ' ریاست نگر وغیرہ کے علاوہ ریاست کے دیگر اضلاع جیسے اننت پور 'کدری' ہند پور اور وجے واڑہ میں قبرستانوں کی زمینوں پر ناجائز قبضہ ہو رہے ہیں ۔ اِن قبرستانوں پر غیر سماجی عناصر قبضے کر رہے ہیں لہذا میں حکومت سے مطالبہ کرتاہوں کہ اِن قبرستانوں کی حصار بندی کیلئے فنڈس جاری کئے جائیں ۔ قبرستانوں کی حصار بندی میونسپل کارپوریشن یا وقف بورڈ کے ذریعہ کروائی جائے اور اس کے لئے ایک علحدہ فنڈ دیاجائے' تاکہ اس فنڈ سے قبرستانوں کی حصار بندی کی جائے جس سے قبرستاوں کی حفاظت ہوسکے گی اور قبرستانوں پر ناجائز قبضہ بھی نہیں ہونگے ۔

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, ట్రాన్స్‌లేషన్ విన్నాను. అర్థం చేసుకున్నాను. నోట్ చేసుకున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో ఇటీవల నిర్వహిస్తున్న అనేకమైన పరీక్షలలో అవకతవకలు జరుగుతున్నాయి. ఇటీవల ఎమ్.సి.ఏ పరీక్షలలో ఎక్జామ్ అయిపోయిన తరువాత ఆ యొక్క అధికారులు రీ ఎక్జామిన్ పెడుతున్నారు. ఆ యా స్టూడెంట్స్ ఎక్జామ్స్ అటెండ్ అయిన తరువాత ఇంటికి వెళ్లి మళ్లీ వేరే ఆన్సర్ షీట్స్‌లో ఆన్సర్ రాయించి పాత ఆన్సర్‌షీట్స్ మారుస్తున్న సంఘటన ఫోటోలతో సహా ప్రభుత్వానికి పంపిస్తున్నాను. ఈ విషయంలో కోడింగ్ డీకోడింగ్ సిస్టమ్ పెట్టాలి. ఈ సిస్టమ్ ఉస్మానియా యూనివర్సిటీలో అవలంభించకపోవడం వల్ల ఈ రకంగా అవకతవకలు జరుగుతున్నాయి. బి.ఇడి డీవాల్యుయేషన్ కానీ, డిగ్రీ ఎక్జామ్స్ కానీ ఈ రకమైన పొరపాట్లు జరుగుతున్నాయి. బార్ కోడింగ్ సిస్టమ్ ఇంప్లిమెంట్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనికి సంబంధించిన డీటెయిల్స్ మీకు పంపిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- నోట్ చేసుకున్నాను.

ఉ.11.10

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయాన్ని మంత్రి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. గత 15 నెలలుగా పాఠశాలల్లో టీచర్స్ లేరు. తగిన సదుపాయాలు లేక, టీచర్స్ సరిపడిన సంఖ్యలో లేక క్లాసెస్ కండక్ట్ చేస్తున్నారు. రిజల్ట్స్ విషయంలో గవర్నమెంట్ స్కూల్స్‌లో , వీకర్ సెక్షన్స్ పిల్లలు చదివే దగ్గర 20 శాతం, 30 శాతం మించి రిజల్ట్స్ రావడం లేదు. వేరే చోట్ల నూటికి నూరు శాతం రిజల్ట్స్ వస్తున్నాయి. ఈ సంవత్సరం అయినా నూటికి నూరు శాతం టీచర్స్, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ యిచ్చి రిజల్ట్స్ ఎక్కువ శాతం వచ్చేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. డియస్‌సి ద్వారా సెలెక్ట్ అయిన టీచర్స్ వున్నారు. వారి సమస్య పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. కాంట్రాక్ట్ లెక్చరర్స్ విషయం, డియస్‌సి సెలెక్టెడ్ టీచర్స్ విషయం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. దయచేసి బిఇడి కాలేజ్ మెట్‌పల్లిలో యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి యస్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తాను.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి: అధ్యక్షా, మా నర్సపూర్ నియోజకవర్గంలోని జిన్నారం మండలంలో బొంతపల్లి, గుమ్మడిదల గ్రామాలు హైదరాబాద్, మెదక్ , బోధన్ రోడ్‌లో వున్నాయి. వాటికి ఆనుకొని అటవీ ప్రాంతం వుంది. అక్కడ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయవలసిందిగా గత ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశాము. కానీ యింతవరకు ఔట్ పోస్ట్ ఏర్పాటు కాలేదు. నర్సపూర్ నియోజకవర్గం సిటీ సరౌండింగ్స్‌కు దగ్గరగా వుండడం వల్ల , మర్డర్ చేసి శవాలను , కిడ్నాప్ చేసి చంపిన శవాలను అడవుల్లో పడేసి వెళ్లిపోతున్నారు. అన్ ఐడెంటిఫైడ్ బాడీస్ కారణంగా పొల్యూషన్‌తో, దుర్గంధంతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. జిన్నారం మండలం చుట్టుపక్కలంతా బాగా పొల్యూషన్ వుంది. అక్కడ ఎఫ్లుయెంట్ ప్లాంట్ వున్నప్పటికీ కొన్ని పరిమితులు వున్నాయి. ఈ ఎఫ్లుయెన్స్ అంతా అడవిలోకి వదలడం వల్ల అడవిలో చెట్లు మొలవడం లేదు. అడవులు ఎండిపోతున్నాయి. మెయిన్ రోడ్ మీద యాక్సిడెంట్స్ అవుతున్నా వెహికిల్స్‌ను ఐడెంటిఫై చేయలేని పరిస్థితి వుంది. బొంతపల్లి గ్రామంలో పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేస్తే ఈ సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం వుంది. ఇక్కడ ఒక ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయవలసిందిగా హోం శాఖ మంత్రిగారిని కోరుతున్నా ను.

SRI S. VIJAYARAMA RAJU: Sir, the Hon'ble Member has brought out multipurpose problems to the House. What are relevant to me I will definitely take up.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, నెల్లూరు లోని థర్మల్ పవర్ స్టేషన్ మూసివేయడం కోసం ఎపి జెన్‌కో యండి గారు ప్రభుత్వానికి సిఫార్స్ చేసినట్లుగా తెలిసింది. 1965లో 30 మెగావాట్ల ఉత్పత్తి సామర్ధ్యంతో ఈ యొక్క నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీన్ని అధునీకరించడానికి రు. 60 వేల కోట్లు కావాలని యండి గారు చెప్పడం జరిగింది. నేడు అది 22 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ వుంది. మా దగ్గర వున్న టర్బయిన్స్‌ను రు. 6 కోట్లతో రిపెయిర్ చేస్తే పూర్తి సామర్థ్యంతో నడపడానికి వీలు వుంటుంది. గత ప్రభుత్వ హయాంలో మూసివేసిన సహకార చక్కెర కర్మాగారం తెరిపించి రైతులకు, కార్మికులకు తోడ్పాటు యివ్వవలసిందిగా కోరుతున్నాను. నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసివేయకుండా , అక్కడ పనిచేస్తున్న 3 వేలమంది కార్మికుల ఉపాధి కోసం, శ్రేయస్సు కోసం ప్రభుత్వం స్పందించి దాన్ని మూసి వేయకుండా వుంచి కార్మికులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. థర్మల్ స్టేషన్‌ను మూసివేసినట్లయితే అక్కడి రైతులకు లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుంది. రైతుల మోటర్స్ కాలిపోతాయి. అందువల్ల నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసివేయకుండా కాపాడాలని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను వారి మాటలు విన్నాను. డిపార్ట్‌మెంట్‌కు ఎగ్జామిన్ చేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా సూచిస్తాను.

MR. SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

G.O.Rt.No.639, G.O.Rt.No. 740, G.O. Rt.No. 741 and GO Rt.No. 742 of I & C Department:

"A copy in each of the G.O Rt. No. 639 dt.6.10.2004, G.O. Rt.No. 740 dt. 19.11.2004, G.O Rt.No. 741 dt. 19.111.2004 and G.O. Rt.No. 742 dt. 19.11.2004 and G.O. Rt. No. 742 dt. 19.111.2004

of Industries and Commerce (Tex) Department as required under Section 3 of the Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Act, 1971."

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XXX** | **(30)** | – | సహకారం |
| అభ్యర్థన నెం. **XXVII** | **(27)** | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం. **XXVIII** | **(28)** | – | పశుసంవర్థక |
| అభ్యర్థన నెం. **XXXVIII** | **(38)** | – | పౌరసరఫరాల నిర్వహణ |

(ప్రతిపాదించబడినవి)

Sri K. LAKSHMINARAYANA: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 181,01,63,000/- under Demand No. XXX (30) - Co-operation."

SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 726,39,36,000/- under Demand No. XXVII (27) - Agriculture."

SRI G. SURYA RAO: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 258,36,94,000/- under Demand No. XXVIII (28) - Animal Husbandry and Fisheries."

SRI G. VIJAYA RAMA RAO: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 630,03,90,000/- under Demand No. XXXVIII (38) - Civil Supplies Administration."

MR. SPEAKER: Demands moved. The Cut-Motions from Sl.No. 1 to 98 are deemed to have been moved. Now, Tea break for 10 minutes.

(The House then adjourned at 11.17 A.M for Tea break.)

(The House met at 11.49 a.m. after Tea Break, with Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: We are going on to the Short Discussion on Minimum Support Price to Agricultural Produce.

## వివరణ

## వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి కనీస మద్దతు ధర, అమలుపై వ్యవసాయ శాఖ మంత్రిగారి వివరణ

SRI N.RAGHUVEERA REDDY: Sir, నేను ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. మెంబర్స్‌కి సర్క్యులేట్ అయ్యిందేమో

( తెలుగు దేశం పార్టీ వైపు నుండి సభ్యులు మాకు రాలేదని అన్నారు )

వారు నన్ను వచ్చి ఇవ్వమంటే వారికి ఇస్తాను. నిన్నటి నుండి అక్కడే ఉన్నాయి. They are tabled.

**ఉ.11.50**

ఆ స్టేట్‌మెంటులో ఇంగ్లీషులో కరెక్టుగానే ఉంది. Sir, the English version says " Andhra Pradesh proposed prize".. అని ఉంది. కాని తెలుగులో మాత్రం ' ఆంధ్రప్రదేశ్ నిర్ణయించిన మద్దతు ధర' అని అన్నారు. దానిని ' సూచించిన' అని సరి చేసుకోవాలి. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించే అధికారం కలిగి ఉండదు. మద్దతు ధర కేంద్రం నిర్ణయించేది. దయచేసి, ఈ సవరణ గమనించాలని కోరుతున్నాను.

MR. SPEAKER : Now, the time is 10 minutes to 12 "O" clock. At 1 "O' clock, the debate will be closed. One hour.. చర్చించిన తర్వాత అర గంటలో మంత్రి గారు రిప్లయి ఇస్తారు. దానిలో తర్వాత క్లారిఫికేషన్సు ఇస్తారు. Another half-an-hour will be provided for the reply and clarifications. Then I will adjourn the House.

శ్రీ ఇ. దయాకర రావు : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంటు. చాలా రోజుల నుంచి మా తెలుగుదేశం పార్టీ వాళ్లం రిక్వెస్టు చేస్తున్నాం. రైతులు ఆందోళన చేస్తున్నారు. ఒక్క రోజు కాదు, రెండు మూడు రోజులు పెట్టినా ఇబ్బంది లేదు. ప్రభుత్వం కరెక్టుగా రిప్లయి ఇస్తే ఈ రోజే ముగించుకోవచ్చును.

అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారు ఏదైనా ఈజీగా తీసుకుంటారు. కాని ఈ గిట్టుబాటు ధర విషయంలో కూడా సహజ ధోరణిలోనే మొదటి రోజు గాని, ఈ రోజు గాని బాధ్యతా రాహిత్యంగా ప్రకటన చేయడం చాలా బాధాకరం. రైతుల పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చారు. రైతుల విషయం ఇది. కనీసం రైతుల విషయంలోనైనా సభకు వాస్తవ విషయాలు తీసుకురండి. మనం అన్ని విషయాలలో రాజకీయాలు కొంతవరకూ చేయవచ్చును గానీ దయచేసి, రైతుల విషయంలోనైనా ప్రిస్టేజి, పట్టింపులకు పోకుండా ప్రభుత్వం దిగి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే వారి స్టేట్‌మెంటులో సజ్జలు, రాగులు, జొన్నలు, పొద్దు తిరుగుడు ధరలు బ్రహ్మాండంగా ఉన్నాయని చెబుతున్నారు. ప్రత్తి, మిర్చి, పొగాకు, వరి, మొక్కజొన్న, పుసుపు, వేరుసెనగ ధరలకు క్షీణిస్తున్న వాటి కోసం ఆందోళన, రాస్తా రోకోలు చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. కలెక్టరు కార్యాలయంలో ధర్నాలు జరుగుతున్నాయి. ఒక పక్క మిర్చి పంట పండింది కాల్చుకుంటున్నారు. రైతుల గురించి ఎన్నో విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారిలా చేస్తున్నారు. అన్ని జిల్లాలలో ఆందోళనగా ఉంది.

అధ్యక్షా, మీరు కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వారు. రైతుల గురించి ప్రేమ, అభిమానం ఉన్న వ్యక్తులు మీరు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని అవసరమైతే గట్టిగా మందలించి మద్దతు ధర వచ్చేటట్లు చూస్తారని, ప్రభుత్వం మీద నాకు నమ్మకం లేకపోయినా మీ మీద నాకు పూర్తి విశ్వాసం వుంది. గతంలో ఆలోచిస్తే 2003-04లో ప్రత్తి ఉత్పత్తి 13 లక్షల 800 మెట్రిక్ టన్నులు రావడం జరిగింది. ఆ రోజు గిట్టుబాటు ధర రూ.1,925 ఉంది. ఆ రోజు ఆ ధర వుంటే రూ.2,700 వరకూ క్వింటాలు ధర ఉంది. మద్దతు ధర కంటే ఆ రోజు మార్కెట్‌లో రూ.775 ఎక్కువ రైతుకి లభించింది. ఇప్పటి రేట్లకు అప్పటి రేట్లకు తేడా చూస్తే అప్పుడు మొత్తం ఉత్పత్తిపై రైతులకు కలిగిన లాభం రూ.1,069.50 కోట్లు. ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వం చాలా చేసింది. ఒకసారి ఈ ప్రభుత్వం అది కూడా చూస్తే బాగుంటుందని మీ దృష్టికి తెస్తున్నాను.

ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ప్రతిరోజూ సమీక్ష చేసే వారు. మార్కెట్ అధికారులతో సమీక్ష చేసి, టెలి కాన్ఫరెన్సులో మాట్లాడేవారు. ఒక్క రోజు ధర లేకపోతే చంద్రబాబు నాయుడు గారు ఆందోళన చెందేవారు. అ రోజు జాయింట్ కలెక్టర్లను, ఆర్‌డిఓలను, డిఎస్‌పిలను, మార్కెటింగ్ సెక్రటరీలను, అన్ని పార్టీల వారితో కమిటీ వేసి, మార్కెట్‌లో సమావేశాలు ఏర్పాటు చేసిన సంగతి గుర్తు చేస్తున్నాను. మేము వరంగల్ జిల్లా నుంచి రైతాంగం నుంచి కూడా ముఖ్యమంత్రి దృష్టికి తెస్తే, సిసిఐ 4 శాతం ఎస్‌టి మినహాయింపు చేయడం జరిగింది. ఆ రోజు సిసిఐ ద్వారా కాకుండా మార్క్‌ఫెడ్ ద్వారా కొనిపించిన సంగతి ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఆ రోజు ప్రత్తి ధర రు.2,700 వచ్చినపుడు కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంలో

ఉండి అన్న మాటలు వారొకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. మార్కెట్ యార్డుకు పెద్దలు రోశయ్య గారు తిరిగారు. ఈ ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదన్నారు. ఇంతకంటే ఎక్కువ రైతుకి మేము కల్పిస్తామని ఇందిరమ్మ రాజ్యం తెస్తామని రాజశేఖర రెడ్డి గారు పెద్ద పెద్ద మాటలు చెప్పేరు.

నేను ఒకటే అడగదలచుకున్నాను. మీ కాంగ్రెసు పార్టీ మేనిఫెస్టో ఒకసారి చూడండి. ఆ రోజు జనగాం బహిరంగ సభలో రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ రూ.2,700 ధర ఉంది. అంతకంటే ఎక్కువగా రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక నిధిని ఏర్పాటు చేసి, ప్రతి క్వింటాలుకు రూ.2,700కు పైన మరో రూ.500 మద్దతు ధర ఇచ్చి రూ.3,200 వచ్చేట్లు చేస్తామని జనగాం బహిరంగ సభలోను, మేనిఫెస్టోలోనూ పేర్కొన్న సంగతి గుర్తు చేస్తున్నాను. ఖమ్మంలో, ఇక్కడ పెద్దలు వెంకట రెడ్డి గారు ఉన్నారు, వారి ఫొటో పడింది, రైతులతో మట్లాడినపుడు ఆ సంభాషణ వివరాలు ఆ రోజు రాజశేఖర రెడ్డి గారు అన్న మాటలు అన్ని న్యూస్ పేపర్లలో చూడవచ్చు. ఈ రోజు పరిస్థితి చూస్తే 2004-05లో సాగు విస్తీర్ణం 11,029 హెక్టార్లు అయింది. మొత్తం ఉత్పత్తి 18 లక్షల 98 వేల మెట్రిక్ టన్నులు అయింది. మార్కెట్‌కు వచ్చిన ప్రత్తి 16 లక్షల 24 మెట్రిక్ టన్నులు. సిసిఐ ద్వారా 66 కేంద్రాలు పెట్టారు. చాలా బాగా చేశారు. కాని ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.2,010. ఇది బాగా ఉందని ఇంకాస్త ఎక్కువ చేస్తే ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుందని మేమందరం సంతోషించాం. కాని సిసిఐ కొనుగోలు చేసిన సగటు ధర రూ.1,910. మీరు ఆలోచించండి. సిసిఐ కొనుగోలు చేసినది 5 లక్షల 64 వేల మెట్రిక్ టన్నులు. కాని సిసిఐ వాళ్లు ఏ రకంగా అన్నది ఆలోచించాలి. రఘువీరారెడ్డి గారు, కన్నా లక్ష్మీ నారాయణ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. గతంలో ఎన్నడూ కొననంత, ఏ రాష్ట్రంలో కొననంత సిసిఐ ద్వారా ప్రత్తిని కొనుగోలు చేశామని చెప్పారు.
మ . 12 . 00

కానీ వాస్తవాలు చెబుతున్నాను . లోటుపాట్లకు సంబంధించి మంత్రిగారికి కనువిప్పు కలగాలని నా విజ్ఞప్తి . సిసి ఐళ్లు కొన్నిది లెక్క కాదు . ఏ ధర పెట్టి రైతుల దగ్గర కొన్నారు ? గతంలో రు 2010 మద్దతుధర ఉంటే సిసి ఐ వారు రు . 1900 లకు కొన్నారు . సిసి ఐవారు నేరుగా రైతుల దగ్గర కొన్నారంటే, దేనికంటే దానికి ఛాలెంజ్ . నేను వరుసగా 10 రోజులు వరంగల్ మార్కెట్‌కు వెళ్లి అక్కడి సెక్రటరీ ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడాను . అక్కడి రైతుల దగ్గర రు 14, 15, 16 వందలు పెట్టి ఆర్తిదార్లు కొన్నారు . సిసి ఐ రైతుల ద్వారా కొనలేదు . ఇది మీ కండ్లకు కనిపించడంలేదా ? లక్ష్మీ నారాయణ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఎంతకు కొన్నారు అనేది ముఖ్యం కాదు, రైతుకు ఎంత ధర పడింది అనేది తెలుసుకోవలసి ఉంది . రైతులకు రు 2700, రు . 3000 ఇచ్చి చూపించండి చాలా సంతోషపడతాము . రైతు దగ్గర ఆర్తిదార్లు కొన్నరేటు చూస్తే, ఆర్తిదార్ల నుండి సిసి ఐ కొన్నరేటు చూస్తే రు 2500 కోట్లు మధ్య దళారుల ద్వారా నష్టపోవడం జరిగింది . సగటు ధర రు 1900 లకు సిసి ఐ కొంటే ఎంత పడుతుందనేది మార్కెట్‌యార్డుకు పోతే తెలుస్తుంది . లక్షీ నారాయణ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు . 25 ఎంఎం నష్టపోయినా కేంద్రం నుండి ఆర్డరు తెస్తామని అన్నారు . మీరు వరంగల్ మార్కెట్‌కు వచ్చి చూపించండి . కొన్నారు అంటే దానికంటే నాకు ఆనందం లేదని తెలియజేస్తున్నాను . స్టేట్‌మెంట్ వరకు ఇస్తున్నారు . రైతుల దగ్గరకు వెళ్లి ఏ క్వింటాలు కూడా 25 ఎంఎం మద్దతుధర కొన్న సంఘటన లేదని లక్ష్మీనారాయణ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను . నష్టం ఎంత జరిగిందో అంచనా వేశారా ? పోయినసారి రేటు, ఈ సారి రేటు తేడా చూశారా ? రు . 18,99,80,000 ల వ్యాపారం జరిగితే రైతాంగం ఎంత నష్టపోయారో ఆలోచించారా ? పత్తి మీద ధరల తేడా వలన కూడా రైతాంగం దెబ్బతిన్నారు . ఈ రోజు ఇంకా రైతుల దగ్గర కాటన్ ఉంది . రైతాంగం దగ్గర నుండి పత్తి రు 1000 క్వింటాలు గా అంతకు మించి రేటు వచ్చే పరిస్థితి లేదు, వరంగల్, గుంటూరు, ఖమ్మం యార్డులలో కూడా అదే పరిస్థిత ఉంది . రాష్ట్రం మొత్తం మీద కాటన్ కొనే పరిస్థితి లేదని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను .

అధ్యక్షా, ఒకసారి నేను, రఘువీరా రెడ్డిగారు ఢిల్లీ పోతారని పేపర్లో చూశాను. ఢిల్లీ వెళ్లి ఏమిచేస్తున్నారో నాకు తెలియదు గానీ మహారాష్ట్ర గవర్నమెంట్ ఈ పత్తి విషయంలో శ్రద్ధ తీసుకున్న విషయం ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఢిల్లీ నుండి కురిపిస్తానని ప్రయత్నం చేస్తున్నారా ? మీరు ఎన్ని మాటలు రైతులకు చెప్పారో గుర్తుందా ? ఆ రోజు మహారాష్ట్ర గవర్నమెంట్ కూడా ఆ మాటే చెప్పింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో మీరు చెప్పిన మాట ఏమిటి ? క్వింటాలుకు రు 500 ధర పలికిస్తామని అక్కడ మహారాష్ట్ర గవర్నమెంట్ మాట ఇచ్చింది. ఇక్కడ వై ఎస్ గారు మ్యానిఫెస్టో పెట్టారు. మహారాష్ట్ర గవర్నమెంట్ ఈ రోజు రు 2010 ఉంటే రు 490 క్వింటాలుకు మద్దతుధర ఇచ్చి రు 2500 లకు కొంటున్నారు. మీరు రు 500 క్వింటాలు మ్యానిఫెస్టోలో పెట్టి ఇంకా రు 500 లు క్వింటాలు పత్తికి అదనంగా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు ఉన్న ంటుకు అదనంగా మీరు చెప్పిన రు 500 ఇవ్వవలసిన బాధ్యత మీకు లేదా ? మహారాష్ట్ర గవర్నమెంట్ ఇప్పటికి 22 లక్షల మెట్రిక్‌టన్నులు కొన్నది. రు. 1089 కోట్లు పత్తికి ఇప్పటివరకు ఖర్చుచేయడం జరిగింది. వారు ఇంకా కొనడానికి సిద్ధంగా వున్నారు. ఇంకా కొనడం కొనసాగించుతూ, మనకంటే రేటు ఎక్కువ పెంచింది. 33 లక్షల60 వేల మెట్రిక్ టన్నులు మహారాష్ట్రలో అమ్మకం కావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 18 లక్షల 98 వేల ఉంటే మనకంటే సుమారు 15 16 లక్షలు ఎక్కువ ఉన్నాయి. మహారాష్ట్ర గవర్నమెంట్ కొంటున్నపుడు, మీరు ఎందుకు కొనలేకపోతున్నారు ? 30 ఎంఎం రేటు కూడా పడలేదు. దయచేసి మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రెస్టేజ్‌కు పోకుండా, మేము చెబుతున్నామని కాకుండా, రైతులకు పూర్తిగా అన్యాయం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక మిర్చి విషయం ఒకసారి ఆలోచించాలి. మిర్చి పోయినసారికంటే తక్కువ పండింది. గత సంవత్సరం 2 లక్షల 58 వేల హెక్టార్లలో మిర్చి వేస్తే ఈ సంవత్సరం 1 లక్ష 86 వేల హెక్టార్లలో మిర్చి పంట పండింది. సుమారు ఒక వెయ్యి హెక్టార్ల తేడా ఉంటుంది. పోయినసారి దిగుమతుల మీద సాధించింది 6 లక్షల 18 వేల టన్నుల కాగా ఈ సంవత్సరం 5 లక్షల 3 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి జరిగిందని ఇప్పటివరకు అంచనా వేశారు. ఇదంతా కూడా ఎక్కువగా వరంగల్, గుంటూరు, ఖమ్మం మార్కెట్లలో ఎక్కువగా మిర్చి రావడం జరుగుతోంది. మిర్చి రేటు ఘోరంగా పడిపోయింది. గత సంవత్సరం టమాటా మిర్చి రు 5200 పడింది. ఈ సంవత్సరం రు. 3000 పడుతోంది. తేడా దాదాపు రు 2 వేల చిల్లర ఉంది. దేశవాళి మిర్చి దీనిని తెలంగాణాలో గుంటూరు మిర్చి అంటారు గతంలో రు 3200 పడితే ఈ రోజు మొన్న దేవేందర్ గౌడ్‌గారిని మార్కెట్‌యార్డుకు తీసుకుని పోతే అప్పుడు రేటు రు 2500 ఉంటే, దేవేందర్ గౌడ్‌గారి మీద పడి రైతులు ఏడ్చారు. ఈ రోజు రు. 1500, 1600 ఉంటుంది. ప్రతి క్వింటాలుకు రు 200 తేడా వస్తున్నది. దానిని ఆ రోజు ఏమి చర్యలు చేశారనేది రెవ్యూ చేస్తున్నారా అని ఈ సందర్భంగా అడగదలచుకున్నాను. గతంలో మా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనిపించిన సందర్భం ఉందని తెలియజేస్తున్నాను. మీరు ఆ విధంగా ఎందుకు చేయడం లేదు ? వారికి మార్కెట్ల నుండి విపరీతంగా డబ్బు ఇప్పించారు. వరంగల్ నుండి రు 2 కోట్లు, గుంటూరు మార్కెట్ నుండి రు 3 కోట్లు ఇచ్చారు. మార్క్‌ఫెడ్‌ను రాష్ట్రప్రభుత్వం సపోర్ట్ చేసి ఫిబ్రవరికి, మార్చికి కొనుగోలు చేయడం జరిగింది.
మ.12.10

ఈ రోజు మీ ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది ఒక్కటే. మీరు మార్క్‌ఫెడ్‌ని ఎందుకు రంగంలోకి దింపలేకపోతున్నారు ? ఇక్కడ రైతుల పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలంటే మీరు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రతిస్తున్నారు. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ పరంగా మీరు అందించే సహాయాన్ని అందించి, ఆ తరువాత కేంద్రాన్ని అర్థిస్తే బాగుంటుంది కాని మీరు ముందరే కేంద్రాన్ని అడుగుతున్నారు. పోయిన సంవత్సరానికీ ప్రస్తుత సంవత్సరానికీ మార్కెట్‌లో మిర్చికి వున్న ధరలను పోల్చి చూచినట్లయితే రు.742 కోట్లను నష్టపోవడం జరిగింది. నేను ప్రత్తిని ప్రక్కన పెడుతున్నాను. ప్రత్తి విషయంలో రు.1800 కోట్ల వరకూ నష్టపోవడం జరిగింది.

మార్కెట్‌ప్రైజ్ ఈ పంటల రేట్లను ఒక్కసారి గమనించమని కోరుతున్నాను. నా దగ్గర ఆ వివరాలన్నీ వున్నాయి, చదవమంటే చదువుతాను కాని మీరు సమయం ఇవ్వరు. మా వరంగల్ జిల్లాలో ఎక్కువ మంది రైతులు మిర్చి, ప్రత్తి, పసుపు, పొగాకు వంటి వాణిజ్య పంటల మీదనే ఆధారపడి బ్రతుకున్నారు. ముఖ్యమంత్రిగారు వరి వేయవద్దని చెబుతున్నారు. గతంలో మేము కూడా చెప్పినా, ప్రస్తుత ప్రభుత్వం చెబుతున్నంత గట్టిగా చెప్పలేదు. గతంలో మా ప్రభుత్వ హయాంలో మేము వరి వేయ వద్దని అంటే వరి లేకుండా రైతులు ఎట్లా బ్రతుకుతారని అన్నారు. ఈ రోజు వీరు వరి వద్దు కాక వద్దని, వేసినట్లయితే విద్యుత్ కనెక్షన్లు కూడా ఇవ్వమని అంటున్నారు. వరి వేసుకోకుండా వాణిజ్య పంటలు వేసుకోమని మీరే ప్రోత్సహిస్తున్నారు.

వాణిజ్య పంటలకు మద్దతు ధర, మార్కెట్ ధరల విషయంలో, గత 3, 4 సంవత్సరాల నుంచీ ఇప్పటి వరకూ వున్న తేడాను చూడండి. నేను ఆ వివరాలను అన్నిటినీ ఇక్కడ చెప్పను కాని ప్రభుత్వం మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు వచ్చి అందుకు సరిపడా నిధులను విడుదల చేయాలని, ఆ బాధ్యత ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. మీరు మీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారు, దయచేసి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

ఈ రోజు రైతులు చాలా రకాలుగా దెబ్బ తిన్నారు. వరంగల్ జిల్లాలో అయితే రఘువీరా రెడ్డి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. కల్తీ విత్తనాలు వచ్చాయి, దాని వల్ల రైతులు నష్టపోయారు, పూత, కాపు రాక రైతులు చాలా నష్టపోయారని చెప్పారు. వరంగల్ జిల్లాలో 40 వేలు, 50 వేలు విత్తనాలు దెబ్బ తిన్నాయి. ఎకరానికి రు.20,000 పెట్టుబడి పెట్టారు రైతులు. మొదట విత్తనాలు వేసినపుడు రైతులకు పెట్టుబడి లేదు. పూత, కాపు వస్తాయని రైతులు ఆశించి, రు.20,000 వరకూ పెట్టుబడి పెట్టారు. రఘువీరా రెడ్డి గారు గాలి మాటలు చాలా ఎక్కువగా మాట్లాడతారు. రైతుకు ఎంత నష్టమైనా భరిస్తామని చెప్పారు. కాని ఇంతవరకూ దాని ముచ్చటే లేదు.

గతంలో కూడా 2, 3 సార్లు కల్తీ విత్తనాలు వచ్చాయి. అప్పుడు ముఖ్యమంత్రి గారు ఏమి చేసారో, మన అసెంబ్లీలో ఏ విధంగా వారికి సహాయం ప్రకటించారో ఒక్కసారి రికార్డులను పరిశీలించి చూడండి. మొలకెత్తని విత్తనాల విషయంలో సంబంధిత కంపెనీల నుంచి ఆ మొత్తాలను ఇప్పించారు, ఒకటి రెండు కంపెనీలు ఇవ్వలేని పరిస్థితి వున్నపుడు ఆ నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చేసిన ఘనత మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికే దక్కింది. మరి మీరు ఎందుకు ఆ విధంగా చొరవ తీసుకోలేదని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు ఆ విధంగా ప్రయత్నించడం లేదంటే మీరు ఆ విత్తనాల కంపెనీలతో కుమ్మక్కయ్యారా అని అడుగుతున్నాను. మాకు ఆ విధమైన అనుమానం కలుగుతోంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, మా వరంగల్ జిల్లాలో గిరిజనులు ఎక్కువగా పసుపు పంట మీద ఆధారపడి జీవిస్తారు. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లోకి పసుపు వస్తోంది. ఇంతకు ముందు సంవత్సరం పసుపు పంట ధర రు.3200 వుండేది. ప్రస్తుత కాలంలో ఆ పంటపై సుమారు రు.1000 నష్టం రాబోతోంది. ఈ పంట గురించి మంత్రి రఘువీరారెడ్డి గారికి తెలుసో తెలియదో నాకు తెలియదు కాని, ఈ పంటకైనా కనీస మద్దతు ధర ఆ పండించిన రైతులకు అందేలా కృషి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా పొగాకు పండించే రైతులు కూడా చాలా దుస్థితిలో వున్నారు. వారు కూడా తమ ఉత్పత్తుల గురించి, వాటికి రాబోయే ధర గురించి చాలా ఆందోళన చెందుతున్నారు. మీరు వారి ఉత్పత్తులను సి.సి.ఐ. ద్వారా కొనిపించి ఆదుకుంటారో, లేక రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన చొరవ తీసుకుని వారిని ఆదుకుంటుందో కాని రైతులు నష్టపోకుండా వారిని కాపాడాలని కోరుతున్నాను. ఈ రోజు ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయో ఒక్కసారి ఆలోచించమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గతంలో మీరు చెప్పారు, 9 సంవత్సరాలలో 3000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. ఆ విధంగా ఈ రాష్ట్ర ప్రజలను, దేశ ప్రజలను నమ్మించారు, సోనియా గాంధీ గారిని ఇక్కడకు తీసుకొచ్చి ఆమెను కూడా నమ్మించారు.

మరి ఈ రోజున రైతులు, తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీ ప్రభుత్వ హయాంలో, మీరు అధికారంలోకి వచ్చాక సుమారు 2,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీకు కావాలంటే, ఈ 9 నెలల కాలంలో ఎంత మంది, ఎప్పుడెప్పుడు, ఏ ఏ ప్రాంతాలలో ఆత్మహత్యలు చేసుకున్నదీ మీకు వివరాలను పేర్లతో సహా పంపిస్తాను, మీరే పరిశీలించండి. మిర్చి, ప్రత్తి పంటలు పండించే రైతులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మిర్చికి రు.40 వేల చొప్పున, ప్రత్తికి రు.20 వేల చొప్పున రైతులు ఖర్చు పెట్టి పంట పండించి, మార్కెట్‌కు తీసుకొచ్చాక దానికి సరియైన ధర లభించక వారు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది.

నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఒక్కటే. మన ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో వుండగా వారు చెప్పిన మాటలను ఒక్కసారి గుర్తు చేసుకోమని చెబుతున్నాను. వారు చాలా చాలా అబద్ధపు మాటలు చెప్పారు. నేను దయచేసి 'అబద్ధం' అని కూడా అనను. నేను రాజకీయం మాట్లాడదలచుకోలేదు. మీరు ప్రతిపక్షంలో వుండగా ఇచ్చిన హామీలను, చేసిన వాగ్దానాలను దయచేసి నెరవేర్చమని కోరుతున్నాను. కావాలంటే ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికీ, మంత్రి రఘువీరా రెడ్డి గారికీ కాళ్లకు దండం పెడతాను, రైతులకు మద్దతు ధర ఇప్పించమని వారిని సవినయంగా కోరుతున్నాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, పొగాకు ధర చాలా ఘోరంగా పడిపోయింది. ప్రత్తి అయితే 80 శాతం పడిపోయింది. 20 శాతం మాత్రమే వుంది. మరి ఆ రైతులను ఏ రూపంలో ఆదుకుంటారని అడుగుతున్నాను.

మ.12.20

వారేదో పేరు మీద మళ్లీ సిసిఐకి, రాష్ట్ర ప్రభుత్వం నుండి డబ్బు ఇచ్చి కొనడం కూడా మద్ధతు ధర బాగు పడే అవకాశం ఉంది. గ్రామాలలో రైతులను చూసి వారి ఇళ్లలోకిపోయి ఆ పత్తిని కొనిపించే ఏర్పాటు చేయమనండి. క్వింటాల్‌కి రు.2010 అంటున్నారు. కనీసం రు.2,000లకయినా కొనిపించే ఏర్పాటు చేయమంటున్నాను. రు.1000 అయినా అమ్ముకునే వారున్నారు. రు.1,400 వారు చెప్పారు. మార్కెట్‌లో లిస్ట్ ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి వారికి ఏమైనా సహాయం చేసే ఏర్పాటు చేయమంటున్నాను. అమ్ముకున్న వారు నిరాశతో ఆత్మహత్యలు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. వారిని ఏదో విధంగా ఆదుకునే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మిర్చి విషయం చూస్తే, చాలా ఘోరంగా ధరలు పడిపోయాయి. ఇప్పటివరకూ 20 శాతం మార్కెట్‌లో వచ్చింది. దానిని కొంతవరకూ ఆదుకుని, మార్కెట్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనే ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

పసుపు కూడా రు.3,000 తక్కువ కాకుండా కొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. పొగాకు విషయంలోకూడా అంతే. అధ్యక్షా, ఇది టమాటా మిర్చి ( మిర్చి ప్యాకెట్లను చూపించారు ) తమకు పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్: డిస్‌ప్లే చేయరాదు, మీకు తెలుసు కదా. రూల్స్ మీకు తెలుసు.

శ్రీ ఇ. దయాకరరావు: థాల్ మిర్చి, పోయిన సారి రు.2,500 క్వింటాల్ అమ్మారు. ఇప్పుడు రు.300 క్వింటాల్‌కి అమ్మడం లేదు. దేశవాళి మిర్చి కూడా పోయినసారి రు.3,200 ఉండింది. అదే గుంటూరు మిర్చి అది మీకు తెలిసే ఉంటుంది.

ఇప్పుడు రు.2,600లకు పడిపోయింది.రు.500లకు కూడా అడగడం లేదు. ఈ ధరలు పడినట్లు ప్రభుత్వ ప్రిస్టేజ్ పడకుండా నాఫెడ్ ద్వారా కొనే ఏర్పాటు చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

( మిర్చి ప్యాకెట్స్ స్పీకర్‌గారికి పంపించారు )

శ్రీ జలగం వెంకట రావుః మినిమం సపోర్ట్ ప్రైజ్ గురించి దయాకరరావుగారు మాట్లాడారు. గత సంవత్సరంలో వారి పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా నడిచింది, ఈరోజు ఏ విధంగా నడిచింది, వాస్తవాలు చెప్పకుండా చాలా మాటలు చెప్పారు. మిర్చి గురించి మాట్లాడడం జరిగింది. 1993-94 సంవత్సరం నుండి ఈనాటి వరకూ చూస్తే, గత సంవత్సరంలో ప్రభుత్వం మొదటిసారి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం రు.90 కోట్లు రైతుల సహాయం కోసం పెట్టారు. దాని వల్ల ప్రభుత్వానికి రు.50 కోట్లు నష్టం వచ్చినా, మా ప్రభుత్వానికే ఆ ఘనత దక్కుతుంది. వారంతా మీరేమీ చేయలేదని అంటారు. ఉల్లిపాయ ప్రొక్యూర్‌మెంట్‌కి కూడా స్పెషల్‌గా ప్రొక్యూర్‌మెంట్ సెంటర్స్ పెట్టి మైదుకూరులో అక్కడా కొన్నారు. అందరికీ తెలిసిన వాస్తవాలే.

జి.సి.సి, ద్వారా చింతపండు ప్రొక్యూర్‌మెంట్ నడుస్తోంది. పోయినసారి రు.10 ఇచ్చారు. ఈసారి ప్రొడక్షన్ ఎక్కువగా ఉండడంవల్ల దాదాపు 1 లక్ష మంది గిరిజనులకు ఉపాధి కల్పించడం కోసం జి.సి.సి. సర్వీసెస్ ద్వారా చేయాలనే ఆలోచనతో కొంటూనే ఉన్నారు. ప్రభుత్వం వారికి సహకరించి దీనితోబాటు మరొక ఏజెన్సీని కొనమనడం జరిగింది. పత్తి గురించి కూడా సభ్యులు మాట్లాడారు. దాదాపు అంచనాల ప్రకారంగా 33లక్షల బేళ్లు ఈ సంవత్సరం పండిస్తామన్నారు. దానిలో 29 లక్షలు ఇప్పటివరకూ కొన్నారు. ప్రైవేట్, సి.సి.ఐ ద్వారా జరిగింది. నిన్నటివరకూ 10.75 లక్షల బేళ్లు. ఇంకా 4 లక్షల బేళ్లు కొనవలసింది ఉంది. అది యావరేజ్ క్వాంటిటి కన్నా తక్కువగా ఉంది. ఏ విధంగా కొనడం అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పెట్టిన నిబంధనల్లో ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని మా ప్రభుత్వం వాటిని కొనడం జరిగింది. కొన్ని చోట్ల క్వాలిటీ లేకుండా తక్కువ ధరకు కొనడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. రైతులను ఆదుకునే ప్రభుత్వం ఈ ప్రభుత్వం కాబట్టి రైతుల ప్రభుత్వంగా ఆలోచన చేసింది. ఆ విధంగానే పని చేస్తుంది. ఈ ప్రభుత్వం చేసే విధానంలో ఏ జిమ్మిక్స్ లేవు. జాగ్రత్తగా చేయాలనే ఆలోచనతో పని చేయడం జరుగుతోంది. ప్రైస్ స్టెబిలైజేషన్ స్కీమ్స్ 1999-2000లో పెట్టడం జరిగింది. ఎలక్షన్ ఇయర్‌అని పెట్టారు.

దానిలో రెండు స్కీమ్స్. 1. మినిమం సపోర్ట్ ప్రైస్ 2. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్. అది ఏమీ కాకుండా, కొత్త ప్రైస్ స్టెబిలైజేషన్ స్కీమ్ పెట్టి దానిలో కొన్ని ఉత్పత్తులను ఆదుకోవాలని, ఆ ఎలక్షన్ ఇయర్‌లో వచ్చిన ఆలోచన తప్ప మిగతా సంవత్సరాలలో చేయలేదు. ప్రజల మీద ఈ విధంగా చేయడం దురదృష్టకరం. ఇప్పటికి మా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఇప్పుడున్న స్టాక్స్ మార్కెట్‌లో పోతే మార్కెట్‌లో మూమెంట్ ఉంటే తప్పకుండా రైతులను ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి సపోర్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. మిర్చిని మనం ఎక్స్‌పోర్ట్ చేసే దేశాలలో మెజారిటీగా శ్రీలంక, బాంగ్లాదేశ్. చైనా బాంగ్లాదేశ్‌తో విపరీతంగా ప్రైస్ సబ్సిడైజ్ చేసి అమ్ముతోంది. ఇక శ్రీలంక సునామి బాధతో ఉంది. ఇప్పుడు వారు ఆలోచించడం లేదు. వారు ప్రతి సంవత్సరం కొనే వారు. దీనికి సంబంధించి ఒక మంచి ఆలోచన ఏమంటే, మన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో బియ్యం మాదిరిగా మిర్చి, చింతపండు అలా చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తప్పకుండా దాని గురించి అధికారులు, వ్యవసాయ శాఖామాత్యులు, ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారని చెప్పడం జరిగింది. ఇలా చేయడం వల్ల మనం రైతులను ఆదుకోవడమేకాకుండా వారి కుటుంబాలను ఆదుకున్నవారమవుతాము. జి.సి.సి ప్రొక్యూర్‌మెంట్ అది కూడా మార్కెట్ ఇంటర్‌వెన్షన్, మార్కెట్ సపోర్ట్ సిస్టమే. వారికి కూడా తప్పకుండా సపోర్ట్ చేయవలసిన అవసరం ఉంది. (కం)

మ. 12.30

మార్కెట్ ఇంటర్‌వెన్షన్ లో రెగ్యులర్ ప్రాడక్ట్స్ కాకుండా, ట్రైబల్ ప్రాడక్టులను సపోర్టు చేయాల్సి ఉంది. దాని గురించి కూడా ఆలోచించాలి. తప్పనిసరిగా అంతా అమలు పరుస్తారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, కమీషనర్ అగ్రికల్చర్ కాస్టింగ్ ప్రెస్ చూస్తారు. ప్రైసెస్ ఏవైతే నిర్ణయిస్తున్నారో దాంట్లో మన సౌత్ నుండి ఎక్కువ రిప్రజంటేషన్ ఉండాలి. అప్పుడు మన సౌత్‌కి వాల్యూ ఇచ్చినట్లు అవుతుంది. మన వ్యూ చెప్పడానికి అవకాశం ఉంటుంది. గతంలో సౌత్ నుండి ఒకరో, ఇద్దరో రిప్రజంటేట్ చేసినట్లు తెలుస్తోంది. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కాబట్టి మనం చొరవ తీసుకొని తప్పనిసరిగా వారిని కోరి మన రిప్రజంటేటివ్ అక్కడ ఉండాలే చూడాల్సిందిగా చెపుతున్నాను. ఈ మొత్తం సిస్టమ్‌లో, మార్కెట్ సపోర్టు యాక్టివిటీలు ఏవైతే నడుస్తున్నాయో, వాటిలో, ఇప్పటి వరకు ప్రభుత్వం చేసిన పనులు చాలా ప్రశంసించేవిగా ఉన్నాయి. తప్పనిసరిగా ముందుకు తీసుకు వెళ్లాలి. తప్పనిసరిగా ధరలు పెంచాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు దీనిపై డిస్కస్ చేయడం జరిగింది. దీంట్లో ప్రభుత్వం రైతు సోదరులందరికి సపోర్టు చేస్తుంది. కాటన్ విషయంలో సి.సి.ఐ. నుండి తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఉంది. రఘువీరారెడ్డి గారు దీనిపై మాట్లాడడానికి ఢిల్లీ వెళుతున్నారు. వారు అక్కడ నుండి వచ్చిన తరువాత ఏదైనా డెసిషన్ వస్తుందని అనుకొంటున్నాను. ప్రభుత్వం, ఈ కష్ట సమయంలో రైతులను ఆదుకొంటోంది. ఇంకా ఆదుకోవాలని అనుకొంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. వెంకటనరసింహయ్య :- అధ్యక్షా, ఈ రోజు మద్దతు ధరలకు సంబంధించి చర్చ జరుగుతోంది. మద్దతు ధరలను నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాతిపదికపై ఈ ధరలను నిర్ణయిస్తోందన్న అంశాన్ని మనం ప్రధానంగా చూడాలి. ఈ ధరలను నిర్ణయించే సంఘాలు, ఆ సంఘ కమిటీలో, వ్యవసాయ రంగానికి సంబంధించిన రైతు ప్రతినిధుల పాత్ర ఏ మేరకు ఉందో పరిశీలించాల్సి ఉంది. ధరలు నిర్ణయించడానికి ప్రాతిపదికి ఏమిటి? అన్న దాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచించినప్పుడు, నిర్ణయించిన ధరలు, మద్దతు ధరల పేరుతో ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో, వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభం ఎదుర్కోవడంలో ధరలు అనే అంశం, అందులో బలీయంగా ఉందని తెలియజేస్తున్నాను. ఈధరలు నిర్ణయించే వారు సబబైన ధరలను నిర్ణయించడం లేదని మేము అభిప్రాయపడుతున్నాము. అందుకని, ఈ మద్దతు ధరలు కూడా నిర్ణయించే విషయం క్షుణ్ణంగా పరిశీలించాలి. వ్యవసాయరంగం ఎదుర్కొనే సమస్యలను ఆధారంగా చేసుకొని ఈ ధరలు నిర్ణయిస్తారా? పండించిన పంట ఎంత వస్తుందో చూసుకొని ధర నిర్ణయిస్తారా? అన్న అంశాలను చర్చించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే మద్దతు ధరలపై సబబుగా చర్చించడం ప్రధానాంశంగా ఉంటుంది. అందుకని నిర్ణయించిన ధరలు ఆచరణలో ఎలా వస్తాయన్న అంశాన్ని చర్చించాల్సిన పరిస్థితి ఉంది. ఈ అంశం చర్చించేప్పుడు, గత ప్రభుత్వాల యొక్క ఆనాటి ధరల పరిస్థితి, నేటి ఈ ప్రభుత్వ ధరల పరిస్థితి ఏమిటనే అంశాలను, ఎవరు ఎక్కువగా సహకరించారన్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని చూడాల.. ఏ ప్రభుత్వమైనా, వ్యవసాయ రంగంలో ధరలకు సంబంధించి న్యాయమైన దృష్టి పెట్టలేదని తెలియజేస్తున్నాను. వ్యవసాయ రంగంలో అనేక దశాబ్దాల నుండి ధరల వ్యత్యాసాలు, హెచ్చు తగ్గులు, వీటిని సేకరించే విషయాల్లో అనేక రెట్ల తేడాలు కనిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో నాలుగు వేల వరకు వెళ్లిన మిర్చీ, కొన్ని సందర్భాల్లో నాలుగు వందల నుండి ఆరు వందలకు వచ్చిన పరిస్థితి ఉంది. ప్రత్తి తదితర పంటల విషయంలోనూ, వ్యవసాయ రంగంలో వస్తున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొంటే, వ్యవసాయ రంగంలో ధరల అంశం కీలకంగా ఉందని తెలియజేస్తున్నాను. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచించినప్పుడు, ధరలు నిర్ణయించే సంఘాలు, రైతుల ప్రాతినిధ్యం బలీయంగా ఉండాలని కోరుతున్నాను. ఈ ధరల విషయంలో వ్యత్యాసాలు ఎగుడు దిగుడుల వల్ల వచ్చాయి. కానీ వ్యవసాయనికి ఆధారమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు, పెట్టిన పెట్టుబడులకు సంబంధించిన అంశాలు, వ్యత్యాసాలు, ఎగుడుదిగుడులు ఎప్పుడూ రాలేదు. పెరుగుదల తప్ప తరుగుదల రాలేదు. ఇవి దృష్టిలో పెట్టుకోవాలి. ఈ సమస్యలు దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, పంటలు పండించే రైతులకు, హెచ్చుతగ్గులు లోపభూయిష్టంగా బలీయంగా, నష్టదాయకంగా ఉన్నాయనే అంశం, సంక్షోభానికి దారితీసే పరిణామాల్లో ఒక భాగంగా ఆలోచించి, తగిన పద్ధతిలో ధరలు నిర్ణయించాలి. దీనిపై చర్చ జరగాలని చెపుతున్నాను. ఇప్పటి వరకు జరిగిన అంశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన దానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన దానికి కేంద్ర ప్రభుత్వం మంత్రి గారు చెప్పిన ప్రతిపాదన ఇచ్చిన విషయం,

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర, మన రాష్ట్రానికి అనుగుణంగా లేదన్న ప్రతిపాదన, హెచ్చుగా ఇచ్చిందనే పరిస్థితి ... అంటే కేంద్రంలో నిర్ణయించిన ధరల స్థిరీకరణ విషయం సరైంది కాదని అర్థమౌతోంది. సరైన విధంగా నిర్ణయించిన ధరలు ఔనా, కాదా ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ఈ పరిస్థితుల్లో, కనీసం, గత సంవత్సర పరిణామాలు చూస్తే, పత్తి ,మిర్చీ పసుపు వీటికి గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో వ్యత్యాసాలు చాలా తీవ్రంగా ఉన్నాయి. వెయ్యి రూపాయలు ప్రత్తిలో, మిర్చీలో, పసుపులో వ్యత్యాసాలు ఉన్నాయన్న విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. ఈ మార్కెట్ పద్ధతిలో నడుస్తున్న ఈ వ్యత్యాసాలకు అనుగుణంగా రైతులను ఆదుకోడానికి, ఈ మద్దతు ధర నిర్ణయించడం అనే అంశానికి వస్తే, అది ఆచరణలో రైతుకి అనుభవంలోకి వస్తుందా, రాదా అని ఆలోచించాలి. గుంటూరు, వరంగల్, ఖమ్మం, మిర్చీ మార్కెట్‌లో పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతోంది. ధర్నాలు చేస్తున్నారు. సి.సి.ఐ. వారు రూ. 2010లు గా ప్రత్తి ధర నిర్ణయిస్తే, వాస్తవంగా, రైతుకి దొరికింది రూ. 1950లు మాత్రమే. ప్రమాణాలకు అనుగుణంగా వస్తే నిబంధనలు చూడాలి. ప్రత్తిలో రైతుకి దక్కిన భాగం ఎంత? దీనికి రెండింతలు వ్యాపారస్థులకి దక్కింది. రైతులకు నామినల్‌గా దక్కింది.

మ. 12.40

మిగతా రైతులకు వాస్తవంగా రూ. 1800 లేక రూ. 1900 మాత్రమే దక్కిన పరిస్థితి ఉంది. ఇది వాస్తవ పరిస్థితి . మా శాసన సభ నియోజక వర్గం అయిన మధిర మార్కెటుకు నేను ఈ విషయమై పరిశీలనకు వెళితే మూడు రోజుల నాడే సిసిఐ ఈ ప్రత్తి మార్కెట్ ఓపెన్ చేస్తే ఎంత కొన్నది అనే విషయాన్ని మార్కెట్‌లో కనుక్కుంటే 2600 క్వింటాల్స్‌ను కొన్నట్లుగా చెప్పారు. రైతులు 600 క్వింటాల్స్ మాత్రమే కొనడం జరిగిందని చెప్పారు. అంటే మరి ఈ 2000 క్వింటాల్స్ ఎక్కడ కొన్నారని అడిగితే మార్కెట్ వారు గ్రామాలలో కొన్నారని చెప్పిన పరిస్థితి ఉంది. అంటే వారు వ్యాపారస్థుల వద్ద 2 వేల క్వింటాల్స్ కొని రైతుల నుండి 600 క్వింటాల్స్ కొని , ఈ రెండూ కలిపి 2600 క్వింటాల్స్‌గా వ్యాపారస్థులకు వేసే ధరలు వేసిన పరిస్థితి ఉంది. ఈ విధంగా ఆచరణలో నిర్ణయించినటువంటి మద్దతు ధర కూడా రైతులకు అందనటువంటి పరిస్థితి ఉంది అన్న విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఇప్పటికే ప్రత్తిలో వచ్చేటువంటి ప్రమాణాలు రాను రాను మొదటి, రెండవ దశకు వచ్చేటువంటి ప్రమాణాలు 10 శాతం పడిపోయే అవకాశం ఉంది. దాని వల్ల రైతు నికరమైన ఆదాయం లేక నష్టపోతున్నాడనే విషయాన్ని ముఖ్యమంత్రి గారు గమనించడం లేదు. ముఖ్యమంత్రి గారు ఆ విధంగా కొనడానికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఆశచూపించారు తప్ప దాని ధర ఎంత తీసుకుంటున్నారనే విషయానికి మనకు ప్రమాణం ఏదీ లేదు. మిర్చి పరిస్థితి చూస్తే గత సంవత్సరం ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను ఆదుకునేందుకు మిర్చిని కొన్న మాట వాస్తవం . అయితే ఆ కొనడంలో సంపూర్ణంగా కొనలేదు. ముఖ్యమంత్రి గారు ఈ కొనడం విషయంలో మధ్యలోనే వ్యాపారస్థులు జొరబడ్డారనే పేరుతో యిక్కడ ఈ కొనుగోలును ఆపివేయడం జరిగింది. గుంటూరు మార్కెట్‌లో రూ. 20 కోట్ల రూపాయలతో మిర్చి కొంటే , ఖమ్మంలో కనీసం రూ. 5 కోట్లకు కూడా ఈ మిర్చిని కొన్నటువంటి పరిస్థితి లేదనే విషయం ముఖ్య మంత్రి గారి దృష్టికి తెస్తే ఇప్పటికే చాలా నష్టదాయకంగా ఉందనే విషయాన్ని వారు చెప్పారు. అందువల్ల వ్యాపారస్థులు జొరబడి రైతులకు అందనీయనటువంటి పరిస్థితి ఇక్కడ కనపడుతున్నది. ఇందాక చెప్పినట్లు మహారాష్ట్రలో రూ. 2400 అమ్ముతూ ఉంటే ఆదిలాబాద్‌లో ఉన్నటువంటి వారు అందుబాటులో ఉన్నటువంటి ఆ మార్కెటు ఆశాజనకంగా లేదని చెబుతున్నారు. అందువల్ల మద్దతు ధర అన్నది రైతులకు నికరమైన ఉపయోగంగా కాకపోయినా నిర్ణయించినటువంటి మద్దతు ధర ఆచరణలో కూడా అమలు జరగడం లేదనే విషయాన్ని ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ పరిస్థితులకు సంబంధించి సరైన విధంగా చర్చించాలని కోరుతున్నాను. మద్దతు ధరలకు సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రి గారు ఒక మంచి విషయం చెప్పారు. మిర్చికి రూ. 3,500 ధర, ప్రత్తికి రూ. 2,500 ధర ఉండాలని మన ముఖ్య మంత్రి గారు ఇంతకు ముందు పత్రికలలో ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి సూచన చేశారనే విషయాలను మేము పత్రికలలో చదవడం జరిగింది. ఖచ్చితంగా ఆ ప్రతిపాదన అయినా ఈ శాసన సభలో పెట్టి దానికి ఇంత ధర ఉండాలనే విషయం ఆలోచించాల్సి ఉంది. ఆ విధంగా ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర వ్యవసాయరంగంలో ఉన్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని చెబితే , ఆ ధర మీద చర్చ పెడితే ఎంత ధర ఉండాలనే

ప్రతిపాదన చేస్తూ ప్రపోజ్ చేస్తే బాగుంటుంది. మిర్చికి రూ. 3,500 ధర, ప్రత్తికి రూ. 2,500 ధర పెట్టాలని కోరుతూ, ఈ విషయాల ప్రాతిపదికగా చర్చజరపాలని , ఎంత ధర పెట్టాలని ప్రపోస్ చేస్తూ, కేంద్రాన్ని అంత ధర అడిగేందుకు మనం ఒక ప్రతిపాదన చేయాలని కూడా నేను ముఖ్య మంత్రి గారిని కోరుతున్నాను. ఇప్పుడు జరుగుతున్న పరిస్థితుల మూలంగా రైతాంగానికి తగిన మేరకు న్యాయం జరగడం లేదని తెలియజేస్తున్నాను. ప్రత్తి కొన్న తర్వాత ఒక రోజు తర్వాత మిర్చి మార్కెట్‌లోకి వచ్చింది. ఇంకో 10 లేక 20 రోజుల వరకూ మిర్చి మార్కెట్ లోకి వస్తుంది. ఇప్పటికే మార్కెట్‌లో 20 రోజుల నుంచి మిర్చి వస్తున్నది. ఇంకో 20 రోజులు దాటితే అంది వచ్చినటువంటి మిర్చి అంతా ప్రైయివేటు వ్యాపార్తుల చేతుల్లోకి పోతుంది. అప్పుడు ధర పెంచినా కూడా అది ఉపయోగ పడేది వ్యాపారస్తులకు తప్ప రైతులకు కాదు. కాబట్టి తక్షణం ప్రభుత్వం ఈ విషయలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ,కేంద్ర ప్రభుత్వం నుండి సరైన ధర తీసుకునే విధంగా, ఈ నాటి ధరలకు అనుగుణంగా నిర్ణయించి ప్రపోజ్ చేసే విధంగా ఒక ప్రతిపాదన చేయాలని కోరుతున్నాను. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని , ఆ విధంగా చేయాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, రైతుల పంటలకు మద్దతు ధరల గురించి మనం ఈ రోజు చర్చించుకుంటున్నాం . వాస్తవంగా వ్యవసాయ రంగంలో మనం ఈరోజు అవసాన దశలోకి చేరుకున్నామన్నది మీకు తెలుసు. ఈ రోజు ఒక వైపు కరువు, ఇంకో వైపు చేతికి కొంత పంట వస్తే దానిని అమ్ముకుందామని రైతులు పోతే ' అమ్మబోతే అడవి – కొనబోతే కొరివి ' అన్నట్లుగా పరిస్థితులు దాపురించాయి. ఈ రోజు మిర్చి , పత్తి, పొగాకు, వేరుశెనగ, పసుపు వంటి మెట్ట పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర లభించని పరిస్థితి ఏర్పడింది. గిట్టుబాటు ధర కాదు కనీస మద్దతు ధర లభించే అవకాశం కూడా లేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కూడా ఈ రోజు కొనుగోలు చేసే నాధుడు లేడు. రైతాంగం నిరాశా నిస్పృహలో కొట్టుమిట్టాడుతోంది. ఆ పరిస్థితులలో ఏమి చేయాలో తోచక ఆవేదనతో రైతులున్నారు. గుంటూరులో కలెక్టర్ సాక్షిగా అందరి సమక్షంలో వారు తమ మిర్చి కుప్పలను తగులపెట్టుకునే పరిస్థితి వచ్చింది. దానిని మనం అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో మనం ఆలోచిస్తే ఈ పరిస్థితులు ఇప్పుడు వచ్చాయా అని ఆలోచిస్తే, గమనిస్తే అది ఈ రోజు వచ్చింది కాదని తెలుస్తుంది. గత 4 లేక 5 సంవత్సరాలుగా రైతుకు కనీస వద్దతు ధరకు పండించిన పంటను ఎవరూ కొనుగోలు చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనుగోలు చేసే సంస్థలు గానీ ఎవరూ సకాలంలో మార్కెట్‌లోకి రావడం లేదు. తర్వాత మధ్యదళారులు ప్రవేశించి తక్కువ ధరకు పంటను కొని ఈ ప్రభుత్వ సంస్థలకు ఎక్కువ ధరలకు అమ్ముతున్నటువంటి పరిస్థితి కనపడుతోంది. మిర్చి ధరను గురించి మనం చూస్తే , అది రెండు మాసాలుగా మార్కెటులోకి వస్తున్నది, అయినప్పటికీ దీనికి గుంటూరు, వరంగల్, ఖమ్మంలో చూస్తే మిర్చి ధర మంచి రకానికి క్వింటాల్‌కు రూ. 3,400 లు ఈ రోజు ఉంది. ఈ రోజు సామాన్య రకాలకు క్వింటాలుకు రూ. 3 వేల నుంచి రూ 2,500 మధ్య ఉండవలసిన మిర్చి ధర ఫిబ్రవరి 15 వ తేదీ నాటికి క్వింటాలుకు రైతు రూ. 1500 లేక 2000 రైతు నష్టపోతున్నది. వాళ్లు ఈరోజు ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు. అందువల్లనే రైతుల ఆత్మహత్యల పరంపర సాగుతున్నది. అయితే మేము, మా రైతు సంఘం నాయకులం అంతా కలసి ఫిబ్రవరి 16 వ తేదీన ముఖ్యమంత్రి గారికి స్వయంగా ఈ విషయమై ఒక మెమొరాండం ఇచ్చాం . వారు సానుకూలంగా స్పందించారు. కేంద్రంతో మాట్లాడి ప్రయత్నం చేస్తాం అని అన్నారు. కాకపోతే ఇంతవరకూ అది అమలు కాలేదనీ ఆవేదన ఉంది. మార్క్‌ఫెడ్‌తో నేను కూడా మాట్లాడాను. వారు పోయిన సంవత్సరం రూ. 50 , 60 కోట్లు మిర్చి కొని నిల్వ చేసుకున్నాం . ఇప్పుడు దానికే ఇంకా అమ్మకాలు జరగలేదు. మళ్లీ కొనడం అంటే డబ్బు ఎలా అని ఆవేదనతో ఉన్నామని చెప్పారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్న ప్రభుత్వంగా అందరిలో విశ్వాసం కలిగించేందుకు ప్రయత్నించాలి. ఎందుకంటే ఈ రోజు రైతు నిరాశా నిస్పృహలతో నిరాశకు గురవుతున్న నేపథ్యంలో పట్టుదలతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కనీస మద్దతు ధరతో అయినా కొనిపించడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీకు తెలుసు కేంద్రంలో ఉండేటువంటి ఎస్‌టిసి గానీ, నేఫెడ్ గానీ, కాటన్ కార్పొరేషన్, పొగాకు బోర్డు పొగాకు ఉత్పత్తులు ఇవన్నీ కేంద్రంలో ఉండే సంస్థలు మార్కెట్‌లో తీసుకుని కొనుగోలు చేస్తే తప్ప రైతులకు కనీస

మద్దతు ధర ఉండే పరిస్థితి లేదు. మనకు సంబంధించిన సివిల్ సప్లై కార్పొరేషన్ అంటే అది కేవలం వరి, మక్కలు తీసుకునే పరిస్థితి మార్క్‌ఫెడ్ ద్వారా గతంలో మిర్చి కొన్నారు. ఇప్పుడు కూడా మిర్చి కొనుగోలు చేయడం ద్వారా కనీసం ఈ రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. వరంగల్, ఖమ్మం, గుంటూర్లలో రైతులు ఏమీ తోచని స్థితిలో ఉన్నారు. అందువల్ల మధ్య దళారులు రైతులను దోచుకుంటున్నారు. వాళ్లు సంవత్సరం కాలం కష్టపడి , ఇబ్బందులు పడి పంటలు పండిస్తే ఈ మధ్య దళారులు గంట రెండు గంటల్లో ఏదో రేటుకు ఉత్పత్తులను కొనడం జరుగుతోంది. దాని వల్ల రైతు కష్టపడ్డదానికి లాభం రావడానికి బదులు నష్టం వస్తున్నది. మధ్యదళారులు ఏమో లాభాలు గడించి కోట్లకు పడగలెత్తుతున్నారు. ఈ మధ్య దళారుల దోపిడీ వ్యవస్థను అంతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక మైన చర్యలు తీసుకుని కొనుగోలు ప్రారంభించాలని కోరుతున్నాను.

అలాగే ప్రత్తికి సంబంధించిన దాదాపు 70,80 శాతం ఇప్పటికే కొనుగోలు అయిపోయింది. ఇంకో 15, 20 శాతం ఉంది దానికి సంబంధించి కూడా సరైన విధంగా ధరలు సిసిఐ వారు కొనుగోలు చేయక పోవడం మూలంగా కొనుగోలు ఆపడం జరిగింది. దానితో బైట ఆ పంటలను కొనేవారు లేక క్వింటాల్ రూ. 1000 లేక 1200 లకు అమ్ముకోవలసిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. దీనికి సంబంధించి ప్రభుత్వం పరిశీలన చేయాలని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. అలాగే పొగాకు కొనుగోలు ప్రారంభం అయ్యాయి. ఆక్షన్ ప్లాట్ ఫారాలు ప్రారంభం అయ్యాయి. ప్రారంభంలో తేలిక నేలలలో పొగాకు రైతులకు ఆంధ్ర ప్రదేశ్‌లో కెజికి రూ. 50 లు కూడా పడటం కష్టంగా ఉందని వార్తలు వస్తున్నాయి. కర్ణాటకలో రూ. 60 పైగా కెజి ని కొనుగోలు చేస్తున్నారు.

మ. 12.50

అధ్యక్షా, ఇక్కడ నల్లరేగడి అయితే క్వింటాలు 30 రూపాయలకు పడిపోయే ప్రమాదం ఉన్నది. ఇంకా కొనుగోలు లేకపోతే దీనితో ఏమి చేయాలి? పొగాకు రైతులు నిరాశ పడుతున్నారు. గతంలో పొగాకును కాల్చివేసిన పరిస్థితి కూడా ఉన్నది. దానితో అనేక నష్టాలు పాలైనటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా ఈ పొగాకు రైతుల సహకార సంఘాలకు 50 కోట్ల రూపాయలు పెట్టుబడి ఇచ్చి తద్వారా కొనుగోలు చేయించడానికి ప్రయత్నం చేస్తే మంచిదని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే పొగాకు బోర్డుతో కొనుగోలు చేయించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 200 కోట్ల రూపాయలు రుణం ఇప్పిస్తే తద్వారా వాళ్లు కొనుగోలు చేసి తప్పనిసరిగా పొగాకు ఉత్పత్తి చేసే రైతులను ఆదుకోడానికి వీలు వుంటుంది. అందువల్ల ప్రభుత్వం చొరవ తీసుకోవలసిన అవసరం వుంది. కనీసం ఏరకమైన పద్దతుల్లో ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే ఉల్లి, టమోటా, కొబ్బరి, వేరుశనగ, ధాన్యం అనేక పంటలకు సంబంధించి కూడా రైతాంగం ధరలు లేక విలవిలలాడుతున్నారు. అందువల్ల ప్రభుత్వం రైతులను రక్షించడానికి ఈ కొనుగోలు సంస్థలు తప్పనిసరిగా ముందుకు రావలసిన అవసరం వున్నది. అందువల్ల ఆ సంస్థలను తప్పనిసరిగా కొనుగోలు చేయించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం వున్నది. ప్రస్తుతం జరుగుతున్న తీరులో కొంత కాలం తరువాత చూస్తే ప్రభుత్వ సంస్థలు మార్కెటులను ప్రారంభించి రైతాంగానికి ఇస్తే పెద్దగా ఉపయోగం వుండదు. రైతుల ఉత్పత్తులు వస్తున్న వెంటనే కొనుగోలు ప్రారంబిస్తే రైతాంగానికి చేరుతుంది. లేకపోతే మధ్య దళారీలు కొనుగోలు చేసిన తరువాత ఈ ప్రభుత్వ సంస్థలు మార్కెట్టులోకి వస్తే రైతులకు లాభం కాదు. మధ్య దళారీలకు లాభం వచ్చే పరిస్థితి ఉంటుంది. అందువల్ల ఆరుకాలం కష్టపడి రైతు నష్టపోయే ఆత్మహత్యలకు నెట్టబడుతున్న పరిస్థితులు. దీనికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని రైతులను ఆదుకోడానికి సమీక్ష చేయవలసిన అవసరం వున్నది. అందువల్ల దానికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకమైన కార్యచరణ రూపొందించుకొని మిర్చి, పత్తి, పొగాకు పంటలకు కనీస మద్దతు ధరలు వచ్చేటట్లు చూడవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*శ్రీ కె.ప్రతాపరెడ్డి: అధ్యక్షా, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర రైతులకు ఇవ్వకుండా ఈ రోజు కాదు అనాదిగా ఈ విషయంలో రైతుకు అన్యాయం జరుగుతావున్నది. వ్యవసాయం ఉత్పత్తి తప్ప ఈ దేశంలో ఏ ఉత్పత్తులకైన ఉత్పత్తి చేసిన వారికి ధరలు నిర్ణయించే అధికారం ఉన్నది. కాని వ్యవసాయ రైతుకు వాళ్లు పండించే పంటలకు ధర నిర్ణయించే అధికారం లేదు. దీనివల్ల రైతులు ఎంతోమంది ప్రతి సంవత్సరం పెట్టిన పెట్టుబడి కూడా రాక అప్పుల బాధకు ఆత్మహత్యలు చేసుకున్నారు. ముఖ్యంగా మా తెలంగాణా ప్రాంతంలో ప్రతిసంవత్సరం కొన్ని వేల మంది రైతులు వారు వేసిన పంటలకు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చాలా వున్నాయి. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డిగారు 2004 సంవత్సరం ఖరీఫ్ పంటకి కేంద్రానికి సిఫార్సు చేసిన ధరలు అదే విధంగా కేంద్రం నిర్ణయించిన ధరలు మనకు తెలియచేశారు. దాని ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర వరిధాన్యం 680, 645 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర 590, 560 రూపాయలు, మొక్కజొన్నకు 538 రూపాయలు నిర్ణయిస్తే కేంద్ర ప్రభుత్వం 525 రూపాయలుగా నిర్ణయించింది. వేరుశనగ 2268 రూపాయలుగా నిర్ణయిస్తే కేంద్ర ప్రభుత్వం 1500 రూపాయలుగా నిర్ణయించింది. ప్రొద్దుతిరుగుడు విత్తనాలు 2035 రూపాయలుగా నిర్ణయిస్తే, కేంద్ర ప్రభుత్వం 1340 రూపాయలుగా నిర్ణయించింది. ముడిప్రత్తి 2700, 2487 రూపాయలు గా నిర్ణయిస్తే కేంద్ర ప్రభుత్వం 1760, 1960 రూపాయలుగా నిర్ణయించింది. అదే విధంగా గడ్డి నువ్వులు చూస్తే 1180 రూపాయలు నిర్ణయిస్తే, కేంద్ర ప్రభుత్వం 1180 రూపాయలుగా నిర్ణయించింది. దీనిని బట్టి చూస్తే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ఎక్కువ పంటలు మన రాష్ట్రంలో ఏవి పండుతాయో వాటికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన ధరలు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు కాని ఒక్క నువ్వులకు మాత్రమే ఒప్పుకొంది. దీనిని బట్టి చూస్తే నాకు ఒక సామెత గుర్తు వస్తుంది. గతంలో ఒక ఆయన గుమ్మడికాయ వదిలి వేసినట్లుగా, అనాదిగా ఈ సామెత చెప్పుకుంటాము. ఒక పెద్ద మనిషి గయకు వెళ్లి వాళ్ల పెద్దలకు పిండంపెడితే, ఆ బ్రాహ్మణుడు నీకు ఇష్టమైనది ఒకటి పెద్దలకు వదిలివేయమని చెబితే నేను గుమ్మడికాయ వదిలివేశాను అని చెప్పినాడు ఆ పెద్దమనిషి, ఎందుకంటే గుమ్మడికాయ తనకు వాడకంలో ఎక్కువ లేదు. దాని అవసరం కూడా ఎక్కువ లేదు. కాబట్టి అవసరం లేని దానిని వదిలి వేసినట్లుగా, మనకు నువ్వులు ఎక్కువగా పండవు, చాలా తక్కువ పంట, ఆ ఒక్క పంట మాత్రమే యాజ్ ఇట్ ఈజ్ కేంద్ర ప్రభుత్వం ఒప్పుకొంది. ఈ రకంగా చూస్తే రాష్ట్రంలో రైతులకు ఏ రకంగా పరిస్థితులు ఉన్నాయో, ఇక్కడ ఉన్నటువంటి నేల, వర్షపాతం,రైతుకు పెట్టుబడి ఎంత అవుతుంది వాటిని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తే ఆ ధరలు ఒప్పుకోకపోగా, తక్కువ చేశారు. ఇది రైతులకు చాలా అన్యాయం జరుగుతోంది. ఈ రకంగా రాష్ట్ర రైతులకు అన్యాయం జరుగుతావున్నది. ఎందుకంటే కేంద్రంలో అగ్రికల్చర్ ప్రయిస్ కమీషన్ వున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన రేట్లు అగ్రికల్చర్ ప్రయిస్ కమీషన్ కేంద్రంలో ఒప్పుకోవాలి. దాంట్లో ఉన్న వారు బ్యూరోక్రట్సు, దళారుల వ్యవస్థలో సంబంధించిన వారు మాత్రమే ఉన్నారు. రైతుల గురించి తెలియచేసే వాళ్లు ఎవరు లేరు. మన రాష్ట్రం నుంచి ఇక్కడ వాతావరణం, పంటలు, పెట్టుబడి, భూముల గురించి తెలిసిన వాళ్లు కమీషన్‌లో వుంటే న్యాయంగా ఉన్నాయని చెప్పే అవకాశం వుంటుంది. కాబట్టి మన వాళ్లు అక్కడ లేకనే మనకు ఆ రకంగా అన్యాయం జరుగుతావున్నది. నేను కోరేది ఏమంటే ఈ అగ్రికల్చర్ ప్రయిస్ కమీషన్‌లో మన రాష్ట్రం నుంచి ఒక రైతు కమీషన్‌లో మెంబరుగా ఉండాలి. మన రైతు అక్కడ ఉన్నప్పుడు మన పరిస్థితులు వాళ్లకి చెప్పి సరైన ధర నిర్ణయించి కోరే విధంగా వుంటుంది. కాబట్టి మన రైతు అందులో మెంబరుగా ఉండేందుకు చర్యలు తీసుకోమని కోరుతున్నాను. రైతు ఎంతో కష్టపడి అప్పులు చేసి వర్షాభావం వచ్చినా ఎదుర్కొని పంటలు పండించుకొంటే చివరికి పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయనందున దళారి వ్యవస్థలో చాల మోసపోతున్నారు. మార్కెట్టులోదళారులు ధర తక్కువ చేస్తూ మేము కొనమని చెబుతూ వుంటారు. ఆ రకంగా కొంతమంది డీలర్సు ఒక గ్రూపుగా ఏర్పడి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాకుండా మనం ఈ ధరకే కొందామనిచెప్పి రైతుకు అన్యాయం చేస్తున్నారు. పంటకు పెట్టుబడి పెట్టిన రైతు, తన అప్పులు తీర్చుకోవాలని ఖర్చులు వెళ్ల తీసుకోడానికి డబ్బులు కావాలి కాబట్టి ఆ పంటను తక్కువ ధరకే అమ్ముకోక తప్పడం లేదు. కాబట్టి దళారి వ్యవస్థను

---

* An asterisk before the name indicates confirmation by the Member.

ఉండకుండా చేయాలని నేను కోరుతున్నాను. పంటలు రాగానే దళారులు కృత్రిమ మార్కెటు కల్పించి తక్కువ ధర వచ్చేటట్లు చేస్తారు. ఆ విధిలేక రైతు అమ్ముకొనే పరిస్థితి వున్నది. ఆ సరుకును గోడౌన్సులో స్టాకు పెట్టుకొని మళ్లీ రైతుకు అవసరం వున్నప్పుడు ధరలు పెంచుతారు. రైతుకు చాలా అన్యాయం జరుగుతున్నది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని దళారుల వ్యవస్థ నుంచి కాపాడాలని కోరుతున్నాను. ఈ మధ్య నా చేర్యాల నియోజకవర్గంలోని మద్దూరు మండలములో గల కవల్లంపల్ల గ్రామములో ఒక దళారి దాదాపుశ 3 లక్షల ప్రత్తి రైతుల నుండి కొనుగోలుచేసి, పరారు అయ్యాడు. పండిన పంటకు గిట్టుబాటు ధర రాక, దళారి చేసిన మోసానికి రైతులు ఆత్మహత్య చేసుకొనే ప్రయత్నములో ఉన్నారు. వారిని ఆదుకోవాలని నేరు కోరుతున్నాను. గత ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ఆధారం లేక, రాయితీలు లేక కష్టాలు ఎదుర్కొనటువంటి రైతులను గౌరవనీయులైన రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి కాగానే రైతు బంధువుగా రైతుకు ఎన్నో రకాలుగా సహాయం చేస్తున్నారు. రైతులు సంక్షేమం కొరకు పాటుపడుతున్నారు. దానిలో భాగంగానే ఎక్కడ వీలైతే అక్కడ ఇరిగేషన్ ప్రాజెక్ట్సు చేపట్టి నీరు ఇవ్వడానికి కృషి చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో మా చేర్యాల నియోజకవర్గం చాలా వెనుకబడి సముద్ర మట్టానికి ఎత్తైన ప్లేస్‌లో ఉన్నది. కరువుతో వరుసగా 10 సంవత్సరాలుగా ఉన్న ప్రాంతాలకు నేను ఒక ఎలైన్‌మెంట్ తయారు చేసి గోదావరి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా నీరు ఇవ్వాలని చెప్పి నేను రిప్రజంటేషన్ ఇచ్చాను. నేను ఇచ్చిన ఎన్‌లైన్‌మెంటు ప్రకారం గౌరవ ముఖ్యమంత్రిగారు గోదావరి లిఫ్టు ఇరిగేషన్‌లో మాకు ఇప్పుడు వాటర్ శాంక్షన్ చేశారు. దానికి మా నియోజకవర్గం అందరి తరుపున నా కృతజ్ఞతాభినందనలు తెలియచేస్తున్నాను.

మ.1.00

ప్రభుత్వం రైతులకు సహాయంచేసే దిశలో ముందుకుపోతున్నప్పుడు కనీస మద్దతుధర కల్పించటం కూడా ముఖ్యమైన విషయం. పెద్దలు మాట్లాడేప్పుడు చెప్పారు. తెలంగాణాలో గతంలో పుట్టెడు వడ్లు ఇస్తే ఒక తులం బంగారం వస్తుందట. ఆనాడు 8 బస్తాల ధాన్యం ఇస్తే 10 గ్రాముల బంగారం వచ్చేది. ఆనాడు పరిస్థితులు ఆరకంగా ఉన్నాయి. గత 20 ఏళ్లనుండి చూస్తుంటే ధాన్యం ధర తగ్గుతోంది, బంగారం ధర పెరుగుతోంది. ప్రపోర్షనేట్‌గా చేయటానికి అవకాశం కూడా లేకుండా పెరిగిపోయింది.

పారిశ్రామిక ఉత్పత్తులతో వీటిని కంపేర్‌చేస్తూ ఆవిధంగా రేట్లు ఉండేట్లు చూడాలి. Justice delayed is justice denied అనే మాట మనందరం వింటూనే ఉన్నాము. మనం రైతుల పంటలకు ధరలు ఎప్పుడు నిర్ణయించాలి? ఒక పారిశ్రామికవేత్త తాను ప్రొడ్యూస్‌చేయబోయే ఏ వస్తువుకైనా ముందు ఆ వస్తువుపై పెట్టుబడి పెట్టేముందు లేక ఒక కంపెనీ పెట్టేముందు వస్తువుయొక్క కాస్ట్ ఎంత అవుతుంది, ల్యాండ్ కాస్ట్, మెషినరీ కాస్ట్, లోన్ కాస్ట్, అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్, వర్కింగ్ క్యాపిటల్ మొదలైనవన్నీ వర్కౌట్ చేసుకుని దాని ప్రకారం ఇంత ఖర్చవుతుందని, ఇంత టాక్స్ అవుతుందని, అవన్నీ యాడ్‌చేసుకున్న తరువాత పారిశ్రామికవేత్త ఆ వస్తువు ధర నిర్ణయిస్తాడు. Before starting the company, he will settle the rate of the product. And he will sell the product also the same way. ఆ అధికారం ఆయనకు ఉన్నది.

మన రాష్ట్రంలో దాదాపు 70% నుండి 80% మంది రైతులు ఉన్నారు. ఎక్కువమంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారు. ఈ రైతులకు వారి ఉత్పత్తులకు ధర నిర్ణయించుకునే అధికారం ఎలాగూలేదు. కాని ప్రభుత్వం ఎప్పుడు వారి పండించిన పంటలకు ధర నిర్ణయించి ప్రకటించాలి? రైతులకు ఖరీఫ్, రబీ అనే రెండు పంటలు ఉన్నాయి. ఖరీఫ్‌ను తెలంగాణాలో రోహిణికార్తె అంటారు. ప్రతి సంవత్సరం మే 24వ తేదీ రోహిణకార్తె వస్తుంది. వర్షాలు వస్తే మనం పంటలు వేసుకుంటాము. రైతులు ఖరీఫ్‌లో ఏయే పంటలు వేస్తారో మనందరకు తెలుసు. తెలంగాణాలోగాని, రాష్ట్రం మొత్తంలోగాని ఎఝక్కడెక్కడ ఏయే పంటలు వేస్తారో మనకు తెలుసు. అన్ని పంటల రేట్లను ముందుగానే నిర్ణయించాలి. పంట పండిన తరువాత ఈ రేటు మేము ఇస్తాము, ఇది కనీస మద్దతు ధర అని ప్రభుత్వం ప్రకటించాలి. మే మొదటి వారంలో ఖరీఫ్ పంటకు,

అదేవిధంగా రబీ పంట వేసే 15 రోజుల ముందు ధర నిర్ణయించి ప్రకటించాలి. ఆ ధరలు కూడా కేంద్రప్రభుత్వ అనుమతి తీసుకుని ప్రకటించాలి. ప్రకటించిన ధరలు పంట పండిన తరువాత వాటికి అమలుచేయాలి. కనీస మద్దతు ధర ఇచ్చి వాటిని కొనుగోలుచేయాలి. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుంది. ఈ రకంగా కనీస మద్దతుధర ముందే ఎనౌన్స్‌చేస్తే రైతుకు ఒక అవకాశం ఉంటుంది. ఏ పంట వేసుకోవాలి, ఏ పంట వేసుకుంటే లాభం వచ్చే అవకాశం ఉన్నది, ఏ పంటకు ఏ రకమైన పెట్టుబడి పెట్టుకోగలను అని పలువిధాలుగా ఆలోచించి పెట్టుబడి పెట్టుకునే అవకాశం ఉన్నది. ఆవిధంగా అన్ని రకాలుగా ఆలోచించుకుని తనకు వీలైన విధంగా, తనకు అనుకూలమైన విధంగా అంచనా వేసుకుని రైతు పంట వేసుకుంటాడు. తదనంతరం గవర్నమెంట్ కనీస మద్దతుధరను అమలుచేస్తే రైతు బాగుపడతాడు. ఆ రకంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఈరోజు తెలంగాణాలోని ప్రతి ఊరిలో ప్రతి కుటుంబం కాటన్ పండిస్తోంది. ఇది కమర్షియల్ క్రాప్ కాబట్టి డబ్బు వస్తుందని వేసుకుంటున్నారు. గత మూడు, నాలుగు సంవత్సరాలనుండి పంటలు పండక రైతులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. నా చేర్యాల నియోజకవర్గంలో అగ్రికల్చురల్ మార్కెటింగ్ కమిటీలు ఉన్నాయి. చాలావరకు కొనుగోలు కేంద్రాలలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు రావటంలేదు. వారి సెంటర్స్ పెట్టటంలేదు, కొనుగోలు చేయటంలేదు. చేర్యాల నియోజకవర్గంలోని మద్దూరు మండలంలో వల్లపాక గ్రామం ఉంది. అక్కడి రైతులు అంతా కలిసి మూడు, నాలుగు లక్షల రూపాయల విలువచేసే కాటన్‌ను ఒక దళారీ చేతిలో పెట్టారు. కాటన్ తీసుకున్న ఆ దళారీ దానిని వేరేవారికి అమ్ముకుని పరారయ్యాడు. ఇప్పుడు ఆ దళారీపై కేసు నమోదుచేశారు. అప్పులు తెచ్చుకుని ఆరు నెలలు కష్టపడిన తరువాత ఈరోజు దళారుల చేతిలో రైతులు చిక్కుకుంటే వారి పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి. వారు ఆత్మహత్యలు కాకుండా ఏమి చేసుకుంటారు? ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం, రైతుల మేలుకోరే ప్రభుత్వం కాబట్టి కనీస మద్దతుధరను పంటలు వేసే ముందుగానే నిర్ణయించి కేంద్రప్రభుత్వ అనుమతి తీసుకుని అమలుచేసేట్లు చూడాలి.

ప్రతి నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలుపెట్టాలి. గౌరవసభ్యులు చాలా విషయాలు చెప్పారు. ప్రత్తిగురించి, మద్దతుధరగురించి చెప్పారు. వాటి రేట్లు కూడా చెప్పారు. కనీస మద్దతుధర రూ.2,500 ఉండాలి. సబబు ధరల పట్టికను గౌరవ వ్యవసాయశాఖామంత్రిగారైన రఘువీరారెడ్డిగారు ఇచ్చారు. కొనుగోలు కేంద్రాలలో ఆ రేట్లు రైతులకు చెల్లించేవిధంగా వాటిని అమలుచేయాలి. కొనుగోలుచేసే విషయంలో ఎన్నో సంస్థలు ఉన్నాయి. రైతులనుండి ధాన్యం కొనుగోలుచేయటానికి కేంద్ర వాణిజ్య మండలి ఉన్నది. పొగాకు, పసుపువంటి వాణిజ్య పంటలను అది కొనుగోలుచేయాలి. మార్క్‌ఫెడ్ ఉన్నది. అన్ని పంటలను అది కొనుగోలుచేయాలి. ఒక్క ధాన్యం, పొగాకు, ప్రత్తి మాత్రమే కాకుండా రైతులు ఏది పండిస్తే అది వారు కొనుగోలుచేయాలి. డి.సి.ఎమ్.ఎస్.లు (డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్) ఉన్నాయి. అవి కూడా అన్నీ కొనుగోలుచేయాలి. నాఫెడ్ మిర్చి కొనుగోలుచేయాలి. నూనెధాన్యాలను ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు కొనుగోలుచేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఆయా సంస్థల కొనుగోలు కేంద్రాలు ఉండాలి. అగ్రికల్చురల్ మార్కెటింగ్ కమిటి అనండి, మరి ఏదైనా అనండి. మీకు అనుకూలమైన సెంటర్స్ పెట్టండి. అయితే ప్రతి నియోజవర్గ హెడ్‌క్వార్టర్స్‌లో వీటి కొనుగోలు కేంద్రాలు ఉండాలి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రైతులనుండి ఇవి కొనుగోలుచేయాలి. ఆరకంగా చేసినప్పుడే రైతుకు సరైన న్యాయం జరుగుతుంది.

రైతులకు కావలసిన వనరులను మీరు ఇస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు రైతులకు వనరులు ఇవ్వటానికి, సబ్సిడి ఇవ్వటానికి, సాగునీరు ఇవ్వటానికి ముందుకువచ్చి ఖర్చుకు వెనుకాడకుండా చేస్తున్నారు. వారి ఆధ్వర్యంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఉపయోగించుకుని రైతులు పండించిన పంటలకు సరైన మద్దతుధర ఇచ్చినప్పుడే రైతుకు న్యాయం జరుగుతుంది. ఒక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ క్రియేట్‌చేయటమే కాదు, గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ఖరీఫ్, రబీ పంటలకు 15 రోజులకు ముందు వివిధ పంటల ధరలు నిర్ణయించి అమలుచేయాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ఇది అత్యంత కీలకమైన సమస్య. మినిమమ్ సపోర్ట్ ప్రైస్ విషయం వచ్చినప్పుడు దీనిపైన సీరియస్‌నెస్ లేదు. ఇంతకుముందు మిత్రులు దయాకరరావుగారు మాట్లాడుతూ మా ప్రభుత్వం బాగాచేసింది, ఈ ప్రభుత్వం బాగా చేయలేదని అన్నారు. ఈ హౌస్‌లో ఎవరైతే ఎమ్.ఎల్.ఎ.లు ఉన్నారో వారు చాలావరకు రైతులే, లేక రైతుల సపోర్ట్ తీసుకుని వచ్చినవారే. ఇక్కడకు వచ్చిన తరువాత మనం రైతుల సమస్యలను విస్మరించి వేరే సమస్యలపై కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాము. కాని గౌరవ ముఖ్యమంత్రిగారు రైతు సమస్యలపై స్పందించి రైతులకు న్యాయం జరగాలని, లాభం చేకూరాలనే ఉద్దేశ్యంతో వారికి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇవ్వటం, వారిని స్ట్రెంగ్థెన్‌చేసే విషయంలో ఎక్కువ శ్రద్ధపెట్టటం చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత నాకు తెలిసినంతవరకు అగ్రికల్చర్‌కు వీక్ మినిష్టర్స్ ఉన్నారు. రఘువీరారెడ్డివంటి మంచి స్ట్రాంగ్ మినిష్టర్‌ను ఇప్పుడు ఆ శాఖకు పెట్టారు. ఆయన బాగా పనిచేస్తున్నారు. అగ్రికల్చరల్ ప్రైసెస్ కమిషన్ దేశంలో ఉన్నది. ఎ.పి.సి.వంటి కమిషన్‌ను రాష్ట్రంలో స్థాపించాలి. పంట రైతు చేతికి వచ్చినప్పుడు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ దొరకటంలేదు. వ్యవసాయం స్పెక్యులేషన్ అయిపోయినది. వ్యవసాయంకంటే క్లబ్బులలోకి వెళ్లి పేకాట ఆడుకుంటే మంచిగా ఉంటోంది. పసుపు పండిస్తే ఇంత ఇస్తాము, ధాన్యం పండిస్తే ఇంత ఇస్తాము, మొక్కజొన్న పండిస్తే ఇంత ఇస్తాము, మిర్చి పండిస్తే ఇంత ఇస్తాము అని రైతులకు ముందుగానే చెబితే లాభదాయకంగా ఉంటుంది. మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌లేక రైతులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. చెరుకుకు, వేరుశెనగకు, పసుపుకు, మొక్కజొన్నలకు, మిర్చికి పంట రైతు చేతికి వచ్చిన తరువాత గిట్టుబాటుధర లేదు. రైతులు నానా అవస్థలుపడుతున్నారు. మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌కంటే వారిని స్ట్రెంగ్థెన్‌చేయటానికి ఎలక్ట్రిసిటి సబ్సిడి, ట్రాక్టర్స్‌మీద , పనిముట్లమీద సబ్సిడి ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అటువంటప్పుడు ప్రైసెస్‌లో కొంత వేరియేషన్ వచ్చినప్పటికీ ఎదుర్కోగలము. ఇప్పుడు పరిస్థితి గమనిస్తే కార్లు జీరో పర్సంట్ ఇంట్రెస్ట్‌కు ఇస్తున్నారుగాని ట్రాక్టర్స్ ఇవ్వటంలేదు. కోఆపరేటివ్ సెక్టార్‌లో ట్రాక్టర్స్‌ను ఆవిధంగా ఇవ్వటంలేదు. అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్ మీదగాని, ట్రాక్టర్స్‌మీదగాని సబ్సిడి ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

ము.1.10

Look at the expenditure part also. అధ్యక్షా, మీరు చూడండి. ఒకపక్క మన రాష్ట్రంలో రైతులకు మినిమం సపోర్ట్ ప్రైస్ లేదని మనం బాధ పడుతుంటే మరోపక్క గ్లోబలైజేషన్ వల్ల అంతర్జాతీయ కంపెనీలు రంగప్రవేశం చేసి మన వాళ్ల దగ్గర తక్కువ ధరకు కొని మనకే ఎక్కువ ధరలకు అమ్మే పరిస్థితి వచ్చింది. ఉదాహరణకు కెంటకీ చికెన్ కంపెనీ వాళ్లు మన వాళ్ల దగ్గర పది రూపాయలకు కిలో చొప్పున కొని వాళ్లు మాత్రం 50 రుపాయలకు అమ్ముతున్నారు. కాబట్టి ఇలాంటి వాటిని క్రమబద్ధీకరించవలసిన అవసరముంది. ఒక వైపు రైతులు తమ పంటలకు తగిన ధరలు లేక బాధపడుతున్న విషయాన్ని గమనించి వాళ్లకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు మరోపక్క పౌల్ట్రీ ఫార్మర్స్, షీప్ బ్రీడర్స్ మరియు షీప్ గ్రోయర్స్ లాంటి వాళ్ల పరిస్థితి కూడా ఆలోచించవలసిన అవసరముంది. ఈనాడు పది లేక 20 ఎకరాలున్న రైతు విషయం గురించి ఒకసారి ఆలోచించినప్పుడు తాను పండించిన పంటను అమ్ముకున్నప్పటికీ look at the expenditure. ఈ నాడు పది, 20 ఎకరాల్లో పంట పండించిన రైతు తన భార్యాపిల్లలతో సరదాగా కనీసం ఒకటి, రెండు రోజులు ఫైవ్ స్టార్ హోటల్‌లో గడిపే పరిస్థితి వున్నదా? We are depriving the cultivator his basic rights. అందుకే గతంలో దేవీ లాల్ చరణ్ సింగ్ లాంటి నాయకులు రైతుల క్షేమంకోసం కృషి చేసేవారు. అందుకే వారి సౌకర్యాల కోసం ఆలోచించి ఢిల్లీలో అశోక్ యాత్రి నివాస్ అనే ఫైవ్ స్టార్ హోటల్లో కన్సెషన్ రేట్లకు ఇచ్చి ఎంజాయ్ చేసుకొమ్మని ఈ అవకాశం కల్పించారు. అదేవిధంగా ఈ నాడు రైతులు తమ భార్యకో తల్లికో కార్పోరేట్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ ఇప్పించలేని పరిస్థితి వుంది. తాను కష్టపడి పండించి ఒక లక్ష రూపాయలో, రెండు లక్షల రూపాయలో సంపాదించినా ఆ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ చేసిన తరువాత మూడు లక్షలో, నాలుగు లక్షలో బిల్లు వస్తే ఏ విధంగా భరించగలడు? కాబట్టి రైతుల విషయంలో ఇలాంటి అంశాలను కూడా ఆలోచించవలసిన అవసరముంది. తమ పంటలకు తగిన గిట్టుబాటు ధరలు లేవని బాధ పడుతున్న ప్రస్తుత పరిస్థితులలో రైతులు తొందరపడి తమపంటలను తక్కువ ధరలకు

అమ్ముకోవద్దని ప్రభుత్వం వారికి మద్దతు ధర ప్రకటించేందుకు కృషి చేస్తున్నదని చెప్పాలి. తప్పనిసరిగా వారికి మార్క్‌ఫెడ్ ద్వారా గిట్టుబాటు ధరలు కల్పించే ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ సివిల్ సప్లైస్ ద్వారా వీటిని క్రమబద్దీకరించేలా వెంటనే ఉత్తర్వులు జారీ చెయ్యాలి. తరువాత మార్కెటెంగ్ విధానాన్ని కూడా స్ట్రెంగ్తెన్ చేస్తూ మార్కెటింగ్ కమిటీలలో ఎక్కడికక్కడ వున్న లీకేజెస్‌ను అరికట్టాల్సిన అవసరముంది. మార్కెటింగ్ కమిటీలలో అమితంగా మధ్య దళారీల వ్యవస్థ ప్రబలిపోయిన ఈ తరుణంలో దానిని సమూలంగా నిర్మూలించడంతో పాటు మార్కెటింగ్ కమిటీస్‌ను కూడా స్ట్రెంగ్తెన్ చేయాల్సిన అవసరముంది. అదే విధంగా కొనుగోలు విధానాన్ని కూడా మరింత పకడ్బందీగా తయారు చేసి నాఫెడ్ ద్వారా కాని, మార్క్‌ఫెడ్ ద్వారా కాని లేదా సివిల్ సప్లైస్ ద్వారా కాని కొనుగోళ్లు జరిపేలా ఏర్పాటు చెయ్యాలి. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరా రెడ్డి గారుమన రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విషయంలో నాఫెడ్‌ను రంగంలోకి దించడానికి అవసరమైన నెగోషియేషన్స్ చేయడానికి ఢిల్లీకి వెళ్లడం చాలా సంతోష దాయకం. వారు నాఫెడ్‌తో వారు నెగోషియేషన్స్ సక్సెస్‌ఫుల్‌గా జరిపి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలోనూ సక్సెస్‌ఫుల్‌అవ్వాలని ఆశిస్తున్నాను.అదే విధంగా మార్కెట్ యార్డ్స్ ఎక్కువగా ఓపెన్ కావడానికి తగిన చర్యలు తీసుకొని రాబోయే రోజుల్లో మార్కెటు యార్డుల ద్వారా పూర్తిగా కొనుగోళ్లు జరిపేలా ఆదేశించాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా మా మెట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో ని ఇబ్రహీంపట్నం, మల్లాపురం, మేడిపల్లి, కత్లాపూర్, కొరుట్ల నాలుగు మండలాలలోనూ ప్రతి మండల పరిధిలోనూ ఎక్కువ మార్కెట్ యార్డ్స్‌ను తెరిపించి రైతులకు ఎక్కువ లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రైతుల సంక్షేమం విషయానికి వస్తే రైతుల సమస్యలపైన అధ్యయనం చేయడానికి నియమించిన జయతీ ఘోష్ కమిషన్ రిపోర్టును అమలుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రైతుల సమస్యలపైన వారికి గిట్టుబాటు ధరలు కల్పించే విషయంపైన పూర్తిగా శ్రద్ధ తీసుకొని వారి అభ్యున్నతికై అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఒక సామాన్య రైతు గురించి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు వ్యవసాయంతో పాటు ప్రతి ఇంటికీ గొర్రెలో, బర్రెలో, కోళ్లో వంటివి కూడా వుండటం వల్ల వ్యవసాయం సబ్సైడ్ చేసుకునే అవకాశముంటుందని చెప్పేవారు.కాబట్టి వారు అటువైపు కూడా దృష్టి పెట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా రైతులు తాము పండించిన పంటలను తక్కువ ధరలకు అమ్ముకుండా గిట్టుబాటు ధరలు వచ్చేంత వరకు వాటిని లాక్అండ్ కీ లో పెట్టి దాచుకోవడానికిఅవసరమైన గోడౌన్ సౌకర్యాలు కల్పించవలసిన అవసరముంది. అలా గౌడౌన్లలో దాచుకున్న పంటలపై రైతులకునేషనలైజ్డ్ బ్యాంకుల ద్వారా, కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా అవసరమైన రుణాలు కూడా అందే ఏర్పాటు చేసి రైతు తమ పంటలను అమ్ముకున్న తరువాత ఆ రుణం తిరిగి వసూలు చేసుకునే విధంగా తగు ఏర్పాట్లు చెయ్యవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో మా కరీంనగర్ జిల్లాలోని 57 మండలాలకు గాను ఒక్క మా మెట్‌పల్లి మండలం తప్ప మిగతా 56 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. కాబట్టి మా మెట్‌పల్లి మండలాన్ని కూడా కరువు మండలం క్రింద ప్రకటించాలని కోరుతున్నాను. ముఖ్యంగా పసుపు మీద కూడా ట్యాక్స్ వేస్తున్నామని మార్కెట్ యార్డ్‌లో చెబుతున్నారు. ఈ విధంగా పసుపు మీద కూడా ట్యాక్స్ వేసినట్లయితే రైతు మీద భార మోపినట్లవుతుంది. దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. ముఖ్యంగా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం కోసం సెంట్రల్ గవర్నమెంట్ ఏజన్సీలను, మరియు స్టేట్ గవర్నమెంట్ ఏజన్సీలనురంగంలోకి దించాలి. అదేవిధంగా మార్క్‌ఫెడ్ ద్వారా పత్తి కాని, టొబాకో, ప్యాడీ, వేరుసెనగ చెరుకు మొదలైన వాటికి ఎం ఎస్ పి కల్పించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ పంటలకు ఎం ఎస్ పి కల్పించే విషయంలో నెగోషియేషన్స్ జరపడానికి మన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గారిని ఢిల్లీకి పంపిస్తున్న ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతూ వ్యవసాయ శాఖ మంత్రి గారు ఈ పంటల విషయంలో ఎక్కువ ప్రైస్ వచ్చే విధంగా నెగోషియేషన్స్ జరపాలని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రావి వెంకట రమణః అధ్యక్షా రైతుల వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించే విషయానికి సంబంధించి షార్ట్ డిస్కషన్ జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వానికి అన్ని పార్టీల వారు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది..............

SRI KOMIREDDY RAMULU: Sir, Sri Gade Venkata Reddy has advised me one thing. The Hon'ble Speaker should come to my rescue because Metpally has not been declared as drought hit mandal though the Hon'ble Chief Minister has given assurance. The Hon'ble Minister for Agriculture should declare . In the Karimnagar district out of 57 mandals only one mandal ie., Metpally is not declared. Sri Gade Venkata Reddy has rightly advised me and the Hon'ble Speaker should come to my rescue. The Agriculture Minister should declare this mandal.

MR. SPEAKER: Metpally has a very big market area.

SRI KOMIREDDY RAMULU: This may be a typographical mistake.

MR. SPEAKER: Let the Government examine it.

శ్రీ రావి వెంకట రమణః అధ్యక్షా రైతుల వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించే విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ఈ సభ ద్వారా తెలియజేయవలసిన అవసరముంది. మన ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని ముఖ్య పంటలైన కాటన్, మిర్చి టొబాకో మొదలైన వాటికి ఎం ఎస్ పి కల్పించడం గురించి టి డి పి వారు, సి పి ఐ మరియు సి పి ఎం పార్టీల వారు చేసిన సూచనలు, అలాగే ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి, గత ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి కూడా వివరించడం జరిగింది.

మ.1.20

ప్రజలంతా కూడా దీనికి సంబంధించిన సమాచారం, వివరాలు పూర్తిగా తెలుసుకోవలసిన అవసరం వుంది. సిసిఐ మార్కెటులోకి వచ్చిన తర్వాత, హిస్టరీలో ఏనాడు కూడా కొననటువంటి విధంగా ఈ సంవత్సరం 60 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఇంతకంటె ఎక్కువ సంక్షోభం వున్న 2001-02 లో చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వంలో సిసిఐ కేవలం 20 లక్షల క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. గత సంవత్సరం కూడా కేవలం 9 లక్షల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసింది. ఈ వివరాలన్నింటినీ ప్రజలకు మనం తెలియజేయవలసిన అవసరం వుంది. వాణిజ్యపరమైన పత్తికి సంబంధించి ఒక రాష్ట్రం లోనే నిర్ణయించే ధర కాదు . ప్రపంచ మార్కెటులో ఈ సంవత్సరం క్యాండీ రూ. 13వేలుంటే, మన దేశంలో ఈరోజు రూ. 15వేలుందని తెలియజేస్తున్నాను. గత సంవత్సరం ప్రపంచ మార్కెటులో రూ. 22, 23 వేలకు పైగా వుంటే, మన దేశంలో 21 వేలు మాత్రమే వుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం తీసుకున్న చర్యల వల్ల, సిసిఐ ద్వారా కొనుగోలు చేయడం ద్వారా గాని రైతులు లబ్ధి పొందారని, ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో వున్న ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో గత సంవత్సరం గాని, అంతకు ముందున్న సంవత్సరం గాని ట్రాన్స్‌పోర్టు విషయంలో రైతులు క్వింటానికి రూ. 60, 70 లు నష్టపోయారు. ఈవిషయాన్ని ప్రతిపక్షంలో వున్న మా శాసనసభ్యులు, మేము చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో వున్న ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. ఈవిషయాన్ని సీజన్ ఎండింగ్ వరకు కూడా ఫైనలైజ్ చేయకుండా ఆ భారాన్ని రైతుల మీద మోపారు. మేము ఈ ట్రాన్స్‌పోర్టు విషయంపై సీజన్ స్టార్టింగ్‌లోనే మేము ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారిని కలిపి అడిగితే, వారిని అదే రోజు స్పందించి సిసిఐ వాళ్లతో మాట్లాడి, ఆ భారం సిసిఐ వాళ్లు భరించేలా చేశారు. ఈ ఒక్క సంవత్సరంలో సిసిఐ ద్వారా సుమారుగా రూ. 350కోట్లు కేంద్ర ప్రభుత్వం భరించిందని మీద్వారా తెలియజేస్తున్నాను. గతంలో చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో నడిచిన ప్రభుత్వ కాలంలో కాటన్ ట్రేడర్స్ అగ్రికల్చరల్ మార్కెట్ సెస్ గురించి సుమారు 35, 40 రోజులు స్ట్రైక్ చేసి పత్తి కొననటువంటి పరిస్థితి వుంటే, వన్ పర్సెంట్ సెస్ ద్వారా రైతులకు ఎంతో లాభం ఉంటుందని, ఆ సమస్యను పరిష్కారం చేయమని స్ట్రైక్ చేస్తే , అంత చిన్న విషయాన్ని పరిష్కారం చేయకుండా 35, 40 రోజులు మార్కెటును స్తంభింపజేసి రైతులను ఎన్నో కష్టాలకు గురి చేశారు. అటువంటి వాళ్లు ఈరోజు లేని సమస్యల

గురించి చర్చించడం సమంజసం కాదు. సిసిఐ ద్వారా ఈ సీజన్ ఎండింగులో 25 ఎంఎం కాటన్ కొనుగోలు చేయడం గాని, షార్ట్ స్టేపుల్ కాటన్ వచ్చిన తర్వాత కొన్ని సమస్యలు రావడం , ఇప్పుడు రైతుల దగ్గర వున్న ఐదు, పది శాతం కాటన్‌ను కొనుగోలు చేయడానికి రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో వున్న ప్రభుత్వం సిసిఐ తో మాట్లాడి,దీన్నంతా కొనుగోలు చేయడానికి చర్యలు తీసు కోవడం జరిగింది. ఇంతకు ముందు28.5 ఎంఎం వున్న పత్తిని కొనుగోలు చేసే సిసిఐ వాళ్లు ఈరోజు 27 ఎంఎం కాటన్‌ను కూడా మార్కెటులో కొంటూ, చివరి క్వింటాలు వరకు క్వాలిటీ వున్న పత్తిని కొనే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిం దని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశంపార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, శాసనసభకు మొట్టమొదటిసారి ఎన్నికైన వారు, పత్తి పండించే వారు, పత్తి వ్యాపారం చేసేవా రు, ఫస్ట్ టైము శాసనసభలోకి వచ్చి maiden speech చేస్తుంటే విని సంతోషించాలి గాని ఈవిధంగా అడ్డుతగలడం భావ్యం కాదు. ఇంత ఇన్ఫర్మేటివ్‌గా మాట్లాడుతున్నాడు, లాటాఫ్ డేటా ఇస్తున్నాడు, కొత్తవాడు ఇంత సమాచారం ఇస్తున్నాడని సంతోషిం చేది పోయి అడ్డగించడం మర్యాద కాదు. He is delivering maiden speech. Please hear him.

శ్రీ వై. రామకృష్ణుడు : We too accept this, కొత్త సభ్యుడు మాట్లాడుతున్నపుడు యాక్సెప్ట్ చేయాలి . కాని రోశయ్య గారు చెప్పిందేమిటంటే, వ్యాపారస్తుల గురించి బాగా చెప్తున్నారు, వినండని అంటున్నారు. మేము అడిగేది రైతుల గురించే గాని వ్యాపారస్తుల గురించి కాదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రామకృష్ణుడి గార్కి వినికిడి సమస్య వుందని ఇదివరకు తెలియదు, ఈరోజే తెలుసుకున్నాను. మొట్టమొదటిసారిగా కొత్త సభ్యుడు మాట్లాడుతూ, స్వతహాగా నేను రైతును అని చెప్పారు, అది వినకుండా ఈవిధంగా మాట్లా డితే ఎలా? ఒకసారి సరిచేయించుకోండి ఎందుకైనా మంచిది.

శ్రీ వై . రామకృష్ణుడు : అధ్యక్షా, ఒకసారి రికార్డు చూస్తే తెలుస్తుంది ఏమన్నారో .

శ్రీ రావి వెంకటరమణ : అధ్యక్షా, ఈ సంవత్సరం నేను దాదాపు 30 ఎకరాలు సేద్యం చేస్తున్నాను, కాటన్ పండిస్తున్నా ను, అలాగే కాటన్ వ్యాపారం కూడా చేస్తున్నాను. ట్రాన్స్‌పోర్టు విషయంలో గాని, సిసిఐ కొనుగోలు చేసే విషయంలో గాని గత ప్రభుత్వం తాము చేసిన పని కంటె పది రెట్లు ఎక్కువ చెప్పుకుంటూ ముందుకు సాగుతున్నారు. కాని మేము 60 లక్షల క్వింటాళ్ల పత్తిని సిసిఐ కొనుగోలు చేసే విధంగా చేసినా, లేక ట్రాన్స్‌పోర్టు భారం రైతులకు తగ్గించినా వాటికి సంబంధించి కేవలం పది శాతం మాత్రమే ప్రజలకు తెలియజేసుకుంటూ ముందుకు సాగుతున్నాం .

అధ్యక్షా, మిర్చి మార్కెట్ గురించి సభ్యులు చెప్పడం జరిగింది. గత సంవత్సరం మార్క్‌ఫెడ్‌ను ఏ టైములో వాళ్లు మా ర్కెటులోకి దించారు? మేము కూడా మార్కెట్లను సందర్శించడం, మార్కెట్లలో దళారులు లేకుండా రైతులకే లాభం చేకూర్చే విధంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని మేము డిస్కస్ చేశాం . మార్కెట్ యార్డులు కాకుండా రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒక అగ్రికల్చర్ సెంటరును ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని రెండు, మూడు రోజుల నుంచి డిస్కస్ చేస్తున్నాం . ఈ విష యాన్ని టేకప్ చేయాలని, అలాగే కేంద్రంతో మాట్లాడి గత సంవత్సరం మార్క్‌ఫెడ్‌కు రావలసిన 60కోట్ల బకాయిలను చెల్లించేలా చూడాలని డిస్కస్ చేస్తున్నాం . గత సంవత్సరం మార్చి 9 వ తారీఖున మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించిన తర్వాత కూడా వీరి లో పభూయిష్టమైన విధాన వల్ల పూర్తిగా దళారులేలాభం పొంది రైతులకు ఏమాత్రం లాభం చేకూరకుండా పోయింది. గత సంవత్సరం

గాని, అంతకు ముందున్న సంవత్సరం గాని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేసినా పూర్తిగా దళారులే లాభం పొందారు. అలాగా కుండా, ఈ సంవత్సరం మేము రైతులకు లాభం చేకూర్చే విధంగా ప్రతి రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒక సెంటరు పెట్టి కొనుగోలు చేసే పద్ధతిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఈ పద్ధతిని అవలంబిం చాలని కోరుతున్నాం . పత్తి, మిర్చి కి సంబంధించి మేము చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు, రైతు సోదరులు తెలుసుకోవాలని కోరుతూ, అలాగే ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారిని అభినందించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు నిన్న కర్నూలు జిల్లా, ఆత్మకూరు మండలం, వేంపెంట గ్రామంలో జరిగిన సంఘటనపై హోం మినిస్టర్‌గారి స్టేట్‌మెంటు .

మ.1.30

## వివరణ

## కర్నూలు జిల్లా, ఆత్మకూరు మండలం, వేంపేట గ్రామంలో జరిగిన సంఘటనపై హోంశాఖ మంత్రిగారి వివరణ

శ్రీ కె.జానారెడ్డి : ది.26.2.05 నాడు వేంపెంట గ్రామస్తుడు అయిన నల్లారెడ్డి /తండ్రి నాగన్న/ అనునతడు, రుద్ర కోడూరు వైపు కట్టెలకు పోగా, కొంతమంది వచ్చి, అన్నలు పిలుస్తున్నారు రమ్మని నల్లారెడ్డిని పిలుచుకుని పోయినారు. అప్పుడు అక్కడ ఉన్న మావోయిస్టులు నల్లారెడ్డిని నీ ఊరుకు చెందిన బోరెడ్డి వెంకట రెడ్డి, 45 సం .లు /తండ్రి వెంకట నారాయణ రెడ్డి/ దా స్వామి దాసు 51 సం .లు /తండ్రి యేహోను/ మరియు యగ్గోని రాముడు 45 సం .లు అను వారలను మరుసటి దినము 27 .2.2005 తేదిన పిలుచుకొని తమ వద్దకు వస్తే 1998 సం .లో వేంపెంట గ్రామములో జరిగిన హత్య కేసును రాజీ చేస్తామని చెప్పినారు.

నల్లారెడ్డి పై ముగ్గురిని తీసుకొని 27.2.2005 నాడు సాయంకాలం రుద్రకోడూరు దగ్గరకు పోయినాడు. అంతట మావోయిస్టులు పై నలుగురితో 24 పేర్లు కలిగిన రెండు చీటీలు ఇచ్చి ఆ చీటీలో పేర్కొన్న వారిని తీసుకువస్తే రాజీ చేస్తాం అని ఒక చీటిని నెమలి రవీంద్రా రెడ్డికి, మరియొక చీటిని మురళికి యివ్వమని పోయిన నలుగురికి యివ్వగా వారు పై చీటీలను తీసుకువచ్చి, రవీంద్రా రెడ్డికి , మురళికి యిచ్చినారు.

తిరిగి 28.2.2005 నాడు సాయంత్రం 5 గంటలకు దళమునకు చెందిన ఒక వ్యక్తి వచ్చి మొత్తం 28 మందిని ఒక ట్రాక్టరులో రుద్రకోడూరు వైపు తీసుకొని పోయినాడు. అంతట రుద్ర కోడూరు పోవు దారి మధ్యలో ఉన్న బావి దగ్గర / వేంపెంట నుండి సుమారు 18 కి.మీ. దూరంలో/ 2 గంటల సేపు వారిని ఆపినాడు. అంతట దళమునకు చెందిన ఇద్దరు వారి దగ్గరకు వచ్చి దళము దగ్గరకు అందరిని తీసుకుపోయినారు.

అక్కడ దళ సభ్యులు 1998లో వేంపెంటలో జరిగిన హత్య కేసులో ఎవరెవరు ఏ విధంగా పాల్గొన్నారని వారిని అడిగినారు. అప్పుడు వారిలో కొంతమంది పై హత్య కేసులో పాల్గొన్నామని తెలిపారు.

అప్పుడు దళం వారు  అందరిని బోర్ల పడుకోమని చెప్పినారు.  అందరు పండుకొనగా, అందరిని చేతులు విరచి కట్టివేసినారు మరియు కాళ్లను కూడా కట్టినారు.

తరువాత ఒక్కొక్కరిగా తీసుకుపోయి 8 మందిని అనగా 1. నెమలి రవీంద్రరెడ్డి 30 సం .లు /తండ్రి శివారెడ్డి/ 2. బొమ్మ మురళి 29 సం .లు/తండ్రి ఈశ్వరయ్య/ 3.కాటగోగి రాజేంద్ర గౌడు 45 సం .లు/తండ్రి నాగన్నగౌడు 4. గాండ్ల జనార్ధన్ 40 సం .లు /తండ్రి సుబ్బారాయుడు/ 5.గాండ్ల సాములు 45 సం .లు /తండ్రి నారాయణ/ 6.ముక్కనుళ్ల శివయ్య 49 సం .లు /తండ్రి వెంకటయ్య/ 7. యెగ్గోని దావీదు 32 సం .లు మరియు 8. దారా స్వామి దాసు 50 సం .లు /తండ్రి యోహాను/ అనువారిని గొడ్డలితో నరికి చంపినారు.

తర్వాత కాటగోని శంకర గౌడు 54 సం .లు /తండ్రి సుబ్బయ్యగౌడు/, నెమలి శివారెడ్డి65 సం .లు /తండ్రి పుల్లారెడ్డి/ టేకూరి రమేష్ బాబు 30 సం .లు /తండ్రి పెద్ద సుబ్బారెడ్డి/ మరియు టేకూరి శివనాగిరెడ్డి52 సం .లు /తండ్రి పెద సుబ్బారాయుడు/లను తీసుకొని పోయి మోకాళ్ల క్రింద కట్టెలతో కొట్టగా రక్తపు గాయాలు అయినవి.

తర్వాత దళం వారు తాము పోయిన గంట వరకు ఇక్కడనే ఉంది తర్వాత వెళ్లిపొండి అని చెప్పి వెళ్లిపోయినారు. తెల్లవారేవరకు దారి తెలియక గ్రామస్తులు అక్కడనే ఉన్నారు.  తర్వాత కొంతమంది వెళ్లి ట్రాక్టరు వున్న ప్రదేశం వెతుకుకొని గుర్తించి దానిని తీసుకొని రాగా దానిలో అందరూ 1.3.2005 ఉదయం గ్రామం చేరారు.  తరువాత జరిగిన విషయాన్ని గ్రామస్థులకు చెప్పి అందరు కలసి పోలిసులకు సమాచారం చెప్పారు.

ఆత్మకూరు పోలీసులు ఈ సంఘటనపై క్రైమ్ నెం .30/2005,147,148,324, 307, 302, R/W  149 ఐపిసి మరియు 25/1//బి/ ఐ.ఎ. యాక్టుల క్రింద కేసు నమోదు చేసి పరిశోధన చేపట్టారు.

వేంపెంట గ్రామ ప్రజలపై మావోయిస్టులు జరిపిన ఈ హింసాకాండ యొక్క పూర్వ చరిత్ర యిలా ఉంది.

వేంపెంట, పాములపాడు మండలం కర్నూలు జిల్లాలోని ఒక మారుమూల గ్రామం .  ఈ గ్రామం తీవ్రవాదుల కార్యకలాపాలకు ప్రసిద్ధి గాంచినది.  ఈ గ్రామంలో మాదిగ, గాండ్ల , కాపు, ఉప్పర, ఈదిగ మరియు ఇతర కులాల తరువాత మాలలు అధిక సంఖ్యలో ఉన్నారు.  వెలుగోడుకు చెందిన సిపిఐ/ఎమ్.ఎల్/ నాయకుడు చంద్ర పుల్లారెడ్డి యొక్క ప్రభావం ఈ గ్రామస్థులపై వున్నది.  1983 సం . వరకు చంద్ర పుల్లారెడ్డి గ్రూపు కార్యకలాపాలు ఈ గ్రామంలో జరిగాయి.

ఈ నేపథ్యంలో, మాదిగలకు, మాలలకు మధ్య దేవాదాయ భూములు /సుమారు 147 ఎకరాలు/ అనుభవించడంలో పొరపొచ్చాలు పెంపొందగా పిడబ్ల్యూజి  వారు మాదిగలకు సహకరించడం మొదలు పెట్టారు.  వీరికి వ్యతిరేకంగా మాలలు మరియు ఇతర కులాల వారు ప్రతిఘటన గ్రూపు నాయకత్వంలో సంఘటితమయ్యారు.

1996 సం .లో  పిడబ్ల్యూజి వారి సహకారంతో మాదిగలు మాల కులస్తుడైన బండల దేవరాజును చంపటం, తరువాత మాల యెగ్గోని మద్దయ్యను పిడబ్ల్యూజి వారు ఎత్తుకొని పోయి కొట్టడం జరిగింది.

పిడబ్ల్యూజి వారి కార్యకలాపాలను నిరోధించడంలో అప్పటి గ్రామ సర్పంచి అయిన గాండ్ల బొమ్మ శివయ్య ప్రముఖ పాత్ర వహించేవాడు.  ఇతను అప్పటి ఆత్మకూరు యమ్.ఎల్.ఎ అయిన శ్రీ బుడ్డా వెంగళ రెడ్డి యొక్క ముఖ్య అనుచరుడు.

పిడబ్ల్యూజి, తమను నిరోధించే మాల మరియు ఇతర కులస్తులలో భయాన్ని కలిగించి తమ అడ్డు తొలగించుకునే ప్రయత్నంలో, తమ భావనాసి దళం ద్వారా ఆ ఊరికి చెందిన మాదిగ కులస్తుల సహకారంతో 15/16.7.1998 నాడు గాండ్ల బొమ్మ శివయ్యను కిరాతకంగా చంపినారు.

ఈ హత్యకు ప్రతీకారంగా ప్రతిఘటన గ్రూపునకు చెందిన మాల మరియు ఇతర కులస్తులు కలసి, అదే రాత్రి మాదిగ కులస్తులకు చెందిన ఐదుగురు గ్రామస్తులను మరియు నలుగురు బిసి కులస్తులను చంపి, వారిని ఒక గుడిసెలో వేసి దహనం చేశారు. మరియు మాదిగ కులస్తులకు చెందిన 92ఇండ్లను దహనం చేశారు.

పైన జరిగిన సామూహిక హత్యాకాండకు బాధ్యులుగా ప్రకటించి ది.11.8.1999నాడు బుడ్డా వెంగళ రెడ్డిగారిని మరియు ఆయన అనుయాయులు పన్నా రాఘవ రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్, ఆత్మకూరు మరియు కె.హనుమంత రెడ్డి అప్పటి వడ్ల రామాపురం గ్రామ సర్పంచులను పిడబ్ల్యూజి దళం కాల్చి చంపింది.

ఆ తరువాత చెప్పుకోదగిన సంఘటనలు లేకపోయినప్పటికీ, వేంపెంట గ్రామంలో రెండు గ్రూపుల మధ్య వున్న వైషమ్యాలు అలాగే వున్నాయి. 1998లో జరిగిన రెండు సంఘటనలకు సంబంధించిన కేసులు /బొమ్మ శివయ్య హత్య మరియు సామూహిక హత్యాకాండ/ కోర్టులో ఉన్నాయి.

ఈ కేసుల యొక్క పూర్వ పరాలు. ఇప్పుడే నేను ఆ గ్రామం వెళ్లి బాధితుల కుటుంబాలను పరామర్శించడంతోబాటు, దహన కార్యక్రమాలలో పాల్గొని వచ్చాను. బాదిత కుటుంబాలకు రు.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఆ కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ గ్రామంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతలను సక్రమంగా కాపాడే విధంగా పోలీసు బందోబస్తు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.

MR.SPEAKER: It was the statement to enlighten the House on what has happened. Now Rajeswara Rao Garu.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావుః అధ్యక్షా, గౌరవ హోమ్ శాఖామాత్యులు తీవ్రమైన సంఘటన గురించి ప్రకటించడం ముదావహం . వారు అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం ఇవ్వన్ని సబబుగానే ఉన్నాయి. ఈ మారణకాండకు పరిష్కారం శాశ్వతంగా శాంతి సాధించే విధంగా మనందరి ఆలోచనలో ఉన్న ప్రధాన అంశం . దానిని ఏ పద్ధతులలో ఎంత త్వరగా సాధించడానికి తాత్కాలిక, శాశ్వత శాంతిని సాధించడానికి చేసే ప్రయత్నాల గురించి ఈ సందర్భంగా మరొకసారి నెమరు వేసుకొని ఆలోచించి, సంబందిత వారు, అందరితో సంపూర్ణంగా ఆలోచించి త్వరపడి చర్యలు తీసుకోవలసిన అవసరం ఈ సంఘటన మనలను హెచ్చరిస్తుందని మనవి చేస్తున్నాను. ఒక చిన్న సలహా చెబుతున్నాను. ఇలాంటి ఘటన జరిగినప్పుడు మన దేశం కులాల, మతాల విభజనలో ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ ఘటన జరిగినా కులాల పేరు తీసుకోకుండా ఆ అఫెన్సు చేసిన వారెవరు, అనుభవించిన వారెవరు, ఆ వ్యక్తుల పేర్లు పెట్టాలి. అంతేకాని కులాల ప్రస్తావన తేవడం మన దేశంలో రాజ్యాంగానికి అనుకూలం కాదు. మనం పరిష్కారం చేస్తామని అనుకున్న దానికి సామరస్యాన్ని సాధిస్తున్నామనుకుంటున్న ప్రక్రియకు అది తోడ్పడదు కాబట్టి స్టేట్‌మెంట్‌లో ఇచ్చిన కులాల పేరు అసంబద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: The debate on Minimum Support Price will continue.

The House is adjourned to meet again tomorrow at 8.30 a.m.

(The House then adjourned at 1.40 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 3rd March,2005)